మాజిక్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Srikakulam Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem


7-12-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 306 పేజీలు: 16 వెల: 8.00

# శాంతి భద్రతలపై రాజీలేదు

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.లా అండ్ ఆర్డర్‌కు భంగం కలిగించే వారెవ్వరైనా సహించేది లేదన్నారు.మాజీ సీఎం జగన్ మాటల్లో దేవుడంటే కుడా లెక్కలేని తనం, చులకన భావం వ్యక్తం కావడం దుర్మార్గమన్నారు. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్‌టీచర్ మీట్‌పైనా శనివారం ఇష్టాగోష్టి(చిట్‌చాట్)గా సీఎం చంద్రబాబు మాట్లాడారు. లోకేశ్ చిన్నతనంలో పేరెంట్ టీచర్ మీటింగ్‌కి బిజీగా ఉండటం వల్ల వెళ్లలేకపోయాననే ఫీలింగ్ ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రమంతటా నిన్న ఈ కార్యక్రమం ఘనంగా జరగటం చూసి లోకేశ్ విద్యార్థి దశను గుర్తు చేసుకున్నట్లు చెప్పారు. పవన్ కల్యాణ్, మంత్రులు, కూటమి నేతలంతా కార్యక్రమంలో అన్ని చోట్లా పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాల వల్ల ఎన్నో మార్పులు తీసుకురాగలుగుతున్నామని వ్యాఖ్యానించారు. టీడీపీ ప్రభుత్వంలో

## అమరావతి నిర్మాణం ముందుగానే పూర్తి

### పాఠశాలల్లో పేరెంట్, టీచర్ మీట్ సక్సెస్: సీఎం చంద్రబాబు



జరిగిన హైదరాబాద్ అభివృద్ధి నేటి అక్కడ పాలకులు గుర్తిస్తున్నారని తెలిపారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోందని చెప్పారు. ఏపీలో విధ్వంసాన్ని అధిగమించి వికాసం దిశలో అడుగులు వేస్తున్నామన్నారు.అమరావతి రాజధాని నిర్మాణం అనుకున్నదానికన్నా ముందే పూర్తవుతుందన్నారు.ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగాను ఉన్నాయన్నారు.జగన్ చేతగాని తనానికి నిదర్శమన్నారు, పరకామణి అంశంలో ఆయన దిగజారి మాట్లాడుతున్నారన్నారు.శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయి. జగన్‌కు దేవుడన్నా ఆలయాల పవిత్రత అన్నా లెక్కలేదని చంద్రబాబు మండిపడ్డారు. బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందాం అని చూసిన వ్యక్తి జగన్ అన్నారు. తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం ఘోరం అన్నారు. దొంగతనాన్ని కూడా తప్పు కాదు అని చెప్పే వాళ్లను ఏమనాలి? అని ప్రశ్నించారు. సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యాలా? అని నిలదీశారు. నేరస్థులను వెనకేసుకొస్తాను అంటూ సమాజానికి ఏం చెప్తున్నారని ప్రశ్నించారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుందన్నారు. సున్నిత అంశాలను కూడా సెటిల్ చేశామని తేలిగ్గా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటన్నారు. పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల్లో తీవ్ర ఆవేదన కనిపిస్తోందని విమర్శించారు. ప్రాంతాలు, >>2



# సంక్షోభంలోనే ఇండిగో

### 48 గంటల్లోగా ప్రయాణికులకు రిఫండ్ చేయాలని ఆదేశాలు

### తాజా పరిస్థితిపై అత్యవసర సమీక్ష జరిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** దేశవ్యాప్తంగా సర్వీసులను నిలిపివేసి ప్రయాణీకుల తీవ్ర ఆగ్రహానికి కారణమైన ఇండిగో సంస్థపై చర్యలకు కేంద్రం ఉపక్రమించింది. ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా జోక్యంచేసుకుని సంబంధిత మంత్రిత్వశాఖలు, అధికారులతో సమీక్షలు నిర్వహించారు. ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడిని పిలిపించుకుని మొత్తం సమీక్షచేసారు. అదేవిధంగా ప్రధాని మోడీకి కూడా ఇండిగో అధికారులతోపాటు డిజిసిఎ, పౌరవిమానయాన మంత్రిత్వశాఖ మంత్రితోపాటు ఉన్నతాధికారులు మొత్తం పరిస్థితిని వివరించారు. పిఎంఒ ఇండిగో సిఇఒ పీటర్ ఎల్బర్స్‌తో నేరుగా సంప్రదింపులు జరిపి సత్వరమే సర్వీసులు పునరుద్ధరిం >>2

# ఎకోటూరిజం అభివృద్ధికి చర్యలు



### గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం

### సినిమాలు, సీరియళ్ల షూటింగ్‌లను ప్రోత్సహించండి: డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలని, వారి ఆదాయ మార్గాలు పెంచాలని ఉప ముఖ్యమంత్రి(పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ)పవన్ కళ్యాణ్ అన్నారు. అందుకు తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజనయువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్‌లతో ఉప ముఖ్యమంత్రి మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్‌గా పనిచేసి, ప్రస్తుతంచిత్తూరు కలెక్టర్‌గా సేవలందిస్తున్న సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి >>2

# విశాఖ వన్డేలో భారత్ ఘన విజయం

### సౌతాఫ్రికాపై తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపు

### వన్డే సిరీస్ కైవసం చేసుకొన్న టీమిండియా

**విశాఖపట్టణం, డిసెంబరు 6:** టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంది. మూడో వన్డేలో దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించి 2-1తో సిరీస్ కైవసంచేసుకుంది. విశాఖ గడ్డపై ఓపెనర్ యశస్వీ జైస్వాల్(116 నాటౌట్) అజేయ శతకంతో కదంతొక్కాడు. రోహిత్ శర్మ(75), విరాట్ కోహ్లీ(65 నాటౌట్) మరో క్లాస్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. ప్రత్యర్థి నిర్దేశించిన 271 పరుగుల ఛేదనలో టాపార్డర్ దంచి కొట్టడంతో టీమిండియా 9 వికెట్లతో సఫారీలను మట్టికరిపించింది. ఛాంపియన్స్ ట్రోఫీ విజేత టీమిండియా స్వదేశంలో తొలి వన్డే సిరీస్ పట్టేసింది. టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా చేతిలో క్లీన్‌స్వీప్ అయిన భారత జట్టు వన్డే సిరీస్‌లో తడాఖా చూపించింది. సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే వైజాగ్ వన్డేలో అత్యుత్తమ ఆటతో సఫారీలకు చెక్ పెట్టింది రాహుల్ సేన. ఈ ఫార్మాట్లో శతకంతో మెరిసిన యశస్వీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎం పికయ్యాడు. రెండు సెంచరీలు, ఒక ఫిఫ్టీ



బాదిన కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందు కున్నాడు. రెండేళ్ల క్రితం వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ తర్వాత తొలిసారి టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకుని ప్రత్యర్థిని 270కే కట్టడి చేసింది. ఛేదన లోఓపెనర్లు యశస్వీ జైస్వాల్(116 నాటౌట్), రోహిత్ శర్మ(75) పవర్ ప్లేలో వికెట్ పడకుండా ఆడారు. యశస్వీ కాస్త ఆచితూచి ఆడగా రోహిత్ తనదైన పుల్‌షాట్లతో రెచ్చిపోయాడు. తొలి వికెట్‌కు శతక భాగస్వామ్యంతో టీమిండియాను గెలుపు దిశగా నడిపింది. 61వ హాఫ్ సెంచరీ తర్వాత శతకానికి చేరువైన హిట్ మ్యాన్‌ను మహరాజ్ వెనక్కి పంపాడు. తొలి వికెట్ పార్ట్‌నర్‌షిప్ 155 పరుగులకు తెరపడింది. పవర్‌ప్లే తర్వాత దంచేసిన రోహిత్ ఔటయ్యేసరికి భారత్ స్కోర్ 155. అప్పటికి మ్యాచ్ టీమిండియా చేతుల్లోనే ఉంది. అనంతరం క్రీజులోకి వచ్చిన రన్‌మెషీన్ విరాట్ కోహ్లీ(65 నాటౌట్) తనదైన స్టయిల్లో చెలరేగాడు.యాన్సెన్ ఓవర్లో బౌండరీతో తన విధ్వంసానికి తెర తీసిన విరాట్ సఫారీలకు చుక్కలు చూపిస్తూ 34 ఓవర్లో 4, 6 బాదాడు. కాసేపటికే సింగిల్‌తో యశస్వీ వన్డేల్లో తొలి సెంచరీ సంబురాలు చేసుకు న్నాడు. ఆ తర్వాత గేర్ మార్చిన కోహ్లీ ఫోర్లతో హోరెత్తించాడు. పవర్ ప్లేలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన బార్ట్‌మన్‌ను టార్గెట్ చేసిన రన్ మెషీన్ అతడి ఓవర్లో బౌండరీతో 76వ అర్ధశతకం సాధించాడు. ఆ తర్వాత బంతిని సిక్సర్‌గా మలిచిన అతడు లుంగీఎంగిడి వేసిన 40వ ఓవర్లో మూడు ఫోర్ల తో మ్యాచ్‌ను ముగించాడు.విరాట్,యశస్వీ అజేయంగా నిలవగా 9వికెట్లతో సఫారీలను ఓడించిన టీమిండియా2-1తో సిరీస్‌ను సొంతం చేసుకుంది.



శనివారం రూఫ్ టాప్ సోలార్ సిస్టంపై మాట్లాడుతున్న కె విజయానంద్

# రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం

### భూసేకరణ త్వరగా పూర్తవ్వాలి

### బిసిల కోసం 21 లక్షల సోలార్ సిస్టమ్స్

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబరు 6 ప్రభాతవార్త:** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అనంతపురంలోని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ పి.అయూబ్ ఖాన్ తదితరులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48లక్షల ఎస్సీ,ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా ఫీజిబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థంతో రూఫ్‌టాప్ సోలార్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్యానల్స్ ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎంకుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనులను పూర్తి చేయాలన్నారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థంతో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పీఎం సూర్య ఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థంతో 17,870 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్‌ను అమర్చనున్నట్లు తెలిపారు. **డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి :**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం ప్రారంభానికి ముందు కే. విజయానంద్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# 12 ఎంపిపి సీట్లకు 11న ఎన్నికలు

### నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 12 మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ),రెండు ఉపాధ్యక్షులు,ఆరు కో-ఆప్షన్ సభ్యులు,మరో 6 ఉప సర్పంచి స్థానాలకు ఈనెల 11న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేశారు. అవిశ్వాస తీర్మానాలు,ఆకస్మిక మరణం,రాజీనామా చేసిన కారణంగా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసే క్రమంలో ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. కలిలేశ్వరపురం(అంబేద్కర్ కోనసీమ జిల్లా),విస్సన్నపేట(ఎన్టీఆర్), ముద్దనూరు(వైఎస్సార్ కడప) పెంటపాడు(పశ్చిమ గోదావరి),యలమంచిలి (అనకాపల్లి), మాచవరం(పల్నాడు),తంబళ్ళపల్లె(అన్నమయ్య), విజయపురం,నింద్ర(చిత్తూరు), ఏర్పేడు, వరదాయపాలెం(తిరుపతి),రామగిరి(సత్యసాయి) ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.ఇందుకు సంబంధించి ఈ నెల 7లోగా ఎంపీటీసీ సభ్యులకు సమాచారం అందించి 11న ఉదయం 11గంటలకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లుచేయాలని కలెక్టర్లను ఎన్నికల కమిషనర్ ఆదేశించారు. >>2

# ఘోర ప్రమాదం రెండు కార్లు ఢీ

### విజయనగరం జిల్లాకు చెందిన నలుగురు అయ్యప్ప భక్తుల దుర్మరణం

### రామేశ్వరం నుంచి వస్తుండగా తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో దుర్ఘటన



రోడ్డు ప్రమాదంలో మృతుల ఫైల్ ఫొటోలు

**దత్తిరాజేరు (విజయనగరం జిల్లా), డిసెంబరు 6 ప్రభాతవార్త :** తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు కార్లు ఢీకొన్న సంఘటనలో విజయనగరం జిల్లాకు చెందిన అయ్యప్ప భక్తులు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తమిళనాడు రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. వివరాల్లోకి వెళ్తే ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం >>2

'జమిలి'కి రాష్ట్రాల ఆమోదం అక్కర్లేదు.. 2లో



7-12pg2exHMNWJQE.qxd:7-12pg2exHMNWJQE.qxd 1/1/02 8:08 AM Page 1






శనివారం న్యూఢిల్లీలో నేషనల్ కమ్యూనికేషన్స్ అకాడెమీ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

# సంక్షోభంలోనే ఇండిగో

>> చాలని ప్రధాని ఆదేశించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇండిగో సిఇఒ ఎల్బర్స్ ప్రభుత్వానికి పదిరోజులు గడువు కోరారు. కార్యకలాపాలన్నీ సాధారణ స్థితికి తెస్తామని హామీ ఇచ్చారు. నిర్వహణ సవాళ్లతోపాటు, సిబ్బంది కొరత, ఫ్లైట్‌డ్యూటీ టైమింగ్స్ వంటి అంశాలవల్లనే ఈపరిస్థితి ఎదురయిందని చెప్పిన సిఇఒ పదిరోజుల్లోనే పరిస్థితులు మొత్తం పునరుద్ధరిస్తామని తెలిపారు. ఇండిగోకు ప్రస్తుతం ఎదురయిన సమస్యలతో స్టాక్ మార్కెట్లోకూడా షేర్లు ఒక్కుదుటున కుదుపునకు లోనయ్యాయి. మరోవైపు డిజిసిఎ కూడా తమ ఎఫ్‌డిటిఎల్ నిబంధనలను సడలించింది. ఫిబ్రవరి పదవ తేదీవరకూ సడలింపులు అమలులో ఉంటాయనిప్రకటించింది. అంతేకాకుండా ఈ పరిస్థితిపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా టికెట్ల రేట్లను విపరీతంగాపెంచడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. తక్షణమే సవరించుకోకపోతే కఠిన చర్యలు తప్పవని కూడా మంత్రి హెచ్చరికలు జారీచేసారు. విమానయానరంగ చరిత్రలో ఎన్నడూలేనంతగా సంక్షోభానికి కారణమైన ఇండిగో సిఇఒపై చర్యలు తీసుకునేందుకు కేంద్రం యోచిస్తోంది. ఒక్క ఇండిగోకే ఈపరిస్థితి ఎందుకు వచ్చిందని, అందులోనూ దేశీయ సర్వీసుల్లో మాత్రమే ఈసమస్యలు రావడంపై కేంద్రం తీవ్ర ఆగ్రహంతో ఉంది.

**టికెట్లకు పరిమితులు విధించిన కేంద్రం:** ఇండిగోపరిస్థితితో రెక్కలు విప్పుకున్న టికెట్లకు పరిమితులు విధించింది. 500 కిలోమీటర్లవరకూ రూ.7500, 500 నుంచి 1000 కిలోమీటర్లవరకూ రూ.12 వేలు, 1000 నుంచి 1500 కిలోమీటర్లవరకూ రూ.15వేలు, 1500 కిలోమీటర్లు దాటితే రూ.18వేల రూపాయలకు మించకూడదని కేంద్ర పౌరవిమానయాన శాఖ ప్రకటించింది. ఫ్లైట్ అంతరాయాల వేళల్లో అసాధారణ ఛార్జీలపెంపును తీవ్రంగా పరిగణించింది. అవకాశవాద తీరును ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించేదిలేదని, మంత్రిత్వశాఖ నియంత్రణ అధికారాలు ప్రయోగిస్తుందని కూడా స్పష్టంచేసింది. ప్రస్తుతం కొత్తగా నిర్దేశించిన ధరలను విధిగా పాటించాలని, సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, వైద్యసహాయం అవసరమైన ప్రయాణీకులు సీట్లు దొరక్క ఇబ్బందిపడుతున్నారు. ఈపరిస్థితుల్లో ధరలపై నియంత్రణతో దోపిడీని నిరోధించాల్సిన అవసరం ఉందని మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఆర్‌ఎస్ ఉడాన్, బిజినెస్‌క్లాస్‌లకు ఈ ఛార్జీలు వర్తించవని కేంద్రం తెలిపింది. తదుపరి సమీక్షవరకూ ఈ ధరలే అమలులో ఉంటాయని సూచించింది.

**48 గంటల్లోపు రీఫండ్‌లు పూర్తిచేయాలి:** అలాగే సుమారు 1000కిపైగా విమాన సర్వీసులు రద్దుకావడంతో ప్రయాణీకులకు రీఫండ్ వెంటనే పూర్తిచేయాలని, 48 గంటల్లోపు పూర్తిచేసి తమకు నివేదిక ఇవ్వాలని పౌరవిమాన యానశాఖ ఆదేశించింది. ఆదివారం రాత్రి 8 గంటలకల్లాపూర్తిచేయాలని స్పష్టంచేసింది. ప్రయాణీకులపై రీషెడ్యూలింగ్ ఛార్జీలు విధించకూడదని స్పష్టంచేసింది. దూరం అయిన ప్రయాణీకుల లగేజీలను కూడా 48 గంటల్లో వారి చిరునామాలకు అందజేయాలనిసూచించింది. ఈ రీఫండ్‌ప్రక్రియలో జాప్యంచేసినా, ఆదేశాలను బేఖాతరుచేసినా చర్యలు తప్పవని హెచ్చరించింది. వెయ్యివిమాన సర్వీసులవరకూ రద్దయిన ఇండిగో సేవలు శనివారం 850కి దిగివచ్చాయి. రానున్న కాలంలో మరింతగా తగ్గిస్తామని, సిబ్బంది కొరత,పైలట్లతో సంప్రదింపులు జరిపి చక్కదిద్దుతున్నట్లు ఎయిర్‌లైన్స్ సిఇఒ ఎల్బర్స్ వెల్లడించారు.ఇదిలా ఉంటే ఇండిగో సంక్షోభం పరిష్కరించేందుకు రైల్వేశాఖ రంగంలోకి దిగింది. కొన్ని రైళ్లకు అదనపు బోగీలను జోడించడం, ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. సుమారుగా 110 బోగీలు అదనంగా చేరుస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది.

# 11న ఎన్నికలు

>> తగిన కోరం లేకపోవడం,ఇతర కారణాలతో ఎన్నికలు నిర్వహిం చలేనప్పుడు మరుసటి రోజు 12న చేపట్టాలని సూచించారు. అనకాపల్లి జిల్లా మునగపాక,అన్నమయ్య జిల్లా వైపీపల్లి ఉప సర్పంచి స్థానాలకు ఇది వరకు రెండుసార్లు నిర్వహించిన ఎన్నికలు వాయిదా పడినందున,ఈ సారి ముగ్గురు సభ్యులు హాజరైన ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్లను ఎన్నికల కమిషన్ ఆదేశించారు.

# ఎకోటూరిజం అభివృద్ధికి చర్యలు

>> ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న సతీష్ కుమార్‌లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు. ఈ సందర్భంగా డి.సిఎం పవన్ మాట్లాడుతూ ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోందని, దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయని దీన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. **ఉద్యాన పంటలకు ఉపాధి పనులకు అనుసంధానం:** ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుంది. దీన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. దీనిపై మరింత గా దృష్టి సారించి, వివిధ రకాల పనులకు ఉపాధి హామీ అనుసంధానం అయ్యేలా అధికారులు పరిశీలన చేయాలన్నార. సినిమాలు, సీరియళ్లతో పాటు ఓటీటీ కంటెంట్ లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూట్ చేసుకునేలా ప్రోత్సహించాలి. దీని వల్ల గిరిజనులకు ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు చర్చిద్దాం. నిరంతర అనుశీలన చేసి, నెలవారీ రిపోర్టులతో ముందుకు సాగుదామన్నారు. ఈ సమావేశంలో అధికారులు వారి ఆలోచనలను, ప్రణాళికలను ఉప ముఖ్యమంత్రి వద్ద చర్చించారు.



మాజీ ప్రధాని దేవెగౌడ శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో భేటీ దృశ్యం

# శాంతి భద్రతలపై రాజీలేదు

>> పార్టీలకు అతీతంగా జగన్ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారని తెలిపారు. దేవుడి హుండీలో చోరీని సెటిల్ చేయటానికి జగన్ ఎవరని నిలదీశారు. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతత ఉన్న జిల్లాలుగా ఉండేవని వైఎస్సార్సీపీ హయాంలో నెల్లూరులో కూడా చాప కింద నీరులా మాఫియాను విస్తరింపచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేడీడాన్స్ తయారు కావటం చూసి నాకే ఆశ్చర్యం కలిగిందన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శాంతి భద్రతలు అన్నీ అదుపులో పెడుతున్నామని తెలిపారు. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చిందన్నారు. మేము ప్రతి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను,మంత్రులను భాగస్వాములను చేస్తున్నామన్నారు.వారి పరిధిలో సమస్యల పరిష్కారానికి తాము వారినే ప్రోత్సహిస్తున్నామన్నారు. పార్టీ కార్యాలయానికి మంత్రులు, ఎమ్మెల్యేల తాకిడి పెరగటంతో మరింత చురుగ్గా పని జరుగుతోందన్నారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో క్షేత్ర స్థాయిలో నేతలు చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు మరింత అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. గ్రీవెన్స్, ఫించన్ల పంపిణీ, రైతన్నా మీకోసం, మెగా పేరంట్ టీచర్ మీటింగ్ వంటి కార్యక్రమాల్లో అందరూ పాల్గొన్నారన్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. అత్యాధునిక విద్యను తీసుకొచ్చేందుకు ముందుకెళ్తున్నామని ఆ దిశగా టీచర్లలో నైపుణ్యాలు పెంపొందించేందుకు విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని సీఎం అన్నారు. దశలవారీగా టీచర్లందరికీ ప్రపంచస్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురిచేశారని కాని కూటమి ప్రభుత్వం టీచర్లను గౌరవించడం ప్రథమ కర్తవ్యంగా పెట్టుకుందని వివరించారు. టీచర్లను గౌరవించడంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గతంలో విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు ఇప్పుడు ఆ పరిస్థితిని చక్కదిద్దామని అన్నారు. కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకెళ్తోందని తెలిపారు.

కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకొస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్ర నినాదంతో ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలిచ్చే స్థాయికి చేరతారని ఆశిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ముస్తాబు కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అలానే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. పిల్లలు వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని సీఎం కొనియాడారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమిట్ నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే విద్యాశాఖలో 29 సంస్కరణలు తీసుకొచ్చామని రాబోయే రోజుల్లో మరిన్ని సంస్కరణలు తెస్తామని సీఎం అన్నారు.

# రైతుసేవా కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ

## మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాలకు బృహత్తరప్రణాళిక

### భూసారం పెంపుతో లాభసాటిగా సేంద్రీయ సాగు: సిఎం చంద్రబాబు

**విజయవాడ డిసెంబర్6, ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగం రాష్ట్రానికి పెద్ద ఆదాయ వనరు ఈ రంగంలో మరింతగా అభివృద్ధి చెందాలన్నారు,రైతులకు మార్కెటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన ఉండాలన్నారు. గిట్టుబాటు ధర,విపణి అవసరతలను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు జరగాలన్నారు.డిమాండ్‌ను అనుసరించి వ్యవసాయ ఉత్పత్తులు జరగాలన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు,అభిరుచులను గమనించి పంటల సాగు జరగాలన్నారు.చిరు ధాన్యాల ఉత్పత్తిపైన, ఉద్యాన పంటలపైన రైతులు దృష్టిపెట్టాలన్నారు.వ్యవసాయంలో ప్రత్యామ్న పంటలపైన రైతులకు అవగాహన అవసరమన్నారు. ఏ ఒక్క రైతు వ్యవసాయంలో నష్టపోయామనే మాట రాకూడదన్నారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మోలిక సదుపాయాల కల్పనకు బృహత్తర ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 218 మార్కెట్ కమిటీల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగ పరిస్థితులు . ఖరీఫ్ సాగు, రబీ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు తో చర్చించారు. వ్యవసాయ శాఖలో అనుసరిస్తున్న విధానాలు, ప్రయోజనాలపై అధికారులతో సమీక్షించారు.ఆయా అంశాలకు సంబంధించి అప్డేట్ సమాచారం పై నివేదికలను సమర్పించాలనిఆదేశించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రాస్ వాల్యూ అడిషన్ పై సీఎం దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయ రంగంలో లాభం రావాలి... వినియోగదారునికి ప్రయోజనం కలగాలి. ఈ విషయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతు బజార్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. ఎందుకు ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర తగ్గింది. అటువంటి పరిస్థితుల్లో ఆ పంటను రైతు బజార్లకు తరలించి.. వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలి. కోల్డ్ చైన్ లాంటి వ్యవస్థలను ఉపయోగించుకుని ఉద్యాన పంటలకు ధర తగ్గకుండా చూసుకోవాలి. రైతు బజార్లను ఆధునీకరించాలి. అర్బన్ ప్రాంతాల్లో రైతు బజార్ల ఆధునికీకరణకు భూమి ఎంత వరకు అవసరమవుతుందో అంచనా వేయాలి. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు ఎందుకు ఉద్యాన బజార్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. మార్కెట్ కమిటీలను, రైతు బజార్లను అనుసంధానం చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. దీని ద్వారా నిధుల సమీకరణ చేపట్టి వ్యవసాయ మోలిక సదుపాయాల కల్పన జరిగేలా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను సద్వినియోగం చేసుకుంటూ కోల్డ్ చైన్, అగ్రి ప్రాసెసింగ్ వంటి మోలిక సదుపాయాలను కల్పించాలి." అని సీఎం ఆదేశించారు. దశలవారీగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి." అని సీఎం అన్నారు.రబీ సీజన్ కోసం 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని సమీక్షలో అధికారులు వివరించారు. ఇప్పటికే జిల్లాలకు 41 వేల మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలకు సరఫరా చేశామని అధికారులు చెప్పారు. పోర్టుల్లో 79,527 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ రబీ సాగు కోసం భూసార పరీక్షలు చేసి ఆ డేటా ప్రకారం మైక్రో న్యూట్రియంట్స్ వేసుకునేలా రైతును ప్రోత్సహించండి. వచ్చే సీజన్‌కు భూసార పరీక్షలపై ఓ ప్రామాణిక విధానాన్ని రూపొందించండి. భూసార పరీక్షల రిపోర్టుల ఆధారంగా ఎకరాకు ఎంత ఎరువు వినియోగించాలో రైతులకు దిశా నిర్దేశం చేయాలి. రైతులు, కౌలు రైతులకు ఎంత యూరియా సరఫరా చేశారన్న అంశంపై రికార్డులు పక్కాగా ఉండాలి. ఈ ఏడాది 90.91 లక్షల మెట్రిక్ టన్నుల మేర పంట ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. 51 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం. ఇది గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికం. టార్పాలిన్లు రైతులకు అందుబాటులో ఉంచాలి." అని చంద్రబాబు చెప్పారు.

**ధనధాన్య కృషీ యోజన కింద రైతులకు కలిగే లాభాలపై అధ్యయనం:** హెడ్డీ బర్లీ పొగాకును రైతులు తక్కువ ధరకే అమ్ముకోకుండా చూడాలి. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకుకు రైతులకు రూ.96 కోట్లు చెల్లింపు చేశాం. హెచ్డీ బర్లీ పొగాకు పంటకు మార్కెట్ ఉండేలా చూడాలి. దీని కోసం పంటను కూడా అవసరమైన మేరకు నియంత్రించుకోవాల్సిన అవసరం ఉంది. నాలుగు జిల్లాల్లో పొగాకుకు క్రాప్ హాలిడే ప్రకటించండి. త్వరలో ప్రధాని ప్రారంభించబోయే ధనధాన్య కృషీ యోజన కింద ఏ పంటకు ఎక్కువ లాభం వస్తుందో చూసుకుని ఆ పంటలను ప్రోత్సహించాలి. పప్పు దినుసుల విషయంలో వందశాతం కొనుగోళ్లు చేస్తామని కేంద్రం చెబుతోంది. ఈ పథకంపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి.. రైతులకు ఎంత వరకు లబ్ధి చేకూరుతుందో చూడండి. గతంలో ఏపీ కంటే కర్ణాటకలో సెరీకల్చర్ సాగు తక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు కర్ణాటక రాష్ట్రం ఏపీ కంటే 8 రెట్లు అధికంగా సెరీకల్చర్ రంగంలో ఉత్పత్తి చేస్తోంది. ఎందుకు ఈ స్థాయిలో గ్యాప్ వచ్చిందో విశ్లేషించండి. సిల్క్ ఉత్పత్తికి సంబంధించి యంత్రాలను ఎంఎస్ఎంఈలో పెట్టి.. వాటిని సబ్సిడీ మీద సరఫరా చేసేలా చూడండి. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో అగ్రిటెక్ పై కూడా పని చేస్తున్నాం. సెరీ కల్చర్ విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకోండి. పట్టు పురుగుల సాగు ఉండే చోట ఇతర పంటల సాగులో ఎరువుల వినియోగం తక్కువగా ఉండేలా చూడండి. వ్యవసాయ సెరీకల్చర్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. ప్రతీ పంటపైనా వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అధ్యయనం చేయాలి. రైతులకు వచ్చే పంటఆదాయం,ఇతర ప్రత్యామ్నాయాలపై రీఓరియంటేషన్ జరగాలి అని ముఖ్యమంత్రి సూచించారు.

# అధికధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

## కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు హెచ్చరిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ఇండిగో విమాన సర్వీసులు అస్తవ్యస్తంగా మారిన నేపథ్యంలో కొన్ని విమానయాన సంస్థలు అడ్డగోలుగా ఛార్జీలు పెంచడంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్రంగా స్పందించారు. అవకాశవాద ధరల విధానాలతో ప్రయాణికులను ఇబ్బంది పెట్టడాన్ని ఏమాత్రం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విమాన టికెట్ల ధరలను ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేటా ద్వారా నిశితంగా గమనిస్తామని, ఇందుకోసం ఎయిర్‌లైన్స్ మరియు ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫామ్‌లతో నిరంతరం సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడేందుకు తమ మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని రామ్మోహన్ నాయుడు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం కొన్ని ఎయిర్‌లైన్స్‌లో నెలకొన్న కార్యాచరణ అంతరాయాలను ఆసరాగా చేసుకుని, మరికొన్ని విమానయాన సంస్థలు టికెట్ ధరలను అసాధారణంగా పెంచినట్లు వచ్చిన ఫిర్యాదులను కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో, ప్రయాణికులను ఆర్థిక దోపిడీ నుంచి కాపాడేందుకు తన నియంత్రణ అధికారాలను ఉపయోగించాలని నిర్ణయించింది.

# హోమియో మందుల టెండర్ ధర 17శాతం తగ్గింపు

## ఈయేడాది కొనుగోలులో రూ.2.21 కోట్లు ఆదా..

### రెండు సార్లు టెండర్లు పిలిచినా ఒక్క కేరళ సంస్థే బిడ్ దాఖలు

### ధర విషయంలో అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** దేశీయ వైద్యవిధానాల విభాగం ఆయుష్ పరిధిలో ప్రభుత్వం హోమియో ఆస్పత్రులను నిర్వహిస్తుంది.ఈ ఆస్పత్రుల్లో మందుల కొనుగోలుకు ప్రభుత్వం అనుమతించింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ. 14 కోట్ల మేరకు హోమియో మందులు కొనడానికి ఆయుష్ విభాగం ప్రతిపాదించింది. రెండు సార్లు టెండర్లు పిలిచినా కేరళ ప్రభుత్వ సంస్థ ఒక్కటే స్పందించిందని, మందుల అవసరాల దృష్ట్యా కొనుగోలుకు అనుమతించాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌ను ఆయుష్ విభాగం కోరింది. అనుమతిని మంజూరు చేస్తూ....ఒకటే బిడ్ వచ్చినందున కోట్ చేసిన ధర సరసమైనదా లేదా అని పరిశీలించి బిడ్‌ను ఆమోదించాలని మంత్రి ఆదేశించారు. మంత్రి ఉత్తర్వుల మేరకు సరఫరాదారునితో చర్చించి కోట్ చేసిన ధర కంటే 16.88 శాతానికి తక్కువతో ఆయుష్ విభాగం ధరను నిర్ణయించింది. దీనివల్ల మొత్తం కొనుగోలులో రూ.2.21 కోట్లు ఆదా అవుతుంది.

**టెండర్ ప్రక్రియధరల నేపథ్యం:** రూ.4 కోట్ల విలువ చేసే హోమియో మందుల కొనుగోలుకు ఆయుష్ విభాగం రెండు సార్లు టెండర్లు పిలవగా ప్రభుత్వరంగ సంస్థ ఖికేరళ హోమియోపతిక్ కోపరేటివ్ ఆర్గనైజేషన్ (బీవీలీదీవీ)ఖి మాత్రమే స్పందించింది. రెండవసారి వచ్చిన టెండర్ ధర సమంజసంగా ఉందా లేదా అని పరిశీలించాలని ఆదేశిస్తూ కొనుగోలుకు మంత్రి ఆమోదం తెలిపారు.

ఫైనాన్షియల్ బిడ్ తెరచి చూసిన అధికారులు సింగిల్ బిడ్డర్ కోట్ చేసిన ధరపై విస్తృతంగా చర్చించారు. ఇదే కంపెనీ గతంలో కర్నాటకు, ఆంధ్రప్రదేశ్‌కు హోమియో మందులు సరఫరా చేసిన ధరను పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే కంపెనీ కర్నాటకు సరఫరా చేసిన ధర కంటే 13 శాతం అధిక ధరకు మన రాష్ట్రానికి సరఫరా చేసిందని గుర్తించారు.

సరఫరాదారునితో విస్తృత చర్చలు చేసిన అనంతరం కోట్ చేసిన ధర కంటే 16.88 శాతం తక్కువకు హోమియో మందుల సరఫరాకు అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఇది కర్నాటక ధర కంటే 6.04 శాతం తక్కువ. 202324 లో రాష్ట్రానికి సరఫరా చేసిర ధర కంటే కూడా 6 శాతం తక్కువ. వెరశి ఈ చర్యల ద్వారా రాష్ట్రానికి రూ.2.21 కోట్లు ఆదా అవుతుందని ఆయుష్ అధికారులు వివరించారు.


సంవత్సరం పాటు అమలులో ఉండే ఈ కాంట్రాక్ట్ ధరతో రూ.14 కోట్ల విలువచేసే మందుల్ని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొనుగోలు చేస్తారు

**మంత్రి అభినందనలు:** తన ఆదేశం మేరకు సరఫరాదారునితో చర్చలు జరిపి ఈ ఆర్థిక సంవత్సరంలో కొనుగోలు చేయనున్న హోమియో మందుల ధరలను భారీగా తగ్గించినందుకు ఆయుష్ విభాగం డైరెక్టర్ శ్రీ కొత్తమాసు దినేష్, ఇతర అధికారులను మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. రూ.14 కోట్ల విలువ చేసే 162 రకాల హోమియో మందుల్ని 207 హోమియో వైద్య శాలలకు, 3 బోధానాసుపత్రులకు ఆయుష్ విభాగం అందజేస్తుంది.

# 'జమిలి'కి రాష్ట్రాల ఆమోదం అక్కర్లేదు..

## జెపిసికి లాకమిషన్ నివేదిక

### రాజ్యాంగ నిబంధనల్లో మార్పురాదని స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ఒక దేశం ఒకేసారి ఎన్నికలు( వన్‌నేషన్ వన్ ఎలక్షన్)లక్ష్యంతో దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రవేశపెడుతున్న బిల్లులకు రాష్ట్రాల శాసనసభల ఆమోదం అవసరం లేదని లా కమిషన్, సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి తెలిపింది. ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగంలోని మౌలిక స్వరూపాన్ని మార్చేందుకు ఏమీ ప్రయత్నించడం లేదని పేర్కొంది. సమాఖ్య నిర్మాణానికి భంగకరమయ్యేలా రాజ్యాంగ నిబంధనల్నీ మార్చడం లేదని స్పష్టం చేసింది. ఈ బిల్లులకు సంబంధించి ఇప్పటికే పలు వర్గాలతో చర్చించిన జేపీసీ లా కమిషన్‌తో కూడా విస్తృత చర్చలు జరిపింది. మరో రెండు నెలల్లో మరింత మంది నిపుణులు, సంస్థలతో చర్చలు జరిపిన తర్వాత నివేదికను రూపొందించి వచ్చే బడ్జెట్ సమావేశాలలోపు సమర్పించనుంది. ఈ నివేదికను బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. కాగా, రాజ్యాంగంలోని 368వ అధికరణ కింద జమిలి ఎన్నికల నిర్వహణకు రాష్ట్రాల ఆమోదం అవసరం లేదని 23వ లా కమిషన్ చైర్మన్ జస్టిస్ దినేశ్ మహేశ్వరి జేపీసీ సభ్యులకు వివరించారు. ఈ రాజ్యాంగ సవరణకు కనీసం 50 శాతం అసెంబ్లీలు ఆమోదించాల్సిన అవసరమేదీ లేదన్నారు. జమిలి ఎన్నికల కోసం ప్రవేశపెట్టే ప్రతిపాదనలన్నీ రాజ్యాంగ పరిమితుల్లోనే ఉన్నాయని, లోక్‌సభ, శాసనసభల ఎన్నికల షెడ్యూలును ఒకే తేదీల్లో నిర్ణయించడం వల్ల ప్రజల ఓటు హక్కుకేమీ నష్టం వాటిల్లదన్నారు. లోక్‌సభ, శాసనసభల కాలపరిమితికి సంబంధించి ఆందోళన కూడా అవసరం లేదని జేపీసీ సభ్యులకు లా కమిషన్ తెలిపింది. రాష్ట్ర శాసనసభల ఎన్నికలకు సంబంధించి కూడా చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకే ఉందని తెలిపింది. అందువల్ల ఈ మేరకు బిల్లులు చేసే అధికారం పార్లమెంట్‌కే ఉంటుందని స్పష్టం చేసింది. 82ఏ(3), 82ఏ(5) క్లాజుల కింద ఎన్నికల కమిషన్‌కు విస్తృత అధికారాలు కల్పించడంపై వచ్చిన సందేహాలను కమిషన్ నివృత్తి చేసింది. రాజ్యాంగంలోని 324 అధికరణ కింద ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు విస్తృత అధికారాలున్నాయని, ఇప్పటికే ఉన్న కమిషన్ అధికారాలను సంబంధిత క్లాజులు మరింత స్పష్టతనిస్తాయని వివరించింది. అయితే తమ ప్రశ్నలకు లా కమిషన్ సభ్యులు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వలేకపోయారని ప్రతిపక్ష సభ్యుడొకరు అన్నారు. ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో వేర్వేరుగా ఓటు వేసే అవకాశాలు ఉండకపోవచ్చునని, దీంతో ఓటు వేసిన తర్వాత సమీక్షించుకునే అవకాశం ఉండదని తాము చెప్పినట్లు తెలిపారు.

# ఇండిగో విమానాల రద్దు.. అందుబాటులో ప్రత్యేక రైళ్లు

**విజయవాడ, డిసెంబరు6:** దేశవ్యాప్తంగా ఇండిగో విమానాల రద్దు కొనసాగుతోంది.దీంతో ప్రయా ణీకులు ఇబ్బంది పడుతున్నారు. వారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు భారతీయ రైల్వే ప్రత్యేక రైళ్ళు ఏర్పాటు చేసింది. సికింద్రాబాద్- చెన్నై,చర్లపల్లి-కోల్‌కతా,హైదరాబాద్-ముంబయికి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్ళు నడుపుతోంది. వీటిలో బెర్తులు ఖాళీగా ఉన్నాయని అధికా రులు తెలిపారు. మరోవైపు 37 రైళ్ళకు 116 కోచ్‌లు అదనంగా జోడిం చాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఇప్పటికే కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళు,అదనపు భోగీలతో నడుస్తున్నాయి.

**ప్రయాణీకులకు రిఫండ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం -కేంద్ర మంత్రి పెమ్మసాని**

ఇండిగో విమానాల రద్దుపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారని,ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. పిల్లలు,వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. విమానాల రద్దు కారణాలపై దర్యాప్తు చేస్తామన్నారు. భాధిత ప్రయాణీకులకు రిఫండ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

## వారం - వర్జ్యం

07-12-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
తదియ సా.6.21
పునర్వసు తె.4.13, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : ఉ.11.47-1.18
దు.సా.4.02-సా.4.47
శుభసమయం : ఉ.10.00-11.00,సా.6.30-7.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. భూవివాదాలు, కోర్టుకేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**వృషభం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చేపట్టే పనులు నెమ్మదిగా పూర్తి కాగలవు.బంధువుల కలయిక.

**మిథునం:** ఆత్మీయుల సహకారంతో సమస్యలు కొంతవరకు తీరుతాయి. లక్ష్యసాధనలో ప్రతిబంధకాలు తప్పవు.

**కర్కాటకం:** ప్రయాణాలలో పాత స్నేహితులను కలుసుకొని సహాయం అర్థిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**సింహం:** భూ వివాదాలు కోర్టుకేసులు చికాకు పరుస్తాయి. గృహనిర్మాణ యత్నాలలో తొందరపాటు వద్దు. వస్త్ర లాభం.

**కన్య :** క్రయ విక్రయాలలో లాభాలు. దీర్ఘ కాలిక సమస్యల నుండి బయటపడతారు. సోదరుల కలయిక.ఉద్యోగులకు పదోన్నతలు.

**తుల :** అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు. ధన లాభం.

**వృశ్చికం:** నిర్మోహమాటంగా మాట్లాడి కొందరి వ్యక్తులను దూరం చేసుకుంటారు. బంధువులను కలుస్తారు. ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**ధనుస్సు:** నూతన రచనా వ్యాసంగాల పట్ల అభిరుచి కనపరుస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మకరం:** ఆర్థిక వ్యవహారాలలో ఆటుపోట్లు తప్పవు. మాటపట్టింపులు రావచ్చు. వస్తువులు కొనుగోలు. సమస్యలు పరిష్కారాన్ని కాలానికి వదిలివేస్తారు.

**కుంభం:** స్థిరాస్థి విషయాలలో నిదానం అవసరం. పనులు నిదానంగా పూర్తి చేస్తారు. స్వల్ప ధనలాభం. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మీనం :** కుటుంబసభ్యుల సహాయ సహకారాలు అందుకుంటారు. ప్రేమ విషయాలలో పురోగతి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రెండు కార్లు ఢీ

>> జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహ నాన్ని మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం కారులో ఐదు గురు భక్తులు ఉండగా నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పో యారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమా దానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులు విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు.ఈసంఘటన మృతుల కుటుంబాలతో పాటు ఆయా గ్రామాల్లో విషాదం నెలకొంది.

**మంత్రి కొండపల్లి దిగ్భ్రాంతి, మృతుల కుటుంబాలకు సంతాపం:** తమిళనాడు రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా వాసుల మృతి పట్ల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. దైవ దర్శనం కోసం బయలుదేరిన భక్తులు మృత్యువుకు గురవ్వడం మనసును కలచి వేసిందని ఆయన పేర్కొన్నారు. గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని ఆయన తమిళనాడు అధికారులను కోరారు. యాత్రల సమయంలో రాత్రిప్రయాణాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఆల్‌టైమ్ కనిష్టానికి దిగివచ్చిన ద్రవ్యోల్బణం

**ముంబయి, డిసెంబరు 6:** భారత్‌లో ద్రవ్యోల్బణం గత ఆరేళ్లలో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి దిగివచ్చింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇది 2 శాతం స్థాయికి చేరుకుంటుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేస్తోంది. ఇది ఇటీవలి సంవత్సరాల సగటు 6 శాతం కంటే చాలా తక్కువ. అమెరికాలోనూ 2021లో 7 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం, టారిఫ్‌లు పెంచినప్పటికీ ఈ ఏడాది 3 శాతానికి తగ్గింది. ఈ తగ్గుదలకు అసలు కారణం ప్రభుత్వాల బడ్జెట్ లోటును నియంత్రించడమేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ద్రవ్యోల్బణానికి ఒకే ఒక్క ప్రధాన కారణం ఉంటుంది. మార్కెట్‌లో వస్తువుల ఉత్పత్తికి మించి ద్రవ్య సరఫరా (మనీ సప్లై) పెరగడమే అది. ప్రభుత్వాలు తమ బడ్జెట్ లోటును భర్తీ చేయడానికి బాండ్లను జారీ చేస్తాయి. సెంట్రల్ బ్యాంకులు వాటిని కొనుగోలు చేసినప్పుడు కొత్త ద్రవ్యంమార్కెట్లోకి వస్తుంది. తద్వారా ద్రవ్యోల్బణం పెరుగుతుంది. భారత ప్రభుత్వ బడ్జెట్ లోటు గతఐదేళ్లుగా క్రమంగా తగ్గుతూ వస్తోంది. 2020లో జీడీపీలో 9.1 శాతంగా ఉన్న లోటు, 2024 నాటికి 4.8 శాతానికి తగ్గింది.లోటు తగ్గడంతో కొత్త ద్రవ్యం మార్కెట్లోకి రావడం తగ్గి, ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది.

07-12Pg3exHMNWJQET.qxd:07-12Pg3exHMNWJQET.qxd 1/1/02 7:16 AM Page 1



# అద్భుత సంగీత ప్రపంచానికి చిరునామా ఆంధ్రప్రదేశ్

## - సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్



విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ.డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** అద్భుత సంగీత ప్రపంచానికి నీరాజనం అందిద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.సంగీతం మానసికంగాను,ఆరోగ్యపరంగా మంచి ఉత్తేజాన్ని అందిస్తోందన్నారు. ప్రకృతిని సైతం పులకరింతకు గురిచేస్తోందన్నారు. సంగీత పర్యాటకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు (సంగీత నాటక అకాడమీ), రాష్ట్ర సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 6,7 తేదీల్లో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో జరిగే కృష్ణవేణి సంగీత నీరాజనం వేడుకలు మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీద ఘనంగా ప్రారంభం అయ్యాయి. కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలననంతరం మంత్రి మాట్లాడుతూ మూడోసారి కృష్ణా నది తీరాన జరుగుతున్న కృష్ణవేణి సంగీత నీరాజనం వేడుకలు విజయవంతం అవ్వాలని ఆకాంక్షించారు. ఇదొక అద్భుతమైన ఆధ్యాత్మిక సంగీత కార్యక్రమం అని అభివర్ణించారు. కృష్ణవేణి తరంగాల మధ్య జరుగుతున్న కృష్ణవేణి సంగీత నీరాజనం సంగీత ధ్వని అని, సంగీత ఝరి అని పేర్కొన్నారు. అజరామరమైన సంగీత ప్రవాహానికి, కళా సంస్కృతిక వైభవానికి ఆంధ్రప్రదేశ్ చిరునామ అన్నారు. శాస్త్రీయ,సంప్రదాయక సంగీతంతో పాటు, జనపద రాగాలకు మన రాష్ట్రం ప్రసిద్ధి అన్నారు.త్యాగరాజస్వామి, అన్నమయ్య, మంగళంపల్లి బాలమురళీకృష్ణ వంటి సంగీత విద్వాంసులు మన రాష్ట్ర ప్రతిష్టను అజరామరం చేసారన్నారు. సంగీతం, నాట్యం, నటన తదితర కళారూపాల్లో నిష్ణాతులైన కళాకారులు రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది ఉన్నారని గుర్తు చేసారు.సంగీత ప్రవాహాన్ని ముందుకు తీసుకెళ్లటానికి మేము సైతం అంటూ అనునిత్యం కళారూపాలని ప్రదర్శించేటువంటి కళాకారులకు, పాల్గొని విజయవంతం చేసే సంగీత ప్రియులకు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా కళలను ప్రోత్సహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, సీఎం చంద్రబాబు నాయుడు, స్వయాన కళాకారుడైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర సంగీత విధానాలు, కళా సాంస్కృతిక రూపాలు ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. వివిధ రంగాల్లో మారుతున్న విలువలను దృష్టిలో పెట్టుకొని ఆధునిక పరంపరలో కొట్టుకుపోతున్న నేటి యువతరానికి కళారూపాల ప్రాశస్త్యాన్ని తెలపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకించి కళా, సంస్కృతిక రంగాల్లో మూలాలను వివరించాల్సిన ఆవశ్యకతను వివరించారు. నిత్యం విమర్శ, ప్రతి విమర్శలతో రగిలే రాజకీయ నాయకులకు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రజాసేవకి పునరంకితమయ్యేందుకు ప్రేరణగా ఉంటాయన్నారు. కుల, మతాలు లేని సంగీతానికి, కళారూపాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.

ప్రభుత్వం పరంగా తెలుగు జానపద కళారూపాలైన తోలుబొమ్మలాట, హరికథ, బుర్రకథ తదితర కళారూపాలను నేటి తరానికి అందిస్తామన్నారు. ఆయా కళారూపాల మాధుర్యాన్ని నేటి తరానికి తెలియచెప్పితే ప్రపంచం చెంతకు రాయబారులుగా తీసుకెళ్తారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇది రెండు రోజులు కార్యక్రమం అయినప్పటికీ కూడా దీన్ని మనం నిరంతరాయంగా కొనసాగించుకునే విధంగా కార్యక్రమాలు ఉండాలన్నారు. ఏ రంగాల్లో ఉన్నప్పటికీ మన ఆచారాలు, సంప్రదాయాలు, కళా రీతుల్ని పిల్లలకు నేర్పించటాన్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం కేవలం విజయవాడలోనే కాకుండా గోదావరి తీరం రాజమండ్రి, శ్రీశైలం, మంగళగిరి, శ్రీకాళహస్తి మొవ్వ తదితర ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# తిరుమల సమాచారం

## బర్డ్ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం చేపడుతున్న అనేక పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు భారీగా విరాళాలిస్తున్నారు. శనివారం తెలంగాణ హైదరాబాద్‌కు చెందిన ఏబిఆర్ కేఫ్ బేకర్స్ సంస్థ ప్రతినిధులు బాబూరావు అనుముల,

శశాంక్ అనుముల బర్డ్ ట్రస్ట్‌కు 10లక్షలు విరాళం అందించారు. హైదరాబాద్‌లోని టిటిడి ఛైర్మన్ కార్యాలయంలో ఈ విరాళాల చెక్‌ను దాతలు అందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

## వారాంతంతో పెరిగిన రద్దీ

**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం సెలవులు రావడంతో కలియుగ వైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. శనివారం వేకువజామునకే తిరుమలలో వైకుంఠమ్ 1,2, క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లన్నీ భక్తులతో నిండిపోయాయి. సాధారణ సర్వదర్శనానికి 14గంటలు సమయంపైగానే భక్తులు దర్శనానికి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. లడ్డూవితరణశాలవద్ద భక్తులు బారులుతీరి నిలబడ్డారు. రద్దీకి తగ్గట్లు టిటిడి అధికారులు భక్తులకు నిరంతరాయంగా శ్రీవారి సేవకులతో పాలు, అన్నప్రసాదాలు, తాగునీరు, కాఫీ పంపిణీ చేస్తున్నారు. భక్తులు కూడా సంయమనం పాటించాలని, తమ దర్శన సమయం వచ్చేవరకు ఓపికతో క్యూలైన్లలో సకల సౌకర్యాలు అందుకోవాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, వింగ్ విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్ పర్యవేక్షిస్తున్నారు. పూర్తిగా విజిలెన్స్ సిబ్బంది, తిరుమల పోలీసులు సేవాభావంతో భక్తులకు సేవలందిస్తున్నారు.

తిరుగుప్రయాణానికి భక్తులు బస్సులకోసం పడిగాపులు కాసి వచ్చిన బస్సుల్లో సీటుకోసం తంటాలు పడుతున్నారు. శనివారం సాయంత్రానికి 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## అఖిలాండం వద్ద భక్తుల క్రమబద్ధీకరణ

**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వస్తున్న భక్తులు దేవదేవుని దర్శనానంతరం ఆలయానికి ఎదురుగా అఖిలాండం వద్ద కర్పూరం వెలిగించి కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకుంటారు. ఇక్కడ భక్తులు పెద్దసంఖ్యలో గుమికూడినపుడు తోపులాట జరుగుతోంది. మరీ ముఖ్యంగా అఖిలాండం వద్ద కర్పూరం వెలిగించే సమయంలోనూ భక్తులు గుంపులుగుంపులుగా చేరుతారు. ఆ సమయంలో అక్కడ ఏం జరుగుతుందో తెలియని అయోమయం. ఈ విషయంపై “అఖిలాండం వద్ద నియంత్రణ ఏదీ”అనే కథనం గతనెలలో “వార్త”ప్రధానంగా ప్రచురించింది. దీనిపై స్పందించిన టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో అఖిలాండం ముందువైపు భక్తులు గుంపులు గుంపులుగా అక్కడకు చేరుకోలేకుండా స్టీల్ గ్రిల్స్ గేట్ ఏర్పాటుచేశారు.

దీంతో భక్తులు తోపులాట లేకుండా సాఫీగా వరుసక్రమంలో అక్కడకు చేరుకుని ప్రశాంతంగా మొక్కులు తీర్చుకుని తిరిగి వెనక్కువచ్చేలా విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. గత ఈ నూతన విధానం అమలుతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుంచి మినహాయించండి

### - కేంద్రానికి టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** టెట్ నుంచి ఇన్‌సర్వీస్‌లో ఉండే టీచర్లకు మినహాయింపు ఇస్తూ విద్యాహక్కు చట్టం,ఎన్‌సీటీఈ చట్టాలను సవరించాలని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి చేశారు. ఆయన శుక్రవారం లోక్‌సభ జీరో అవర్‌లో దీనిపై మాట్లాడారు. ‘మా కుటుంబం విద్యాసంస్థలు నడుపుతుంది. నేను చిన్నప్పుడు టీచర్ ఇంట్లో పెరిగాను. దేశ నిర్మాణం కోసం టీచర్లు పడే కష్టం గురించి నాకు బాగా తెలుసనన్నారు.2010 ఆగస్టు 23 ముందు నియమితులైన టీచర్లంతా రెండేళ్ళలోపు టీచర్ అర్హత పరీక్ష పాస్ కావాలని సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా లక్షల మంది ఉపాధ్యాయుల్లో భయాందోళనలు రేపిందతి. విద్యాహక్కు చట్టం నిబంధనల్లో ఈ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఇందులో చాలామంది ఇప్పటి వరకు 15-30 ఏళ్ళ సర్వీస్ పూర్తి చేసుకొని గ్రామీణ,గిరిజన ప్రాంత పాఠశాల వ్యవస్థకు వెన్నెముకగా నిలిచారు. ఎప్పుడో ముగిసిపోయిన ఈ సమస్యను సుప్రీంకోర్టు ఇప్పుడు మళ్ళీ తెరవడం వల్ల సర్వీసులో ఉన్న టీచర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఉద్యోగ జీవితం చివరిదశలో ఉన్నవారిని మళ్ళీ ప్రవేశపరీక్ష రాయాలని చెప్పడం వారికి భాధాకరంగా ఉంది. గడువులోగా వారు పరీక్ష పాసవ్వకపోతే ఉద్యోగాలు కోల్పోతారు. దీనివల్ల గ్రామీణ ప్రాంత పాఠశాలలు ఖాళీ అవుతాయి. అందువల్ల కేంద్రం ఆర్‌టీఈ చట్టానికి,ఎన్‌సిటీఈ చట్టానికి సవరణలు చేసి 2010 ఆగస్టుకు ముందు నియమితులైన టీచర్ల ప్రయోజనాలు కాపాడాలి. ఉపాధ్యాయులకు గౌరవం,స్థిరత్వం,భద్రత కల్పించాల్సిన భాధ్యత ప్రభుత్వానిదే’ అని చెప్పారు.

## న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు ఓ విధానంతో రండి - హైకోర్టు కీలకాదేశాలు

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** హైకోర్టు న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో మహిళా న్యాయవాదులకు 1/3 వంతు రిజర్వేషన్ కల్పించేందుకు ఓ విధానంతో రావాలని హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, కార్యదర్శిని రాష్ట్ర ఉన్నత న్యాయస్దానం ఆదేశించింది. రిజర్వేషన్ కల్పించాలంటూ దాఖలైన వ్యాజ్యంపై హైకోర్టు స్పందించింది.విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఉత్తర్వులిచ్చినట్లు విమెన్ అడ్వోకేట్స్ తెలిపారు. ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో మహిళా న్యాయవాదులకు 1/3 వంతు రిజర్వేషన్ కల్పించేలా ఆదేశాలివ్వాలంటూ న్యాయవాది తోట సునీత హైకోర్టులో (పార్టీ ఇన్ పర్సన్ పిటీషన్)వ్యాజ్యం దాఖలు చేశారు. బార్ కౌన్సిల్ న్యాయవాదుల సంఘాల ఎన్నికల్లో మహిళా న్యాయవాదులకు రిజర్వేషన్ కల్పించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. ఈ విషయంలో తీర్మానం చేసి,బైలాను సవరించేలా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘాన్ని ఆదేశించాలని కోరారు.ఈ అంశంపై జరిగిన విచారణలో న్యాయవాదుల సంఘం తరపున సీనియర్ న్యాయవాది చిదంబరం వాదనలు వినిపిస్తూ...రిజర్వేషన్ కల్పించేందుకు సిద్ధమేనన్నారు. బైలాను సవరించాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి రిజర్వేషన్ కల్పనకు ఓ విధానంతో రావాలంటూ విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేశారు.

## జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగిక వేధింపులు

**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ తన విజ్ఞతను వదలి ఓ విద్యార్థినిపట్ల లైంగికంగా వేధించడమేగాక ఏకంగా గర్భిణీని చేయడం సంచలనం కలిగించింది. ఆ విద్యార్థినితో ఏకాంతంగా గడిపిన అ కీచక ప్రొఫెసర్ వికృతచేష్టలను మరో ప్రొఫెసర్ సెల్‌ఫోన్‌లో చిత్రీకరించడం మరింత దుమారం రేపింది. జాతీయసంస్కృత విశ్వవిద్యాలయంలో సభ్యత సంస్కారం గురించి నేర్పాల్సిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణకుమార్ మొదటి సంవత్సరం విద్యార్థినిని లైంగికంగా వేధింపులకు గురిచేశాడని, ఆపై విద్యార్థిని గర్భిణీకూడా చేయడం దుమారంరేపుతోంది. బాధిత విద్యార్థిని ఒరిస్సాకు చెందడంతో ఈ ఘటనతో విస్తుబోయి ఇంటికెళ్ళిందని విశ్వవిద్యాలయం వర్గాల సమాచారం. దీనిపై విశ్వవిద్యాలయం ఉపకులపతికి బాధిత విద్యార్థిని ఫిర్యాదు చేయడంతో అతనిని సస్పెండ్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బాధితవిద్యార్థిని ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. మొత్తం మీద జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయా అనే కోణంలో పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి కేంద్రంగా రాష్ట్రం

## ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం త్వరగా అందేట్లు చూస్తా : మంత్రి కొల్లురవీంద్ర



**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని అభివృద్ధి కేంద్రంగా మలచడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా తీసుకుని పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ప్రజా వేదిక నిర్వహించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాణం ద్వారా ప్రజలకు హక్కులు కల్పించిన అంబేద్కర్ స్ఫూర్తిని కాపాడుకునేలా పని చేసినపుడు మాత్రమే అసలైన నివాళి అన్నారు. గ్రీవెన్స్ కు వచ్చిన పలువురి నుండి వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణమే సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రతి వారం గ్రీవెన్స్ నిర్వహించడంతో పాటుగా వాటిని సకాలంలో పరిష్కరించడం కూటమి ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం. గత ఏడాది కాలంలో మచిలీపట్నం నియోజకవర్గంలో సుమారు 2264 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 90 శాతం పరిష్కరించామన్నారు. ఎక్కువగా ఇళ్ల నిర్మాణాలు, టిడ్కో ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులే వస్తున్నాయని, త్వరగా ఇళ్ల నిర్మాణం ద్వారా సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఇళ్ల నిర్మాణాలను గాలికి వదిలేయడంతోనే ఇప్పుడు ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోందన్నారు. నియోజకవర్గంలో 6000 ఇళ్ల నిర్మాణానికి హామీ ఇచ్చామని, వాటిని సాకారం చేసి చూపిస్తామన్నారు. ఇళ్ల స్థలాలు ఇచ్చిన చోట మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. గతంలో సమస్య ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ప్రజలు ముప్పుతిప్పలు పడేవారు. సచివాలయంలో ఫిర్యాదు చేస్తే వాటిని స్థానిక వైసీపీ నేతలకు పంపించి వేదింపులకు పాల్పడ్డారు. కానీ నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహా.. ఎమ్మెల్యేలు, మంత్రులు అంతా ప్రజల్లోనే తిరుగుతున్నారు. ప్రతి వారం గ్రీవెన్స్ నిర్వహించి సమస్యల్ని పరిష్కరిస్తున్నారు. సమస్యతో వచ్చిన ప్రతి ఒక్కరికి పరిష్కారం చూపించి పంపిస్తున్నాం. రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో అగ్రస్థానంలో నిలిపిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల స్థితిగతుల్ని తల్లిదండ్రులకు వివరిస్తున్నాం. తల్లికి వందనం ప్రతి బిడ్డకీ అమలు చేశాం. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవతో రైతులకు అండగా నిలుస్తున్నాం. రైతులతో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాం. వర్షాల కారణంగా ఇబ్బందులు పడిన రైతులను కూడా ఆదుకున్నాం. భవిష్యత్తులో రైతులకు డ్రైయర్లు అందుబాటులో ఉంచబోతున్నాం.

## తప్పుచేయడంతోనే పశ్చాత్తాపంతో శ్రీవారికి గిఫ్ట్‌డీడ్ ఇచ్చా

### - ఆస్తుల్లో ఎవ్వరికీ వాటాలు ఇవ్వలేదు
### - పరకామణి చోరీకేసులో ముద్దాయి రవికుమార్



**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో, పరకామణిలో గుమస్తాగా పనిచేసిన తాను 2023 ఏప్రిల్ 29న చోరీచేశానని, ఆ తరువాత దేవుని సొమ్మును దొంగతనం చేయడం తప్పుగా భావించి తన ఆస్తిలో 90శాతం టిటిడికి(శ్రీవారికి)గిఫ్ట్‌డీడ్‌గా ఇచ్చానని ముద్దాయి రవికుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో తన కుటుంబసభ్యులు కూడా దేవుని సొమ్ము చోరీ పాపంలో తప్పులతో ఇలా చేశానన్నారు. పరకామణిలో చేసిన తప్పును మహాపాపంగా భావించాను. ప్రాయశ్చిత్తంగా ఆ ఆస్తిలో 14కోట్ల రూపాయలు శ్రీవారికి కానుకగా ఇచ్చేశానన్నారు. ఈ వ్యవహారంలో ఎవరికీ వాటాలు ఇవ్వలేదని సంచలన వీడియోను శనివారం విడుదల చేశారు. చోరీచేసిన తొలుత కొందరు తనను బ్లాక్‌మెయిల్ చేశారని, వారిపై కేసులు కూడా నమోదు చేయించానన్నారు. అయితే ఇతరులకు నా ఆస్తినిగానీ, డబ్బులు గానీ ఎందుకు ఇస్తానని రవికుమార్ విడుదల చేసిన వీడియోలో వ్యాఖ్యలు. కొందరు ఒత్తిళ్లకు లోనయ్యానని ప్రచారం చేస్తున్నారని, ఇంకా తన శరీరంలో శస్త్రచికిత్స చేసుకున్నానని దుష్ప్రచారాలు చేయడం బాధకలిగించిందన్నారు. దీనిపై కొందరు డిబేట్లు పెట్టడం మా కుటుంబాన్ని చాలా క్షోభకు గురిచేస్తోందిన తెలిపారు. న్యాయస్థానం ఆదేశిస్తే తాను ఎలాంటి వైద్యపరీక్షలకు అయినా సిద్ధమేనని అన్నారు. ఎలాంటి శస్త్రచికిత్స చేసుకోలేదని తెలిపారు. గత నెలరోజులుగా ఎప్పుడూ ఎక్కడా సిఐడి విచారణ తరువాత నోరుమెదపని రవికుమార్ శనివారం వీడియోను విడుదల చేయడం మాత్రం హాట్‌టాఫిక్‌గా మారింది. మరీ న్యాయస్థానంలో విచారణలో ఉన్నపుడు జరిగిన వ్యవహారంపై న్యాయస్థానం ఎలాంటి తీర్పువెలువడిస్తుందోననేనా చూస్తున్నారు.

# పాట్నావాసుల చెంతకు వేంకటేశ్వరుడు!

### -10.11 ఎకరాల స్థలం కేటాయింపు - ఆలయ నిర్మాణానికి టిటిడి కార్యాచరణ



**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండ నాయకుడు, కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి అందరిదేవుడుగా ఖ్యాతిచెందాడు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలను నిర్మించాలనే భావంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం అందుకు తగిన ప్రణాళికలు రూపొందించింది. ప్రతి రాష్ట్ర ముఖ్యమంత్రికి,గవర్నర్‌లకు లేఖలు కూడా రాసింది. టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు,టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి శ్రీవారి ఆలయాల నిర్మాణంపై కసరత్తుచేపట్టారు. ప్రతిరాష్ట్ర రాజధానిలో దేవదేవుని ఆలయం నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కన్యాకుమారి, జమ్మూకాశ్మీర్, ఢిల్లీ,నవీముంబై,అమరావతి,విశాఖపట్నం, బెంగుళూరు, చెన్నై,ఒడిస్సా, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాల్లో గోవిందుని ఆలయాల నిర్మాణం చేపట్టింది. ఇప్పుడు తాజాగా బీహార్‌రాష్ట్ర రాజధాని పాట్నాలో టిటిడి శ్రీవారి ఆలయం నిర్మాణానికి అనవరమైన 10.11 ఎకరాల స్థలాన్ని పాట్నాలోని మోకామోఖాస్ ప్రాంతంలో కేటాయించింది. ఈ విషయాన్ని ఆ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతయఅమృత్ నుండి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు లేఖ అందింది. ఆ స్థలంలో టిటిడి ఆలయాన్ని నిర్మించేందుకు బీహార్ రాష్ట్రప్రభుత్వం ఆమోదం తెలిపింది. పాట్నాలో దేవుని ఆలయం నిర్మాణానికి సానుకూలంగా ప్రభుత్వంస్పందించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర మానవనరులు,విద్యాశాఖ, ఐటిశాఖల మంత్రి నారాలోకేశ్ అభినందనలు తెలిపారు. ఆ భూమిని 99సంవత్సరాలపాటు ఒకరూపాయి(1)టోకెన్ లీజు అద్దెతో ఇవ్వాలని బీహార్ రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ మహత్తరమైన నిర్ణయంతో బీహార్ రాష్ట్రంలో టిటిడి ధార్మిక కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఏర్పడిందని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. ఎంఒయు చేసుకునేందుకు ఆ రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌ను అధికారికంగా నియమించడం జరిగిందన్నారు. త్వరలోనే టిటిడి అధికారులు సంప్రదింపులు జరిపి ఆలయ నిర్మాణానికి సంబంధించిన అవసరమైన అన్ని చర్యలు చేపడతామని ఛైర్మన్ తెలిపారు.

## నెల్లూరు టౌన్ లో మూడు స్పా సెంటర్ల మీద రైడ్

### ముగ్గురిపై కేసులు నమోదు

**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు టౌన్ లో మూడు స్పా సెంటర్ల మీద రైడ్ చేసి, పదిమంది మహిళలు, ఒక విటుడుని అదుపులోకి తీసుకొని, మూడు కేసులు నమోదు టౌన్ ఇన్చార్జి డిఎస్పి గిరిధర్, జిల్లా ఎస్పీ డా.అజిత వేజెండ్ల ఐపీఎస్, ఆదేశాల మేరకు టౌన్ డిఎస్పి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ అధికారులు బృందాలుగా ఏర్పడి, నెల్లూరు టౌన్ లోని మూడు స్పా సెంటర్ల మీద రైడ్ చేసి అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తింపు. వేదాయపాలెం పరిధిలోని నిప్పో సెంటర్లోని ఓ స్పా సెంటర్ మీద రైడ్ చేసి, ఐదు మంది మహిళలు అదుపులోకి తీసుకొని ఒక కేసు నమోదు చేయడం జరిగింది.

# 15 నుంచే నరసాపురం - చెన్నై వందేభారత్

## నెల ముందే అందుబాటులోకి : కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

**భీమవరం, డిసెంబర్ 6: ప్రభాత వార్త** ఈనెల 15 నుండి నరసాపురం చెన్నై వందే భారత్ రైలు సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రకటించారు. రైల్వే శాఖ అడ్వాన్స్ రిజర్వేషన్ పిరియడ్ వల్ల జనవరి 12న ప్రారంభించాలని మొదట ప్రకటించినప్పటికీ ప్రజల విజ్ఞప్తి మేరకు పండగ కంటే ముందే రైలు సర్వీస్ ప్రారంభించాలని తాను చేసిన విజ్ఞప్తికి రైల్వేశాఖమంత్రి తోపాటు అధికారులు అంగీకరించారని ఆయన అన్నారు. శనివారం భీమవరంలోని బిజెపి నర్సాపురం పార్లమెంట్ కార్యాలయంలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు కీలక అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ జిల్లాకు రైల్వేలు అత్యంత ముఖ్యమైన రవాణా మార్గాలలో ఒకటి అని, రైల్వేలలో అనేక సమస్యలను పరిష్కరించడం, ముఖ్యంగా నర్సాపురం పార్లమెంట్‌కు వందే భారత్‌ను తీసుకురావడం తన ఎన్నికల హామీలలో ముఖ్యమైనది అన్నారు. నర్సాపురంచెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (20677/20678) ఈ నెల 15న ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. పండుగకు కంటే ముందే వందే భారత్ రైలు సర్వీస్ సేవల కోసం ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకుని తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రైల్వే శాఖ మంత్రికి, రైల్వే అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైలు సంఖ్య 20677 (చెన్నై నుండి నరసాపురం) డా. ఎం.జీ.ఆర్ చెన్నై సెంట్రల్ నుండి ఉదయం 05.30 గంటలకు బయలుదేరి, రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, తెనాలి, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్ స్టేషన్లలో ఆగి, మధ్యాహ్నం 14.10 గంటలకు నరసాపురం చేరుకుంటుంది అని, రైలు సంఖ్య 20678 (నరసాపురం నుండి చెన్నై) నరసాపురం నుండి మధ్యాహ్నం 14.50 గంటలకు బయలుదేరి, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగి, రాత్రి 23.45 గంటలకు డా. ఎం.జీ.ఆర్ చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది అన్నారు. జిల్లా ప్రజలకు ప్రపంచ స్థాయి సౌకర్యం, వేగవంతమైన రైలు సర్వీసు అందించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి ధన్యవాదాలు తెలిపారు. బెంగళూరు నుండి విజయవాడ వరకు నడుస్తుందన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి : రచయిత తంగిరాల సోని

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** కంచికచర్లలో బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం బహుజన రచయితలు వేదిక , బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కవి , రచయిత తంగిరాల సోని అధ్యక్షతన జరిగింది .ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహమునకు రిక్షా యూనియన్ కార్యదర్శి డోలు చిట్టి, బుద్ధి సొసైటీ ఆఫ్ ఇండియా గౌరవ సలహాదారు పిల్లి స్వామి దాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తంగిరాల సోని మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళిని, ఈ దేశం ప్రజాస్వామ్యంగా, దృఢంగా ఉందంటే ఆయన వలనే అని, ఎన్నో కష్టాలు నష్టాలు కోర్చుకొని చదువుకొని ప్రపంచంలోనే మహా మేధావిగా అంబేద్కర్ కొన్ని ఆడుతున్నారని, అస్పృశ్యత జీవితాన్ని ఎదుర్కొనే దానిపై ఎనలేని పోరాటం జరిపి, చదువు ద్వారా ఏదైనా సాధించని ఆయన జీవితమే ఒక నిదర్శనమని , భారత రాజ్యాంగ నిర్మాతగా భారత ప్రజల హృదయాల్లో వున్నారని పేర్కొన్నారు.

7-12pg4.qxd:7-12pg4.qxd 1/1/02 6:12 AM Page 1



పది వేల ఏండ్ల కిందటనే మన దేశంలో వ్యవసాయం ప్రారంభమైందని చరిత్ర చెప్తున్నది. నాటి నుంచి నేటి వరకు వ్యవసాయ విత్తనాలు ఉత్పత్తి చేసిందే కానీ ఎన్నడూ విత్తనాలు కొనుగోలు చేయలేదు. హరిత విప్లవం తర్వాత హైబ్రిడ్ విత్తనాల పేర్లతో దేశంలో విత్తనాల అమ్మకం, దిగుమతి పెరిగింది. గత ఇరవై, ఇరవైఐదు ఏండ్ల కిందట ప్రతి రైతు ఇల్లు ఒక విత్తన భాండాగారమే. అప్పుడు రైతులు పండించిన పంటలో కొంత మంచి భాగాన్ని విత్తనాలుగా నిల్వ చేసుకొని అవే విత్తనాలను మళ్లీ పెట్టుకొని పెట్టుబడి లేని వ్యవసాయం చేసేవారు. కానీ కొన్నేళ్ల నుండి ప్రభుత్వం, కార్పొరేట్ విత్తన కంపెనీలు క్రమంగా రైతుల దగ్గరి నుంచివిత్తనాలను దూరం చేశాయి. ఇప్పుడు ఏ చిన్న పంట పెట్టుకోవాలన్నా రైతులు కార్పొరేట్ కంపెనీలపై ఆధారపడవలసి వస్తున్నది. తాజాగా కేంద్రం తీసుకొస్తున్న కొత్త విత్తన చట్టం బిల్లు ముసాయిదా మాత్రం రైతాంగానికి భరోసా ఇవ్వలేకపోయింది. ఈ దేశపు రైతులు, రైతు సంఘాల దశాబ్దాల డిమాండ్ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తాజాగా తలపెట్టిన విత్తన చట్టం తాలూకు బిల్లు ముసాయిదా మూడు వారాల కింద విడుదలైంది. ఏమైనా మార్పులు,సూచనలు,సలహాలుంటే డిసెంబర్ 11 వరకు తెలియపర్చవచ్చని ముసాయిదా ప్రతిని ప్రజాక్షేత్రంలో ఉంచింది.రైతులప్రయోజనం అన్న ఆత్మలేకుండా ఉన్న ఈ బిల్లు ముసాయిదాలో ముఖ్యమైన మార్పులు తీసుకురాకుండా ఇదే రూపంలో బిల్లు ఆమోదం పొంది చట్టరూపుసంతరించుకుంటే ప్రమాదమని రైతులు, రైతు నాయకులు ఆందోళన చెందుతున్నారు. నిజానికి, రాజ్యాంగం ప్రకారం వ్యవసాయం రాష్ట్రజాబితాలోని అంశం. రాష్ట్రంలో జరిగే విత్తన పరిశోధనలు, పరిశోధనా కేంద్రాలు, విత్తనోత్పత్తి, పరీక్షలు, క్రయ విక్రయాలు, నాణ్యత, ధరల నిర్ణయం వంటి విషయాలపైనా రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ ఉండాలి.

# విత్తన చట్టం ఎవరి కోసం?

**సిహెచ్ వి వి రఘుబాబు**

విత్తన చట్టం తీసుకువస్తున్నది విత్తనాన్ని ఉత్పత్తి చేసి, విత్తనాన్ని వినియోగించే రైతుల కోసమా? విత్తనంతో వ్యాపారం చేసే కంపెనీల కోసమా? అన్నది ప్రశ్న. దేశంలో ఎక్కడో ఒక దగ్గర నకిలీ విత్తనాలతో నష్టపోతున్న రైతులను ఏటా చూస్తూనే ఉన్నాం. తాజాగా మెదక్ జిల్లాలోని చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో ఒక విత్తన కంపెనీ 45 మంది రైతులకు నకిలీ వరి విత్తనాలు విక్రయించింది. వారు సుమారు 100 ఎకరాలలో వరి పంట వేశారు. ఎకరానికి 30 క్వింటాళ్ల చొప్పున దిగుబడి రావాల్సి ఉండగా, 6,7 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది. దీంతో ఆ రైతులు ఆత్మహత్యే శరణ్యమని లబోదిబోమంటున్నారు. ఈ నకిలీ విత్తనాలతో పంట దిగుబడి సరిగా రాలేదని, ఆ నకిలీ కంపెనీపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియడం లేదని వారు వాపోవడం గమనార్హం. నకిలీ విత్తనాల కంపెనీలను అరికట్టే సరైన వ్యవస్థ లేకనే రైతులు నష్టపోతున్నారనేది నిర్వివాదాంశం. విత్తనాల ధర భారం అవుతుండటంతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నట్టు ఒక అంచనా. దేశవ్యాప్తంగా 540 విత్తన కంపెనీలున్నాయి. అవి ఏటా దాదాపు రూ.65 నుంచి రూ.70 వేల కోట్ల విత్తన వ్యాపారం చేస్తున్నాయని ఒక అంచనా! వ్యవ సాయానికి భూమి ఎంత ముఖ్యమైనదో విత్తనం కూడా అంతే ముఖ్యమైనది. ఇది గమనించిన విత్తన కంపెనీలు ఏటా రూ.5 వేల కోట్ల నకిలీ విత్తనాలు అమ్ముతున్నాయని తెలుస్తున్నది. ఇక కేంద్ర వ్యవసాయశాఖ విత్తన బిల్లు 2025ను ప్రవేశపెట్టనున్నది. ఇందుకోసం డిసెంబర్ 11 వరకు సూచనలు చేయవలసిందిగా రైతులు, రైతు సంఘాలను కోరుతూ కేంద్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో పెట్టింది. ఈ బిల్లు సాగుదారుల కోసమా? కార్పొరేట్ల కోసమా? అని రైతులు, రైతు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రభుత్వం నకిలీ విత్తనాలను అరికడుతుందని చెప్తూనే కార్పొరేట్ పక్షపాతం వహిస్తున్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విత్తన రంగాన్ని నియంత్రించే నిబంధనలను సమూలంగా మార్చడానికి భారత ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా విత్తనాల బిల్లు 2025 ద్వారా 1966 విత్తనాల చట్టం, 1983 విత్తన నియంత్రణ ఉత్తర్వులను భర్తీచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నది. కొత్త చట్టం నాణ్యమైన విత్తనాల సరఫరాను మెరుగుపరుస్తుందని, నకిలీలను అరికడుతుందని, రైతులకు ఎక్కువ రక్షణ కల్పిస్తుందని అధికారులు చెప్తున్నారు. ఆనాటి పరిస్థితుల్ని బట్టి 1966లో వచ్చిన విత్తన చట్టం 1983లో వచ్చిన విత్తన నియంత్రణ చట్టం అమలవుతున్న క్రమంలో వ్యవసాయంలో ఎన్నో మార్పులు వచ్చాయి. వ్యవసాయ స్వరూపమే




సమగ్రంగా మారింది. మారిన పరిస్థితుల్ని బట్టి పలు విదేశీ, స్వదేశీ విత్తన కంపెనీలు మొత్తం వ్యవస్థను గుప్పెట్లోకి తీసుకున్నాయి. 1990ల నుంచి జరుగుతున్న పరిణామంలో 2004లో, 2010లో, 2017లో, 2019లో ఇలా పలుమార్లు కొత్త చట్టం తెచ్చేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. 2017లో తెలంగాణ ప్రభుత్వం చట్టం తెచ్చేందుకు చేసిన యత్నమూ విఫలమైంది. దశాబ్దాల కార్పొరేట్ శక్తుల ఒత్తిళ్లను అధిగమించి ఇప్పుడొక కొత్త చట్టం అంటూ వస్తే అది వారికి ప్రయోజనకరంగా కాకుండా రైతులకు మేలు చేసేదిగా ఉండాలి. రైతు హక్కుల్ని కాపాడి వ్యవసాయాన్ని గట్టెక్కిచ్చేదిగా ఉండాలని సమాజం కోరుకుంటోంది. కానీ, 2004, 2019లో మునుపటి ప్రయత్నాల మాదిరిగానే, ఈ బిల్లు తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నది. రైతు సంఘాలు, విత్తన నిపుణులు, పౌర సమాజ సంస్థలు సాధారణ సాగుదారుల కంటే, ముఖ్యంగా సంప్రదాయ, రసాయన రహిత వ్యవసాయంపై ఆధారపడే వారి కంటే విత్తన కంపెనీలు, వ్యవసాయ వ్యాపారాలకే ఈ చట్టం మేలు చేస్తుందంటున్నారు. అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు మాత్రమే విత్తనాల ధరల నియంత్రణకు అవకాశం (సెక్షన్ 22) ప్రతిపాదించారు. విత్తనాల విక్రయ ప్రక్రియలో మాధ్యమికంగా ఉండే డీలరు, డిస్ట్రిబ్యూటర్, సెల్లర్ వంటి వారిని జాగ్రత్తగా ప్రస్తావించిన బిల్లు ముసాయిదా విత్తన ఉత్పత్తి రైతును, పంటల్ని వాణిజ్యస్థాయిలో పండించే రైతును సదరు విత్తన కొనుగోలుదారులుగా మాత్రం ప్రస్తావించలేదు. వారి హక్కుల గురించిగాని, తగు భద్రత గురించిగాని ముసాయిదాలో ఎక్కడా లేదు. కేంద్ర వ్యవసాయోత్పత్తుల ఖర్చుల ధరల నియంత్రణ కమిషన్ తాజా ధరల నివేదిక ప్రకారం రాష్ట్రంలో, దేశంలో విత్తన ధరలు ప్రతి ఏటా వ్యవసాయ ఇతర ఖర్చులకన్నా వేగంగా పెరుగుతున్నాయి. బ్రాండెడ్ కంపెనీలకు విత్తనాలు ఉత్పత్తి చేసిచ్చే రైతులకు చెల్లించే ధరలకు, వాటిని అంతిమంగా వినియోగ రైతులకు అమ్మే ధరలకు పొంతనే ఉండడం లేదు. ఈ అంశాన్ని సంబంధాన్ని బిల్లులో నిర్దేశించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ఇది లేకపోవడం వల్లే ఒకవైపు విత్తనోత్పత్తి రైతులు, మరొకవైపు విత్తనాలు కొనుగోలుచేసి వాణిజ్య స్థాయిలో పంటలు పండించే రైతులు సంక్షోభం ఎదుర్కొంటున్నారు. పరిస్థితులు వికటించినప్పుడు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అత్యవసరాల్లోనే కాకుండా సాధారణ సమయాల్లో కూడా ఈ ధరలపైన నిఘా, నియంత్రణ ఉండేలా ముసాయిదాను మార్చాలనే సూచన వస్తోంది. విత్తన లోపంవల్ల పంట నష్టపోయినప్పుడు రైతుకు నష్టపరిహారం అంశాన్ని కూడా చట్టబద్ధం చేయాలనేది గట్టి ప్రతిపాదనగా ఉంది. పరిశోధనలు, పలు ధ్రువీకరణాల తర్వాత వివిధ రకాల విత్తనాలతో పంటలు పండించే ప్రక్రియలో పాల్గొనే ఇతరేతరులే కాకుండా మౌలికమైన రైతులు వారి ప్రయోజనాల పరిరక్షణ అంశాలన్నీ చట్టంలో పొందుపర్చాలి. నకిలీ విత్తనాలను ఉత్పత్తి చేసి సరఫరా చేసిన వ్యక్తులకులేదా కంపెనీలకు కఠినమైన శిక్షలను తక్షణమే అమలు చేయాలి. పంట నష్టపోయిన రైతులకు పరిహారం పొందడానికి సులభమైన మార్గం ఉండాలి. స్థానిక మండల వ్యవసాయాధికారి నివేదిక ఆధారంగా నష్టపోయిన రైతుకు నష్టపరిహారం ఒక నెలలోపు అందించే విధంగా చట్టం ఉండాలి. విత్తనాల ధరలపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. విత్తనాల ఉత్పత్తిపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ, పర్యవేక్షణ కూడా ఉండాలి. విత్తనాలపై కృత్రిమ కొరత సృష్టిస్తే భవిష్యత్తులో ఆ కంపెనీకి అనుమతులు ఇవ్వకూడదు. దేశీయ లేదా సంప్రదాయ విత్తనాలను కాపాడుకొని భద్రపరిచే విధానం చట్టంలో ఉండాలి. రైతులు పాత పద్ధతుల్లో విత్తనాలను కాపాడుకునే పద్ధతిని ప్రోత్సహించాలి. 60 శాతంపైగా జనాభా వ్యవసాయరంగంపై ఆధారపడ్డ దేశం మనది. అలాంటి మన దేశంలో ప్రధానమైన విత్తన చట్టాన్ని సవరణ చేస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో చర్చలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. రైతులు, సంఘాలు, మేధావుల నుండి అభిప్రాయాలు తీసుకొని చట్ట సవరణ చేయాలని ప్రభుత్వానికి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కర్ణాటక

# 'టిఫిన్' అరిగిందా!

**ఎ.వి.వి ప్రసాద్**

ముఖ్యమంత్రి సీటు వదలనంటున్నవారొకరు, ఆ సీటే కావాలనుకొంటున్నవారొకరు.. వారిద్దరూ కలిసి రెండు సార్లు ప్రశాంతంగా 'టిఫిన్' చేశారు. అయిపోయి బయటకు వచ్చాక 'అబ్బే! మామధ్య విభేదాలేం ఉన్నాయి! అంతా బాగు బాగు' అంటూ మీడియా ముందు నవ్వు ముఖాలతో కనిపించి వెళ్లిపోయారు. అయితే 'అసలు' సమస్య పరిష్కారమైందా! అన్నదే అందరిలోను వదలని సందేహం. దానికి ముందు రెండు శిబిరాలలోను అనుచరగణం వాదోపవాదాలు, ఎత్తులు పై ఎత్తులతో వేడెక్కిపోయారు. ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద ఎవరి ప్రయత్నాలు వారుచేశారు. నాయకులిద్దరూ కూడా అధిష్ఠాన పెద్దలతోరెండు మూడు దఫాలుగా ప్రత్యక్ష చర్చలే జరిపారు. అలాంటి భేటీల సమయంలో రెండుసార్లు ఒక రికొకరు ఎదురు పడినా కనీసం పలుకరించుకో కుండానే ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. అప్పుడే అంతా అనుకున్నారు ఈసారి కచ్చితంగా ఏదో జరుగబోతోందని. మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్ ఏం హామీలిచ్చారో తెలియదు కానీ ఒక్కసారిగా ఇద్దరూ 'గప్ చుప్' అయినట్లుగా కనిపించారు. దానికి నిదర్శనంగా నవంబరు 29న ఉదయం డికె ముఖ్యమంత్రిసిద్దరామయ్య నివాసానికి వెళ్లి 'సంతృప్తి'గా 'టిఫిన్' చేసి వచ్చారు. ఆ సందర్భంగా వారిద్దరూ 40 నిమిషాల పాటు చర్చించుకొన్నట్లు సమాచారం. ఇద్దరూ కలిసి తర్వాత మీడియాతో కూడా మాట్లాడారు. తమ మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవనీ, ఇక ముందు రావనీ సిద్దరామయ్య స్పష్టం చేశారు. దానిపై ఆశ్చర్యపోవడం మీడియా ప్రతినిధులవంతయింది. ఏదో సంచలన ప్రకటన చేస్తారను కొంటే చాలా సాదాసీదాగా నవ్వుతూ వారిద్దరూ కనిపించడంతో ఇన్ని రోజులూ జరిగిన వివాద ప్రచారమంతా నిజమా, కాదా అనే సందేహం కూడా చాలా మందిలో కలిగింది. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామనీ, టిఫిన్ తింటూ అదే మాట్లాడు కొన్నామనీ మీడియా వారి ప్రశ్నలకు సమాధా నంగా వారుచెప్పారు. అంతవరకు బాగానేఉంది. ఈ 'టిఫిన్' రాజకీయం వెనుక..డికె విధేయులకు మరిన్ని మంత్రి పదవులు లభిస్తాయనీ, కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షునిగా డికె కొనసాగడానికి హామీ లభించిందనే ప్రచారం జరిగింది. అయితే రెండో దఫా అధిష్ఠాన చర్చలలో బుజ్జగింపులతో పాటు హెచ్చరికలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దాంతో ఏమనుకున్నారో ఏమో! తర్వాత నాలుగు రోజులకు డిసెంబరు 2న డికె, సిద్దరామయ్య ఇద్దరూ మళ్లీ 'టిఫిన్' సమావేశం జరిపారు. 'సంతృప్తికరం' గానే టిఫిన్ చేసినట్లు ఇద్దరూ మీడియాతో చెప్పారు. రెండోసారి టిఫిన్ కోసం డికె నివా సానికి సిద్దరామయ్య వచ్చారు. టిఫిన్ తిన్నాక ఇద్దరూ మీడియాతో మాట్లాడుతూ'మేమిద్దరం ఒక్కటే. అధిష్ఠానం చెప్పినట్లే నడుచుకొంటాం. ఎటువంటి గందరగోళానికి ఇక తావు లేదు. మీరు కూడా ఏవేవో ఆలో చించకండి' అని చెప్పి నిష్క్రమించారు. అక్కడితో కథకంచికి చేరిందా, లేక 'కావేరి' (సిఎం అధికార నివాసం)లో మరు గుతోందా? అన్నదే తేలకుండా ఉంది. తర్వాత రెండు రోజులకు మంగుళూరులో జరిగిన ఓ సమావేశం తర్వాత అధిష్ఠాన నేత వేణుగోపాల్ తో సిద్దరామయ్య సుదీర్ఘ భేటీ యే జరిపారు. ఆయన మరికొన్ని సూచనలేవో చేశారనీ, ఇప్పుడు వాటిపై ఉభయ నేతల అనుచరుల మధ్య వాడివేడిగా చర్చలు జరుగుతున్నాయనీ తెలుస్తోంది. అయితే ఒకటి మాత్రం వాస్తవం. డికె తన అనుచరగణంతో చేసిన 'బల ప్రదర్శన' కంటే సిద్దరామయ్య చేసిన 'కుల ప్రదర్శన' ప్రభావమే అధిష్ఠానంపై ఎక్కువ కనిపించినట్లుగా తెలుస్తోంది. డికెకు ఆర్థికంగా సంపన్నమైన అనుచరగణం గణనీయంగానే ఉంది. కానీ సిద్దరామయ్యకు 'అహిందా'బలం అధికంగాఉంది. అంటే మైనారిటీలు, బిసిలు, దళితుల గణం. సీట్లు గెలవాలంటే వారి ఓట్లే ప్రధానం. డికెకు ముఖ్యమంత్రి సింహాసనం అప్పగిస్తే మరో రెండే ళ్లలో జరిగే ఎన్నికల్లో ఫలితాలు వికటిస్తే పార్టీ పెద్ద ప్రమాదంలో పడుతుందనే ఆలోచనతోనో, లేక సిదరామయ్య మరో పార్టీలోకి వెళ్తే కాంగ్రెస్ మళ్లీ బలహీనమవుతుందనో.. మొత్తానికివారిద్దరి చేత ఒకే టేబుల్‌పై టిఫిన్ తినిపించింది. రెండున్నరేళ్ల క్రితం అధిష్ఠానం తమకు హామీఇచ్చిందనీ, దాని ప్రకారం డికెను సిఎం చేయకపోతే తాము నిద్రపోమనీ అనుచరులు అంటూనే ఉన్నారు. డికె కూడా చాలా సార్లు ఆరకమైన ధోరణితోనే మాట్లాడారు. 'భగవంతుడు ఏమను కుంటున్నాడో ఎవరికి తెలుసు!' అనికూడా చాలాసార్లు ఆయన వ్యాఖ్యానించారు. దాని అంతరార్థం తేలికగానే అర్థమవుతుంది. సామాజికంగా వొక్కళిగల మద్దతు డికెకు ఎక్కువగా ఉంటే, 'అహిందా' బలం సిద్దరామయ్యకు ఉంది. ఆమధ్య జరిగిన కుల గణన ప్రకారం వొక్కళిగల జనాభా దాదాపు 9 శాతంగా తేలింది. కానీ'అహిందా'లు 24 శాతం వరకు ఉన్నారు.అంటే అధికార పంపకం జరిగితే సమీకరణాలు మారిపోయే అవకాశం ఉంటుంది. మరో రెండు సంవత్సరాలు 'యథాతథ స్థితి' కొనసాగిస్తే, మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈసారి డికెకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామనీ, అప్పుడు సిద్దరామయ్య కూడా బేషరతుగామద్దతు ఇస్తారనీ అధిష్ఠానం 'గట్టిగా' చెప్పడం వల్లనే 'టిఫిన్' భేటీకి డికె వచ్చారనీ, సిద్దరామయ్య కూడా అభ్యంతరం చెప్పలేదనీ అంటున్నారు. ఇద్దరి మధ్య 'తాత్కాలిక సంధి' కుదిరినా, అది ఎన్నికల సమయానికి ఎటువంటి ప్రభావం చూపుతుందో ఇప్పుడే చెప్పలేం. ఈలోగా అధిష్ఠానం వైఖరి ఎలా మారుతుందో కూడా చెప్పలేం. కాంగ్రెస్ ఇప్పటికే చాలా కష్టకాలంలో ఉంది. బీహార్ దెబ్బ నుంచి బయటపడలేకపోతోంది. ఈ దశలో కర్ణాటక కూడా తలనొప్పి అయితే తట్టుకోవడం కష్టమే. అందుకే అధినాయకులిద్దరినీ 'టిఫిన్' కు ఒప్పించి ఉంటుంది. అయితే




సిద్దరామయ్య, శివకుమార్

అమెరికా

# ఫిఫా 'శాంతి' కపోతం!

**గన్ని మోహన్**

నోబెల్ శాంతిపురస్కారం కోసం తహతహలాడిన అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్‌ట్రంప్ కల ఎట్టకేలకు నెరవేరింది. ప్రపంచంలో ఎనిమిది యుద్ధాలను నివారించానని, దీనివల్ల కోట్లాదిమంది ప్రాణనష్టం నివారించగలిగినట్లు చెప్పుకున్న ట్రంప్ శాంతి పురస్కారం అంటూ వస్తే తనకే రావాలని పలు పర్యాయాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. కేవలం ఎనిమిది నెలల్లోనే ఎనిమిది యుద్ధాలునివారించానని, భారత్ పాకిస్థాన్‌ల మధ్య జరిగిన యుద్ధం కూడా తానే జోక్యం చేసుకుని నివారించానని ప్రకటించిన సంగతి తెలిసిందే.శాంతి నెలకొల్పేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టానని అందువల్ల నోబెల్ శాంతిపురస్కారంఅంటూ ఇస్తే తనకే ఇవ్వాల్సి ఉంటుందని కూడా చెప్పుకున్న ట్రంప్ ఆశలు నెరవేరలేదు. అలాగే వైట్‌హౌస్ కూడా శాంతిపురస్కారానికి తమ అధ్యక్షుడు ట్రంప్ అన్నివిధాలా అర్హులని ఈసారి శాంతి పురస్కారం అంటూ వస్తే అమెరికా అధ్యక్షుడికే దక్కాలని వైట్‌హౌస్ మీడియా సెక్రటరీ కూడా విన్నవించారు. అన్నింటికీ భిన్నంగా వెనిజులా ప్రతిపక్ష నేత, వెనిజులా ఉక్కుమహిళగా పేరుపొందిన మరియా కొరినా మచాడోకు దక్కింది. ట్రంప్ లాబీయింగ్ ఎక్కడా పనిచేయలేదు. పైగా నార్వేలోని నోబెల్ కమిటీ కూడా తాము లాబీయింగ్‌లను పరిగణనలోనికి తీసుకోబోమని అయితే ప్రతిపాదనలు ఎండార్స్‌మెంట్లు స్వీకరిస్తామని మాత్రమే ప్రకటించింది. ఇందుకు తగినట్లుగానే ట్రంప్‌నకు శాంతిపురస్కారం ఇవ్వాలంటూ పాకిస్థాన్, ఇజ్రాయెల్, ఆఫ్రికా ఖండంలోని మరికొన్ని దేశాలు ఇంచుమించుగా మొత్తం 15కి పైగా దేశాలు ఎండార్స్‌మెంట్ ఇచ్చాయి. ఇవేమీ పనిచేయలేదు సరికదా ట్రంప్ పేరును కనీసం పరిగణనలోనికి కూడా తీసుకోలేదు.అయితేనార్వేలోని నోబెల్‌కమిటీ పురస్కారాన్ని ప్రకటించకపోయినా ఫిఫా వరల్డ్‌కప్ కమిటీ మాత్రం ఈసారి నోబెల్‌కు శాంతిపురస్కారాన్ని ప్రకటించింది.ఫిఫా ప్రపంచ పోటీల సందర్భంగా కమిటీ ఛైర్మన్‌తన నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రపంచదేశాల మధ్య యుద్ధాన్ని నివారించి ఆదేశాల్లో ప్రాణనష్టం జరక్కుండా మధ్యవర్తిత్వం నెరపి ట్రంప్ ఎనలేని కృషిచేసారని అందుకే తాము ఈ ఏడాదినుంచి ప్రవేశపెట్టిన 'శాంతి' పురస్కారం మొదటిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌కే ప్రధానం చేస్తున్నట్లు ప్రకటించారు. వాషింగ్టన్ డిసిలోని కెన్నడీ సెంటర్‌లో పోటీల డ్రా సందర్భంగాఫిఫా ట్రోఫీని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్‌ను ఫిఫా అధ్యక్షుడు గియాని ఇన్‌ఫాంటినో శాంతిదూతగా అభివర్ణిస్తూ ఈఏడాదిశాంతి బహుమతి ఆయనకే ప్రధానంచేస్తున్నట్లు ప్రకటించారు. ప్రపంచ ఫుట్‌బాల్ కమిటీగా ఉన్న ఫిఫా ఈ ఏడాది నుంచే తొలిసారి శాంతిబహుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది. ఫుట్‌బాల్ ప్రపంచాన్ని ఏకం చేస్తుందని, ఫిఫాకు ఇదొక గుర్తింపుఅని గియానీ చెపుతూ ప్రపంచ శాంతి కోసం అవిరళకృషి చేసిన వారికి తన చర్యల తోప్రపంచాన్ని ఏకంచేసే వారికి ఈబహుమతి ఇస్తామని వెల్లడించారు. ఫిఫాగౌరవంతోపాటు కోట్లాది మంది ఫుట్‌బాల్ అభిమానుల తరపునఈ బహుమతి ప్రధానం జరుగుతుందని ఫిఫాచీఫ్ చెప్పుకొచ్చారు. ఎప్పటిలాగే ట్రంప్‌నకు వ్యతిరేకంగా విమర్శలు వెల్లువెత్తాయి. హ్యూమన్‌రైట్స్ వాచ్ అవార్డు ఎంపికలో పారదర్శకత లేదని, నామినీలు,జ్యూరిసభ్యులు ఎక్కడని ప్రశ్నించింది.యూరోపియన్ యూనియన్‌లోని పలుదేశాల సభ్యత్వం ఉన్న ఫిఫాఫ్రాన్స్ కేంద్రంగా పనిచేస్తుంది. అయితే ప్రస్తుతం స్విట్జర్లాండ్ నగరం జ్యూరిచ్‌కేంద్రంగా పనిచేస్తూ ప్రతిఏటా ప్రపంచకప్ పోటీలు నిర్వహిస్తుంది.ఇక శాంతి నెలకొల్పేందుకు ట్రంప్ చెపుతున్న యుద్ధాలను ఒకసారి పరిగణనలోనికి తీసుకుంటే ప్రస్తుతం కొనసాగుతున్న రష్యా ఉక్రెయిన్ యుద్ధంతోపాటు పాలస్తీనా గాజా ఇజ్రాయెల్ మారణకాండ, కాంగో రువాండాల మధ్య యుద్ధం,థాయిలాండ్ కాంబోడియా, ఆర్మేనియా అజర్ బైజాన్‌ల ఉద్రిక్తతలు, ఈజిప్టు ఇథియోపియాల్లో నెలకొన్న హింస, ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య దాడులు, సెర్బియా కొసావోల మధ్య దౌత్యం వంటివి చెపుతుంటారు. నిజానికి ఉక్రెయిన్ రష్యా,పాలస్తీనా గాజా ఇజ్రాయెల్ మినహా ఇతర వివాదాలన్నీ కూడా ఎక్కువశాతం కొన్ని రోజులకే పరిమితం అయ్యాయి. వీటిలోట్రంప్ జోక్యం నిజమే అయినా ఎక్కువశాతం వాటిపై ఆంక్షలు ఉంటాయని, లేదా సుంకాలు విధిస్తామనో, సైనిక చర్యలు తప్పవన్న హెచ్చరికలతోనే దారికి తెచ్చుకున్నట్లు రాజకీయ పండితులు చెపుతుంటారు. వీటిలో ట్రంప్ చెపుతున్న శాంతి కార్యాచరణ ఎక్కడా ఉండదని నయాన్నో భయాన్నో సర్దిచెప్పడం మాత్రమే ఉందని కూడా వారు విశ్లేషించారు. వారు చెపుతున్నట్లుగానే ట్రంప్ పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత ట్రెజరీ నింపే పనిలో పడ్డారు. సుంకాలపై సుంకాలు ఎడాపెడా విధిస్తూ ప్రపంచదేశాల్లో ఆర్థిక కల్లోలం సృష్టించారనే చెప్పాలి. యుద్ధాల విరమణకు ఉద్రిక్తతలు చల్లార్చేందుకు ఈ సుంకాలనే అస్త్రంగా ప్రయోగించారు. ట్రంప్ చెపుతున్నట్లు పాక్, భారత్ యుద్ధం ముగించేందుకు 200శాతం సుంకాలు వేస్తామని హెచ్చరించినట్లు తానే స్వయంగా వెల్లడించారు. సుమారు ఒక 20 పర్యాయాలకుపైగా ట్రంప్ భారత్ పాకిస్థాన్ యుద్ధంపై తానే మధ్యవర్తిత్వం చేసానని ప్రకటించుకున్నారు. అయితే భారత్ ట్రంప్ ప్రకటించిన ప్రతిసారి కూడా ఎవ్వరి జోక్యంలేదని, మూడో దేశం జోక్యం అనుమతించబోమని కూడా స్పష్టంచేసింది. అయినా ఫిఫాశాంతి బహుమతి సమయంలో కూడా మళ్లీ ట్రంప్ అదే పాట పాడారు. ఒక విధంగా చూస్తే ట్రంప్ చేసిన యత్నాలు శాంతి కార్యాచరణ కిందకు రావు. పైగా ఇరాన్ పైజరిపిన అణువిధ్వంసం తెరపైకి వస్తున్నారు. అందుకనే నార్వేనోబెల్ కమిటీ ట్రంప్ పేరును కనీసం పరిగణనలోనికి కూడాతీసుకోలేదు. మొత్తం మీద నార్వే కమిటీ ఇవ్వకపోయినాఫిఫా వరల్డ్ కమిటీ మాత్రం 'ఫిఫా పీస్‌ప్రైజ్' పేరిట అవార్డునిచ్చి ట్రంప్ మదిలో చిరకాలంగా దాగి ఉన్న శాంతి కలలను సాకారం చేసింది.



ట్రంప్

# విధి నిర్వహణ సరేసరి, హక్కుల మాటేమిటి?



రామ కిష్టయ్య సంగనభట్ల

పదిహేడు వందల డెబ్బై రెండులో డిసెంబర్ 7వ తేదీన భారత దేశం లో పోలీసు వ్యవస్థను ఈస్ట్ ఇండియా కంపెనీప్రవేశ పెట్టింది. 1857 తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం, 17 ఆగష్టు 1860 నాడు పోలీస్ కమీషన్ ఏర్పాటు చేసింది. పోలీస్ కమీషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860, నాడు సమర్పించింది. భారతదేశంలోని పోలీసు సంస్థలగురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయటం, ఉన్న వాటిని అభివృద్ధి చేయటం గురించి సలహాలు ఇవ్వటం ఈ పోలీసు కమీషన్ విధులు. 22వ మార్చి, 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే, నేటికీ అమలులో ఉన్న పోలీస్ చట్టం 1861 ఏర్పడింది. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితా లకు,ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వం సాలూ జరగకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు వ్యవస్థ. పోలీ సులు లేని సమాజాన్ని ఊహించలేము, బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్నసత్యం. అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్లు కనీసం ప్రాథ మిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బైఏడు వసం తాలు దాటినా వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, ఆధునిక సమ కాలీన సమాజ పరిస్థితుల కనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోకపోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్లుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాతకూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు,వ్యయప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ, వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వశాఖల ఉద్యోగులవలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు,పండగ సెలవులు కూడా వర్తింపక పోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి.అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధార పడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణ లో, ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండే ది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘట నలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సిందే వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాల్సి వస్తుందో తెలియని స్థితిలో,ఎక్కడికి వెళ్లా లో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యు లకు కూడా చెప్పకుండా వెళ్ళాల్సిన దుస్థితులు అనుక్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పని దినాలు ఈశాఖ ఉద్యోగులకుఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం పణంగా పెట్టి, రౌడీలు, గూండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతుల తో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారం లో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్యకృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒకోసారి రోజులముందే ఆ ప్రాంతానికి వెళ్లి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్లే వరకూ, రాత్రి, పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో, కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురికాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. వీటన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుం టూ సొంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్లను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో,అంకితభావంతో విధులను నిర్వ ర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయ నేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు కచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే, ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో 'ధర్మవీర కమిషన్' సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోకపోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్టపరిరక్షణే ధ్యేయంగా, ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు 'స్వీయ రక్షణే' నేటి పరిస్థితుల్లోకరవు కాగా, త్యాగశీలులైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలో మమేకమవుతున్నారు. గత తెలంగాణ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కొంత కృషిచేసింది. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శాంతి భద్రతల నిర్వహణ కోసం 350కోట్ల రూపాయల నిధులను కేటాయించగా, పోలీసు స్టేషన్లకు పెద్ద మొత్తంలో కొత్తవాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతిపోలీసు స్టేషన్‌కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600టాటా సుమోలు,1600 ఇన్నోవా కార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలుతో పాటు, ప్రతి నెల పోలీస్ స్టేషన్ నిర్వహణకు, కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషన్లకు 75 వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషన్లకు 50 వేలు, పట్టణ మండల పోలీసు స్టేషన్లకు 25 వేలచొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టం పరిచారు. ఇటీవల'హోంగార్డు'లకు జీతభత్యాలను కూడా పెంచింది. పోలీసులకు, వారాంతపు సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఆచరణపైదృష్టి సారించలేకపోయింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే పోలీస్ రిక్రూట్మెంట్ చేపట్టింది. ప్రధానంగా 'మీ వెంటే మేము న్నాం' అంటూ వారికి అన్ని విధాలా అభయ హస్తం అందిస్తూ,'మీసంక్షేమమే మాకుముఖ్యం' అనే భరోసా కలిగిస్తూ,



**అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ సొంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్లను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకితభావంతో విధులను నిర్వ ర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయ నేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు కచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే, ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో 'ధర్మవీర కమిషన్' సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోకపోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్టపరిరక్షణే ధ్యేయంగా, ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు 'స్వీయ రక్షణే' నేటి పరిస్థితుల్లోకరవు కాగా, త్యాగశీలులైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలో మమేకమవుతున్నారు.**

# ఇండిగో సంక్షోభంతో ప్రత్యేక రైళ్లు

**ఐదో రోజుకు చేరినా పరిష్కారం కాకపోవడంపై కేంద్రం సీరియస్**

**రద్దయిన విమానాల సంఖ్యను తగ్గించామంటున్న సంస్థ యాజమాన్యం**






## ఇండిగోపై సుప్రీంలో పిటిషన్ దాఖలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగోలో తలెత్తిన తీవ్ర సంక్షోభం ఐదో రోజుకు చేరింది. పైలట్ల కొరత, ప్రణాళికా లోపాల కారణంగా వందలాది విమానాలు వరుసగా రద్దు కావడంతో ప్రయాణికుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించిన ఇండిగో, ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి హృదయ పూర్వకంగా క్షమాపణలు చెప్పింది. కస్టమర్లకు చెల్లించాల్సిన రిఫండ్ల ప్రక్రియకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని శనివారం స్పష్టం చేసింది. కార్యకలాపాలను తిరిగి గాడిన పెట్టేందుకు తమ బృందాలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నాయని ఇండిగో తెలిపింది. విమానాల షెడ్యూళ్లను స్థిరీకరించడం, ఆలస్యాన్ని తగ్గించడం, ప్రయాణికులకు పూర్తిస్థాయిలో మద్దతుగా నిలవడంపై ప్రధానంగా దృష్టి సారించాం. నిన్నటితో పోలిస్తే శనివారం రద్దయిన విమానాల సంఖ్యను 850కి తగ్గించగలిగాం. రాబోయే రోజుల్లో ఈ సంఖ్యను మరింత తగ్గిస్తామని భరోసా ఇచ్చింది. ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని టెర్మినల్స్, వెబ్‌సైట్, నోటిఫికేషన్ల ద్వారా అందిస్తున్నామని, ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించింది. రిఫండ్లకు సంబంధించిన సహాయం కోసం కస్టమర్ సపోర్ట్‌ను సంప్రదించాలని కోరింది. మరోవైపు, ఈ వ్యవహారంపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. ఇండిగో యాజమాన్యానికి పలు కఠిన ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న రిఫండ్ల మొత్తాన్ని ఆదివారం రాత్రి 8 గంటల లోపు క్లియర్ చేయాలని అల్టిమేటం విధించింది. ప్రయాణికుల నుంచి వేరుపడిన లగేజీని 48 గంటల్లోగా గుర్తించి, వారి నివాసానికి లేదా వారు కోరిన చిరునామాకు చేర్చాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ గడువులోగా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకున్న ప్రయాణికులకు ఉపశమనం కల్పించేందుకు భారతీయ రైల్వే శాఖ ముందుకు వచ్చింది. ఆకస్మిక రద్దీని తట్టుకునేందుకు దేశవ్యాప్తంగా 37 ప్రీమియం రైళ్లకు అదనంగా 116 కోచ్‌లను జత చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ద్వారా మొత్తం 114 అదనపు ట్రిప్పులు అందుబాటులోకి రానున్నాయి. ఇండిగో విమానాలు రద్దు కావడంతో ఇబ్బందులు పడుతున్న వేలాది మంది ప్రయాణికులకు ఊరట లభించనుంది. మొత్తం గా ఇండిగో సంక్షోభాన్ని పరిష్కరిం చేందుకు అటు సంస్థ, ఇటు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

**ఇండిగోపై సుప్రీంలో పిటిషన్ దాఖలు:** సంక్షోభంలో కూరుకుపోయిన విమానయాన సంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. గత కొన్ని రోజులుగా 1,000కి పైగా విమానాలను ఇండిగో రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంలో తక్షణమే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇండిగో ఆల్ ప్యాసింజర్ అండ్ అనదర్ పేరుతో న్యాయవాది నరేంద్ర మిశ్రా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. విమానాల రద్దు, తీవ్ర జాప్యం కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో మానవతా సంక్షోభం తలెత్తిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. వృద్ధులు, పసిపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారితో సహా వేలాది మంది ప్రయాణికులు ఆహారం, నీరు, విశ్రాంతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పౌరుల జీవించే హక్కు (ఆర్టికల్ 21)కు తీవ్ర విఘాతం కలిగించడమేనని తెలిపారు. పైలట్ల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన విమాన డ్యూటీ సమయ పరిమితి ఎఫ్‌డిటిఎల్ నిబంధనల అమలులో ప్రణాళిక లోపం వల్లే ఈ అంతరాయాలు ఏర్పడ్డాయని ఇండిగో బహిరంగంగా అంగీకరించింది. అయితే, ఈ మార్పులను ముందుగా అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవడంలో ఇండిగోతో పాటు డీజీసీఏ కూడా విఫలమయ్యాయని పిటిషన్‌లో ఆరోపించారు. ఈ సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని కీలక మార్గాల్లో టికెట్ ధరలను రూ.50,000 వరకు పెంచి ప్రయాణికులను బందీలుగా మార్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ అంశంపై అత్యవసరంగా విచారణ చేపట్టేందుకు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. విమానాల రద్దు వల్ల చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఇతర విమానాల్లో లేదా రైళ్లలో ఉచితంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా ఇండిగోను ఆదేశించాలని అభ్యర్థించారు. అలాగే డీజీసీఏ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సమగ్ర నివేదిక సమర్పించేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు.

## లాత్వియాలో గంటల్లెక్కన అద్దెకు భర్తలు..

**పురుష జనాభా తగ్గిపోవడమే కారణమంటున్న నిపుణులు**



**లాత్వియా, డిసెంబరు 6:** ప్రపంచంలోని కొన్ని దేశాల్లో నెలకొన్న పరిస్థితులు ఆశ్చర్యం కలిగిస్తుంటాయి. వ్యసనాలతో పురుషజనాభా వారికి తగ్గిపోతుండటంతో జననాలు కూడా కష్టం అవుతున్నట్లు దేశం గుర్తించింది. అలాగే సంతానోత్పత్తి కూడా సంక్లిష్టం అవుతుండటాన్ని దేశం గుర్తించింది. అంతేకాదు ఈ చిన్న ఐరోపా దేశమైన లాత్వియాలో ఇపుడు కొత్తట్రెండ్ జోరందుకుంది. పురుషుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో అక్కడి మహిళలు వినూత్న మార్గాలను అన్వేషిస్తున్నారు. ముఖ్యంగా ఇంటి పనుల కోసం భర్తలను గంటల లెక్కన అద్దెకు తీసుకోవడం ఇప్పుడు అక్కడ కొత్తట్రెండ్‌గా మారింది. యూరోస్టాట్ గణాంకాల ప్రకారం లాత్వియాలో పురుషుల కంటే మహిళలు 15.5శాతం ఎక్కువగా ఉన్నారు. ఇది యూరోపియన్ యూనియన్‌లోని ఇతర దేశాల సగటు వ్యత్యాసం కంటే మూడు రెట్లు అధికం. ముఖ్యంగా 65 ఏళ్లు పైబడిన వారిలో ప్రతి ఇద్దరు మహిళలకు ఒక పురుషుడు మాత్రమే ఉన్నాడు. ఈ మగవారి కొరత రోజువారీ జీవితంలో, కార్యాలయాల్లో స్పష్టంగా కనిపిస్తోందని స్థానిక మహిళలు చెబుతున్నారు. సరైన భాగస్వామి దొరక్క చాలామంది మహిళలు విదేశాలకు వెళ్తున్నారని మరికొందరు పేర్కొన్నారు. ప్లంబింగ్, కార్పెంటరీ, రిపేర్లు, పెయింటింగ్, కర్టెన్లు బిగించడం వంటి పనుల కోసం మహిళలు ప్రత్యేక ఏజెన్సీలను ఆశ్రయిస్తున్నారు. కొమాండా24, రెమోంట్ డార్బి. ఎల్వి వంటి సంస్థలు హజ్బెండ్ ఫర్ యాన్ అవర్ (గంటకు ఒక భర్త) పేరుతో ఆన్‌లైన్‌లో సేవలు అందిస్తున్నాయి. ఫోన్ చేసిన వెంటనే నిపుణులైన పురుషులు వచ్చి పనులు పూర్తి చేస్తున్నారు. లాత్వియాలో ఈ పరిస్థితికి పురుషుల ఆయుర్దాయం తక్కువగా ఉండటమే ప్రధాన కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. పురుషుల్లో అధిక ధూమపానం (31 శాతం), అనారోగ్యకరమైన జీవనశైలి, ఊబకాయం వంటి సమస్యలు వారి ఆయుష్షును తగ్గిస్తున్నాయి. ఈ రెంట్ ఏ హజ్బెండ్ ట్రెండ్ కేవలం లాత్వియాకే పరిమితం కాలేదు. గతంలో యూకేలో కూడా ఓ మహిళ తన భర్తను ఇలాంటి పనుల కోసం అద్దెకు ఇస్తూ వార్తల్లో నిలిచింది.

## ట్రంప్‌కు ఫిఫా పీస్ ప్రైజ్



**న్యూజెర్సీ, డిసెంబరు 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అరుదైన గౌరవం లభించింది. ఫుట్‌బాల్ క్రీడను పర్యవేక్షించే అంతర్జాతీయ సంస్థ ఫిఫా కొత్తగా ఏర్పాటు చేసిన శాంతి బహుమతిని (పీస్ ప్రైజ్) తొలిసారి ట్రంప్‌నకు ప్రధానంచేసింది. 2026 వరల్డ్ కప్ డ్రా వేడుకలో ఫిఫా అధ్యక్షుడు గియాని ఇన్ఫాంటినో ఈ పురస్కారాన్ని ట్రంప్‌నకు ప్రదానం చేశారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, ఐక్యతను ప్రోత్సహించేందుకు ట్రంప్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తున్నట్లు ఇన్ఫాంటినో తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్‌కు బంగారు పతకం, ఆయన పేరుతో ప్రత్యేకంగా రూపొందించిన ట్రోఫీని బహూకరించారు. ఒక నాయకుడి నుంచి మనం కోరుకునేది ఇదే. ప్రజల గురించి ఆలోచించే నాయకుడు కావాలి. ఇది మీ బహుమతి, మీ శాంతి బహుమతి అని ఇన్ఫాంటినో ట్రంప్‌ను ఉద్దేశించి అన్నారు. ఈ పురస్కారం అందుకోవడంపై ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఇది తన జీవితంలో లభించిన గొప్ప గౌరవాలలో ఒకటని పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులతో పాటు, వరల్డ్ కప్ సహఆతిథ్య దేశాలైన కెనడా ప్రధాని మార్క్ కార్నీ, మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గాజాలో కాల్పుల విరమణకు ట్రంప్ చేసిన ప్రయత్నాలకు నోబెల్ శాంతి బహుమతి రావాల్సిందని ఇన్ఫాంటినో గతంలో అభిప్రాయపడ్డారు. కాగా, ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోకు లభించింది. ఆసక్తికరంగా, ఆ పురస్కారాన్ని ఆమె ట్రంప్‌కు పాక్షికంగా అంకితమిస్తున్నట్లు ప్రకటించారు. కరేబియన్‌లో డ్రగ్స్ పడవలపై దాడులు, వలసదారులపై కఠిన వైఖరి వంటి అంశాలపై ట్రంప్ ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో ఈ అవార్డు రావడం గమనార్హం.

## వివాహా వయసు రాకున్నా పరస్పర ఆమోదంతో సహజీవనం సబబే..

**రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు**

**జైపూర్; డిసెంబరు 6:** యువతీయువకుల సహజీవనం విషయంలో రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహ వయస్సు రాకున్నా సరే యువతీయువకులు మేజర్లయితే పరస్పర ఆమోదంతో సహజీవనం చేయొచ్చని స్పష్టం చేసింది. వివాహ వయస్సు రాలేదన్న కారణంగా రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కును కాదనలేమని పేర్కొంది. ఈ మేరకు 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడి సహజీవనం కేసులో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. యువకుడికి వివాహ వయస్సు రాలేదన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. యువతి కుటుంబ సభ్యుల నుంచి హాని ఉందన్న యువకుడి ఆందోళన నేపథ్యంలో ఆ జంటకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. యువ జంట రాజస్థాన్ హైకోర్టులో 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడు ఓ పిటిషన్ దాఖలు చేశారు. తామిద్దరమూ పరస్పర అంగీకారంతో సహజీవనం చేస్తున్నామని అందులో పేర్కొన్నారు. అయితే, యువతి కుటుంబం దీనిని వ్యతిరేకిస్తూ తమను చంపేస్తామని బెదిరిస్తోందని, తమకు రక్షణ కల్పించాలని యువకుడు కోర్టుకు విజ్ఞప్తి చేశాడు. ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆ జంట ఆరోపించింది. ఈ జంటలో యువకు డికి వివాహ వయస్సు (21 ఏళ్లు) రాలేదని, సహజీవనం కొనసాగించేందుకు అనుమతి ఇవ్వకూడదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు విన్నవించారు. అయితే పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు కొట్టివేసింది. పెళ్లి వయస్సు రాలేదనే కారణంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించిన స్వేచ్ఛా హక్కును హరించలేమని పేర్కొంది. భారతీయ చట్టాల ప్రకారం సహజీవనాన్ని నిషేధించలేమని దీనిని నేరంగా కూడా చూడలేమని జస్టిస్ అనూప్ ధండ్ స్పష్టం చేశారు.

## పుతిన్‌మోడీల భేటీపైనే అమెరికా మీడియా ఫోకస్




**వాషింగ్టన్, డిసెంబరు 7:** ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఢిల్లీలో జరిగిన శిఖరాగ్ర సమావేశంపై అమెరికాలోని అమెరికా మీడియా ప్రత్యేక ఫోకస్ పెంచింది. రష్యా, పాశ్చాత్య దేశాల మధ్య భారత్ అనుసరిస్తున్న వ్యూహాత్మక సమతుల్యతకు ఈ భేటీ ఒక పరీక్ష అని పేర్కొన్నాయి. ఇంధనం, రక్షణ సంబంధాలు, వాషింగ్టన్ నుంచి వస్తున్న ఒత్తిళ్ల నడుమ ఇరు నేతల మధ్య ఉన్న వ్యక్తిగత బంధం ఈ పర్యటనను ఎలా ప్రభావితం చేసిందో తమ కథనాల్లో వివరించాయి. వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో రష్యా నుంచి తక్కువ ధరకు ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా ద్వితీయ శ్రేణి ఆంక్షల ఒత్తిడి పెరుగుతున్న సమయంలో ఈ భేటీ జరిగిందని పేర్కొంది. ఇంధన భాగస్వామ్యంపై ఒత్తిడి ఉన్నప్పటికీ, రష్యా నిరంతరాయంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉందని పుతిన్ హామీ ఇచ్చారని, ఇంధన భద్రత ఇరు దేశాల మధ్య బలమైన అంశమంటూ మోదీ అభివర్ణించారని తెలిపింది. వాషింగ్టన్ పోస్ట్ ప్రకారం ఈ సమావేశం భారత్ విదేశాంగ విధానంలో ఒక కీలక ఘట్టం. ఉక్రెయిన్ శాంతి చర్చల కోసం వాషింగ్టన్ ఒత్తిడి తెస్తున్నప్పటికీ, మాస్కోతో పాత సంబంధాలను కొనసాగించడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు ఇది నిదర్శనమని పేర్కొంది. పుతిన్‌కు మోదీ ఆత్మీయ ఆలింగనంతో స్వాగతం పలకడాన్ని, 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు పెంచాలన్న లక్ష్యాన్ని ఈ కథనం హైలైట్ చేసింది. న్యూయార్క్ టైమ్స్ ఇరు నేతల మధ్య ఉన్న వ్యక్తిగత సంబంధాన్ని నొక్కి చెప్పింది. భారత్‌రష్యా మైత్రిని ధ్రువతారతో పోల్చారని గుర్తుచేసింది. చైనాపై అతిగా ఆధారపడ కుండా ఉండేందుకు రష్యాకు భారత్ ఒక ప్రత్యా మ్నాయంగా కనిపిస్తోందని నిపుణుల అభిప్రా యాలను ఉటంకించింది. మొత్తం మీద, అమె రికా మీడియా కథనాలన్నీ ఒకే విషయాన్ని స్పష్టం చేశాయి. భారత్ ఒకే సమయంలో తన ఇంధన ప్రయోజనాలను కాపాడుకుంటూ, వాషిం గ్టన్ ఒత్తిడిని ఎదుర్కొంటూ, మాస్కోతో చారిత్రక సంబంధాలను కొనసాగించడానికి ప్రయత్నిస్తోందని విశ్లేషించాయి.

## హెచ్1బి వీసా దుర్వినియోగంపై కఠిన చర్యలకు డిమాండ్: సెనేటర్ రూబెన్ గాలెగో

**వాషింగ్టన్, డిసెంబరు 6:** అమెరికాలో హెచ్1బీ వీసాల వినియోగంపై మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అగ్రశ్రేణి టెక్ కంపెనీలు స్థానిక అమెరికన్ ఉద్యోగులను తొలగిస్తూ, వేల సంఖ్యలో విదేశీ నిపుణులను నియమించుకోవడంపై సీనియర్ సెనేటర్ రూబెన్ గాలెగో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విధానంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపాలని ఆయన ట్రంప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిణామం హెచ్1బీ వీసాలపై ఎక్కువగా ఆధారపడే భారతీయ టెక్ నిపుణులపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశంఉంది. యూఎస్‌సీఐఎస్ డైరెక్టర్, అటార్నీ జనరల్‌కు రాసిన లేఖలో గాలెగో పలు అంశాలు ప్రస్తావించారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ వృద్ధికి నైపుణ్యం కలిగిన వలసదారులు అవసరమే.కానీ, ఆ కార్యక్రమాలు అమెరికన్ ఉద్యోగులను తొలగించడానికి లేదా వారి స్థానాన్ని భర్తీ చేయడానికి ఒక మార్గంగా మారకూడదని ఆయన స్పష్టంచేశారు. కొన్ని పెద్ద టెక్ కంపెనీలు లక్షలాది మంది స్థానిక ఉద్యోగులను తొలగించాయని, అదే సమయంలో 2025 ఆర్థిక సంవత్సరంలో 30,000 మందికి పైగా విదేశీ నిపుణులకు హెచ్1బీ వీసాలు పొందాయని ఆయన ఆరోపించారు.

## త్వరలో భారత్‌కు 40 వేల 'లైట్ మెషిన్ గన్స్'



**జెరూసలేం, డిసెంబరు 6:** వచ్చే యేడాది ఆరంభంలో దాదాపు 40 వేల లైట్ మెషిన్ గన్స్ (ఎల్‌ఎంజి)ను భారత్‌కు సరఫరా చేయనున్నట్లు ఇజ్రాయెల్‌కు చెందిన రక్షణ పరికరాల సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యుఐ) వెల్లడించింది. వీటితోపాటు దాదాపు 1.70 లక్షల కార్బైన్‌లకు సంబంధించిన ఒప్పందం ఖరారు చివరి దశలో ఉందని తెలిపింది. పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు భారత హోం శాఖలోని వివిధ ఏజెన్సీలతో సంప్రదింపులు చేస్తున్నట్లు పిటిఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐడబ్ల్యుఐ సిఇఒ షుకి స్క్వార్ట్జ్ పేర్కొన్నారు. 'గతేడాది చేసుకున్న ఒప్పందం ప్రకారం 40 వేల లైట్ మెషిన్ గన్స్‌ను తొలుత అందించే ప్రయత్నాలు చేస్తున్నాం. ఇప్పటికే పరీక్షలు, తనిఖీలు పూర్తికాగా.. ఉత్పత్తి కోసం లైసెన్స్ పొందాం. వచ్చే యేడాది ప్రారంభంలో తొలి బ్యాచ్‌ను అందించాలని ప్రయత్నిస్తున్నాం. క్లోజ్ క్వార్టర్స్ బ్యాటిల్ ( సిక్యూబి) కార్బైన్స్ టెండర్‌లో భారత్ ఫోర్జ్ ప్రైమరీ బిడ్డర్ కాగా.. తమ సంస్థ రెండో బిడ్డర్. ఈ ఒప్పందంపై సంతకాలు చేసే దశలో ఉన్నాం. ఈ యేడాది చివరి లేదా వచ్చే యేడాది ప్రారంభం నాటికి ఖరారు అవుతుందని ఆశిస్తున్నాం' అని ఐడబ్ల్యుఐ సిఇఒ వెల్లడించారు.

కార్బైన్స్‌కు సంబంధించి 60 శాతం ఆయుధాలను భారత్ ఫోర్జ్ నుంచి, మిగతా నలభై శాతం (1.70 లక్షల ఆయుధాలను) అదానీ గ్రూపు అనుబంధ సంస్థ పిఎల్‌ఆర్ సిస్టమ్స్ సరఫరా చేయనుంది. ఇక ప్రపంచంలోనే తొలి కంప్యూటరైజ్డ్ రైఫిల్ సిస్టమ్ ఆర్బెల్ టెక్నాలజీని భారత్‌కు అందించేందుకు సంబంధిత ఏజెన్సీలతో చర్చలు జరుపుతున్నామని షుకి స్క్వార్ట్జ్ పేర్కొన్నారు. యుద్ధ భూమిలో సైనికులు అత్యంత కచ్చితత్వంలో చురుగ్గా వ్యవహరించేందుకు ఇదెంతో ఉపకరిస్తుందన్నారు. ఒప్పందం పూర్తికాగానే ఇజ్రాయెల్‌తోపాటు భారత్‌లోనూ వీటి తయారీ చేపడతామన్నారు.

**ఏమిటీ అర్బెల్ టెక్నాలజీ?:** అర్బెల్ (ఎఆర్‌బిఇఎల్) టెక్నాలజీలో అధునాత సెన్సర్లు ఉంటాయి. రియల్ టైమ్ బాలిస్టిక్ కంప్యూటేషన్, లక్ష సముపార్జన సామర్థ్యం ద్వారా సైనికులు లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించగలరు. దానిలో వాడే మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టమ్ (ఎంఇఎంఎస్) అల్గారిథం ద్వారా ఆయుధం సరిగా లక్ష్యాన్ని ఛేదించగలదా లేదా? అని మిల్లీసెకన్లలో అంచనా వేస్తుంది. మొదటి షాట్ తర్వాత షూటర్ ట్రిగ్గర్‌పై వేలు అలాగే ఉంచితే షూటర్ ప్రవర్తనను విశ్లేషించి తదుపరి రౌండ్లను కూడా విడుదల చేస్తుంది.



## భారత్ బంధాలను ఎవరూ వీటో చేయలేరు..

**విదేశాంగ మంత్రి జైశంకర్**

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రపంచంలో ఏ దేశంతోనైనా సంబంధాలు ఏర్పరచుకునే హక్కు, స్వేచ్ఛ భారత్‌కు ఉన్నాయని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. భారత్ బంధాలను వీటో చేసే అధికారం ఏ దేశానికీ లేదని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో ఒడుదొడుకులు కొనసాగుతున్నా భారత్, రష్యా సంబంధాలు స్థిరంగా ఉన్నాయన్నారు. శనివారం హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో జైశంకర్ మాట్లాడారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రష్యాతో బంధం కారణంగానే అమెరికా, భారత్‌ల వాణిజ్య ఒప్పందం మరింత క్లిష్టంగా మారిందా? అని విలేకరి ప్రశ్నించారు. ఇందుకు విదేశాంగ మంత్రి బదులిస్తూ వీలైనంత ఎక్కువ దేశాలతో సహకారాన్ని కొనసాగించడం భారత్‌కు ఎంతో కీలకం. ప్రపంచంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు ఎవరితో సంబంధాలు కొనసాగించాలని ఎంపి చేసుకునే స్వేచ్ఛ ఉంది. గత 70.80 ఏళ్లుగా ప్రపంచం చాలా ఎత్తుపల్లాలు చూసింది. కానీ, భారత్ , రష్యాల మధ్య బంధం స్థిరంగా కొనసాగుతోంది అని అన్నారు. దౌత్యం అంటే మరొకరిని సంతోషపెట్టడం కాదు అని వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయన్నారు. త్వరలోనే ఓ ఒప్పందం కూడా జరుగుతుందన్నారు. భారత్ ప్రయోజనాలకు అనుగుణంగానే ఇది ఉంటుందన్నారు. తమ ప్రభుత్వానికి కార్మికులు, రైతులు, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాకిస్థాన్, ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ గురించి ప్రశ్న ఎదురయింది. ఇందుకు జైశంకర్ బదులిస్తూ పాక్ సైన్యంపై విమర్శలు గుప్పించారు. దాని నిజస్వరూపం మనకు తెలుసు. దానివల్లే మన దేశానికి సమస్యలు వచ్చి పడుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో సరిహద్దుల్లో శాంతి కోసం భారత్, చైనా సంబంధాలు కీలకమన్నారు. ఇటీవల ఇరుదేశాల సంబంధాలు బలపడిన విషయాన్ని ప్రస్తావించారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు స్వదేశంలో మరణశిక్ష పడిన సంగతి తెలిసిందే. హసీనా అప్పగింతపై ఆయన మాట్లాడుతూ భారత్‌లో ఉండటం ఆమె వ్యక్తిగత విషయమన్నారు.

## భారత్‌లో నివాసం హసీనా వ్యక్తిగతం: జైశంకర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో మకాం అనేది ఆమె వ్యక్తిగత నిర్ణయమని, ఆమె దేశానికి రావడానికి దారితీసిన ప్రత్యేక పరిస్థితులే కీలక పాత్ర పోషించాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. శనివారం జరిగిన లీడర్‌షిప్ సదస్సులో ఆయన మాట్లాడుతూ గతేడాది ఆగస్టులో బంగ్లాదేశ్‌లో జరిగిన భారీ హింసాత్మక ఘటనల నేపథ్యంలో, 15 ఏళ్ల పాటు సాగిన షేక్ హసీనా పాలన ముగిసింది. ఆ సమయంలో ఆమె భారత్‌కు పారిపోయి వచ్చారు. ఆమె కోరుకున్నంత కాలం ఇక్కడ ఉండవచ్చా అని అడిగిన ప్రశ్నకు జైశంకర్ బదులిస్తూ, ఆమె ఒక ప్రత్యేక పరిస్థితుల్లో ఇక్కడికి వచ్చారు. ఆమె భవిష్యత్తు విషయంలో ఆ పరిస్థితులే ఒక ముఖ్యమైన అంశం. అంతిమ నిర్ణయం ఆమెనే తీసుకోవాలని వివరించారు.

## పుతిన్ విందుకు శశిథరూర్‌కు ఆహ్వానం: కాంగ్రెస్ మండిపాటు



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** భారత్ పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు రాష్ట్రపతి భవ్‌లో విందు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతిపక్షంలోని రాహుల్, మల్లికార్జునఖర్గేను ఆహ్వానిం చకుండా, శశిథరూర్‌ను పిలవడంపై పెద్దఎత్తున చర్చజరుగుతుంది. ఈ విందులో పాల్గొనేందుకు థరూర్ అంగీకరించడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని కాంగ్రెస్ నేత పవన్‌ఖేడా విమర్శించారు. మా నాయకులను ఆహ్వానించలేదు. వాళ్లు ఎందుకు మాతో ఆటాడుతున్నారని అడగాలనుకుంటున్నా ఎవరో ఆడుతున్న ఆటలో మేము ఎందుకు భాగం కావాలి అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికీ మనస్సాక్షి ఉంటుం దని వ్యాఖ్యానించారు. ఖేడా వ్యాఖ్యల నేపథ్యంలో ఎంపి మనోజ్ తివారీ మండిపడ్డారు. పుతిన్‌కు ఇచ్చే విందుకు థరూర్‌ను ఆహ్వానిస్తే కాంగ్రెస్‌కు సమస్య ఏంటని ప్రశ్నించారు. ఏ ప్రాతిపదికన ఆహ్వానం అం దిందని తనకు తెలియదని థరూర్ అంతకుముందు అన్నారు. ప్రతిపక్ష నాయకులను ఆహ్వానిం చకపో వడం సరైనది కాదని, అయితే తాను విందుకు హాజరవుతానని చెప్పారు.

## డీప్‌ఫేక్‌ను నియంత్రించేలా లోక్‌సభలో బిల్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రస్తుత కృత్రిమమేధ యుగంలో చాలా మంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో డీప్‌ఫేక్ కూడా ఒకటి. ఈ డీప్‌ఫేక్ నియంత్రణకు సంబంధించిన బిల్లు లోక్‌సభ ముందుకు వచ్చింది. ఇలాంటి కంటెంట్ కట్టడకి అవసరమైన లీగల్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించేలా ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రతిపాదించారు. శివసేన ఎంపి శ్రీకాంత్ షిండే ఈ డీప్‌ఫేక్ బిల్లును ప్రవేశపెట్టారు. ఇలాంటి కంటెంట్ రూపొందించేందుకు వ్యక్తుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి చేయాలన్నారు. వేధింపులు, మోసం, తప్పుడు సమాచారం కోసం డీప్‌ఫేక్‌ను దుర్వినియోగం చేయడం పెరిగిపోయింది.

## సంక్షిప్తంగా..

### ఒక్క చెన్నై జిల్లాలోనే 15 లక్షల ఓట్ల తొలగింపు?



**చెన్నై, డిసెంబరు 6:** తమిళనాడులోని చెన్నై జిల్లాలో సుమారు 15లక్షల ఓట్లు తొలగించనున్నట్లు సమా చారం. చెన్నై జిల్లా పరిధిలోని 16 శాసనసభ నియోజకవర్గాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పనులు గతనెల 4న ప్రారంభించారు. 3,718 మంది పోలింగ్ స్టేషన్ అధికారులను నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జి, పర్యవేక్షణ అధికారులుగా నియమించారు. ఈ క్రమంలో, లెక్కింపు ఫారాలు పొందే అంశంపై గురువారం స్థానిక రిప్పన్ భవనంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎంకె, ఎండిఎంకె, బిజెపి,కాంగ్రెస్, సిపిఎం సహ 12 గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.సమావేశంలో అధికారులు మాట్లాడుతూ చెన్నై జిల్లాలోని 40.04 లక్షల ఓటర్లలో 39.59మందికి లెక్కింపు ఫారాలు అందజేశామన్నారు. వారిలో 22.79లక్షల మంది నుంచి ఫారాలు పొందామని తెలిపారు. వారిలో 2.23లక్షల మంది రెండు ఓట్లు కలిగి ఉన్నట్లు గుర్తించామన్నారు.

### నేషనల్ హెరాల్డ్ కేసులో కర్ణాటక డిప్యూటీ సిఎంకు నోటీసులు




**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు నేషనల్ హెరాల్డ్ కేసులో మరోసారి ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. కేసులోని కొన్ని ఆర్థిక విషయాలు, లావాదేవీలపై వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు. విచారణకు హాజరు కావాలని కూడా ఆదేశించినట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో ఈ కేసు నడుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు విచారణ ఎదుర్కొన్నారు. ఇదే కేసులో ఇపుడు డీకే శివకు మార్‌ను ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు ప్రశ్నించాయి. తాజాగా ఆర్థిక నేరాల విభాగం పోలీ సులు పంపిన నోటీసులతో ఈ కేసు మరోసారి తెరపైకి వచ్చింది.

### టేకాఫ్ అవుతున్న విమానంలో మంటలు

**బ్రాసిలియా, డిసెంబరు 6:** బ్రెజిల్ లోని గ్వారుల్హోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పెను ప్రమాదం తప్పింది. రన్ వే పై టేకాఫ్ కు సిద్ధమైన విమానంలో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన విమానాశ్రయ సిబ్బంది.. ప్రయాణికులను కిందకు దించేసి మంటలను ఆర్పివేశారు. ఆ సమయంలో విమానంలో 180మంది ఉన్నారని, అయితే ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. లాటమ్ ఎయిర్‌లైన్స్ కు చెందిన ఎయిర్ బస్ ఏ320 విమానం 180 మంది ప్రయాణికులతో టేకాఫ్ అయ్యేందుకు సిద్ధమైంది. ఇంతలో క్యాబిన్‌లో మంటలు చెలరేగాయి. విమానం నుంచి పెద్దఎత్తున మంటలు, పొగ వెలువడ్డాయి. ప్రయాణికులను సిబ్బంది దించేయగా, ఫైరింజన్లతో రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. కాగా, విమానంలో మంటలు చెలరేగలేదని, లగేజీ ఎక్కించే లోడర్‌లో అగ్నిప్రమాదం జరిగిందని లాటమ్ ఎయిర్‌లైన్స్ ఓ ప్రకటనలో వెల్లడించింది.

### ఆసిమ్ మునీర్‌ను అరెస్టు చేయాల్సింది: మైఖేల్ రూబిన్



**వాషింగ్టన్, డిసెంబరు 6:** పాకిస్థాన్‌తో అమెరికా సంబంధాలపై పెంటగాన్ (అమెరికా రక్షణ వ్యవహారాల కేంద్రం) మాజీ అధికారి మైఖేల్ రూబిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత జులైలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లకు అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ అధికారిక నివాసంలో ఆతిథ్యం ఇవ్వడాన్ని రూబిన్ తప్పుబట్టారు. పదే పదే అంతర్జాతీయ నియమాలను ఉల్లం ఘిస్తూ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తుందని ఆరోపణలు ఎదుర్కొంటున్న దేశంతో అమెరికా వ్యవహరిస్తున్న తీరు సరిగాలేదన్నారు. పాకిస్థాన్‌ను వెంటనే ఉగ్రవాద దేశంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసిమ్ మునీర్ కు ఆతిథ్యం ఇవ్వడం కాదు, అరెస్టు చేసి ఉండాల్సిందని రూబిన్ పేర్కొన్నారు.

### 'ఇండియా' కూటమి వెంటిలేటర్‌పై ఉంది: ఒమర్ అబ్దుల్లా



**శ్రీనగర్, డిసెంబరు 6:** బీహార్ సిఎం నితీశ్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందని జమ్మూకశ్మీర్ సిఎం, ఎన్‌సి నేత ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఇండియా కూటమి పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్నట్లుందని వ్యాఖ్యానించారు. బీహార్ ఎన్నికల అనంతరం పరిస్థితి మరింత దిగజారిం దన్నారు. ఎన్నికల్లో బిజెపి పోరాడే తీరుపై ప్రశంసలు కురిపించారు. అయితే తనకు ఆ పార్టీతో ప్రత్యక్ష సంబంధం లేదని, బిజెపి రాజకీయాలను వ్యతిరేకిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ఇండియా కూటమి కోసం గతంలో నితీశ్‌కుమార్ చేసిన ప్రయత్నాలను ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు.

7-12Pg5.qxd:7-12Pg5.qxd 1/1/02 6:14 AM Page 1

7-12Pg6exHMNWJQE.qxd:7-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:16 AM Page 1



# ఎపి షార్ట్ ఫిలిం ఫెస్టివల్ విధి విధానాలు


మీడియాతో మాట్లాడుతున్న దిలీప్ రాజా తదితరులు

**గుంటూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఔత్సాహిక యువతీయువకులకు ప్రోత్సాహకరంగా జనవరి 4 న తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఎంతో ప్రతిష్టాత్మగా ఎలాంటి ప్రవేశ రుసుం లేక్నుడా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ విధి విధానాలను పోటీలను నిర్వహిస్తున్న ఖిమాఏపిఖి సంస్థ విడుదల చేసింది. ఈ మేరకు పోటీల కన్వీనర్,సినీ దర్శకుడు దిలీప్ రాజా స్థానిక మాఏపిఖి కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. నియమ నిబంధనలు తెలియ చేశారు. న్యాయపరమైన వివాదాలు రాకుండా కథ తన స్వీయ రచన అని, ఎక్కడనుండి కాపీ చేయలేదని రచయిత ధృవీకరణ పత్రాన్ని పోటీల్లో పాల్గొనే సంస్థలు పంపిం చాలన్నారు. కాపీ రైట్ ఉన్న మ్యూజిక్ ట్రాక్స్ ని షార్ట్ ఫిల్మ్ లో రీ రికార్డింగ్ కు ఉపయోగించితే తదుపరి పరిణామాలకు ఆయా ప్రొడక్షన్ యూనిట్లే భాద్యత వహించవలసి ఉంటుందని దిలీప్ రాజా వివరించారు. ఆర్టిపిషియల్ ఇంటలిజన్స్ ద్వారా రీ రికార్డింగ్ మ్యూజిక్ పొందవచ్చని ఆయన సలహా ఇచ్చారు.

చట్టపరమైన సమస్యలు తెచ్చుకోవద్దని ఆయన హితవు పలికారు . గతంలో యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ , సోషల్ మీడియాలో ప్రసారం చేసిన షార్ట్ ఫిల్మ్ లు ఈ పోటీలకు అనర్హతగా ప్రకటించడ మైనదన్నారు. షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కో కన్వీనర్ దర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 15 నిమిషాల నిడివి మించకుండా పెన్ డ్రైవ్ ద్వారా వ్యక్తిగతంగా కానీ రిజిస్టర్ పోస్టులోగానీ మాఎపి కార్యాలయం,ఆలపాటి నగర్, సుల్తానాబాద్ ,

తెనాలి 522 202, గుంటూరు జిల్లా చిరునామాకు ఈనెల 25 లోగా పంపించ వలసిన్దిగా ఆయన తెలిపారు.

## పరకామణి చోరీ అంశంలో రాజీ చేయడాన్ని వ్యతిరేకించాం

### - బిజెపి రాష్ట్ర చీఫ్ పివిఎన్ మాధవ్

**విజయవాడ,డిసెంబరు 5,పభాతవార్త ప్రతినిధి:** పరకామణి చోరీ అంశంలో రాజీ చేయడాన్ని వ్యతిరేకించినట్లు ఏపీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. దేవుడి సొత్తు విషయంలో రాజీ చేయడం సరికాదని పేర్కొన్నారు. పరకామణి చోరీ కేసు విచారణను జగన్ స్వాగతించాలని కోరారు. ఈ వ్యవహారంలో సీసీ ఫుటేజ్ ఎలా తొలగించారో బయటకు రావాలని పేర్కొన్నారు. కల్తీ నెయ్యి,పరకామణి ఘటనలపై పూర్తి స్థాయి విచారణ జరగాలన్నారు. జగన్ ప్రభుత్వంలో చేసిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ధర్మం కోసం మాత్రమే తితిదే నిధులు కేటాయించాలని కోరారు.

## విద్యుత్ చార్జీల తగ్గింపునకు సౌరవిద్యుత్ ఉపయోగపడాలి : సిపిఎం బాబురావు



**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** పెద్ద పెద్ద కంపెనీలు, ఫ్యాక్టరీలకు మేలు చేసి...సామాన్యులపై భారాలు వేసేలా సోలార్, ఇతర సంప్రదాయే తర విద్యుత్తు విధివిధానాలు రూపొందించడం దారుణమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు పేర్కొన్నారు. కాలుష్య నివారణకు విద్యుత్ ఛార్జీల తగ్గింపునకు సౌరవిద్యుత్తు ఉపయోగపడాలన్నారు. అటువంటి ప్రభుత్వ విధానాల కారణంగా ప్రజలపై భారం పడేలా ఉండకూడదన్నారు. కేంద్రం వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్తును అందించే కుసుమ్ 3 పథకం టారిఫ్పై బాబురావు ఒక ప్రకటన విడుదల చేసారు.. సెకీ ద్వారా అదానీ సంస్థ నుంచి 7వేల మెగావాట్ల విద్యుత్తును యూనిట్కు రూ.2.49 చొప్పున కొనుగోలు చేయడం భారమని విమర్శలుండగటా, వ్యవసాయ పంపుసెట్లకు వినియోగించే విద్యు త్ను రూ.3.18 చొప్పున కొనాలని ప్రభుత్వం ప్రతిపాదించడం దుర్మార్గమన్నారు. పారదర్శకంగా అన్ని సంస్థలూ పోటీలో పాల్గొనే అవకాశం లేకుండా ఎంపిక చేసిన సంస్థలకే టెండర్లో పాల్గొనే అవకాశం కల్పించడం తగదన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం 17 నెలల్లోనే రూ.23,884 కోట్ల భారాలు మోపిందని దుయ్యబట్టారు. మిగులు విద్యుత్ పేరుతో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి నిలిపివేస్తున్నారని అయినా ఫిక్స్డ్ ఛార్జీల పేరుతో ఆ భారం వినియోగదారులపై మోపుతున్నారని దుయ్యబట్టారు. ప్రజా ప్రతినిధుల అండ ఉన్న కంపెనీల నుంచి సౌర విద్యుత్ కొనుగోలు చేస్తున్నారని..కంపెనీలు, ప్రజాప్రతినిధులు,అధికారులు కుమ్మక్కై వినియోగదారులపై సోలార్ భారం పెంచుతున్నారన్నారు.

# పోలీస్ వృత్తి సమాజ రక్షణ

### - తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు



**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఒంటిపై ఖాకీయూనీఫామ్ ధరించి పోలీస్ వృత్తి సమాజ రక్షణబాధ్యతతో కూడిన పవిత్రసేవగా భావించాలని , ఆవిషయం గుర్తుపెట్టుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సూచించారు. ప్రజలకు సేవచేయడం ఒకవరమని, ప్రజలు కూడా మన కుటుంబసభ్యులే అనే భావనతో పనిచేయాలన్నారు. క్రమశిక్షణ పోలీసుశాఖలో ప్రతి అధికారికి ప్రాణం వంటిదన్నారు. అనంతపురం రేంజి పరిధిలో తిరుపతి జిల్లాకు కేటాయించబడిన నూతన ప్రొబేషనరీ ఎస్ఐలకు పోస్టింగ్లిచ్చే కార్యక్రమం శనివారం పోలీస్అతిధిగృహంలో చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు నూతన ఎస్ఐలకు దిశానిర్ధేశం చేశారు. తిరుపతి పుణ్యక్షేత్రమని,యాత్రాస్థలమని ఇక్కడ విధి నిర్వహణ ఎంతో పుణ్యంగా భావించాలన్నారు. పోలీస్శాఖలో కొత్తగా నియమితులైన ఎస్ఐలతో విధి నిర్వహణ పట్ల అనుసరించాల్సిన విధానాన్ని స్పష్టంగా తెలిపారు. విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన, నిబద్దత, నైతికవిలువలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ప్రజలకు అందించే సేవలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఎస్ఐ బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు సేవచేయాలన్నారు.

## మున్సిపల్ చైర్మన్ సహా వైఎస్సార్సీ సభ్యులను కార్యాలయంలో ఉంచి తాళాలు వేసిన కూటమి సభ్యులు

ప్రధాన సమస్యపై చర్చ లేకుండా వాయిదా వేసినందుకే..

**నరసాపురం ప్రభాతవార్త:** నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం ఆద్యంతం ఉద్రేకంగా సాగింది. సమావేశం ప్రారంభం నుండి పలు గొడవలు బయటాయింపులు చివరకు ఆఫీసుకు తాళాలు వేసేంతవరకు వెళ్ళింది. కమిషనర్ చెబుతున్న సమాధానాలు సరిగా లేవని ఆయన అన్ని అబద్ధాలే చెబుతున్నారని మున్సిపాలిటీ చివరకు ప్రతి వీధి కూడా కంపోస్ట్ యార్డ్ గా మారిపోయాయని చైర్పర్సన్ బి వెంకటరమణ సభ్యులు ఎస్ సురేష్ వి శ్రీనివాస్ కొత్తపల్లినాని కోటిపల్లి సురేష్ తదితరులు నిరసన వ్యక్తం చేసారు. కమిషనర్ను గవర్నమెంట్ కు సరెండర్ చేయాలని సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసి పంపాలని బర్రె జయరాజు సూచించారు. బాక్స్ టెండర్ల రూపంలో కమిషనర్ లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేశారని పలువురు సభ్యులు ఆరోపించారు. ప్రజాధనాన్నిఈ విధంగా ఖర్చు చేసేస్తే ఇక కౌన్సిల్కు ఏమి విలువ ఉంటుందని నిలదీశారు. బాక్స్ టెండర్ల విషయంలో సభ్యులు కేసరి గంగరాజు వన్ ఎం రెడ్డి శ్రీనివాస్ మధ్య తీవ్ర వివాదం జరిగింది. తనను అవమానకరంగా మాట్లాడార ని ఆరోపిస్తూ గంగరాజు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో వైకాపా సభ్యులు పోడియం ముందు బైఠాయించారు. కంపోస్ట్ యార్డ్ సమస్యను దాటవేస్తూ తీర్మానం చేయకపోవడం పట్ల కూటమి సభ్యులు మెయిన్ గేటుకు తాళాలు వేశారు. సభ్యులు లోపల ఇరుక్కుపోయారు. కూటమి సభ్యుల చర్యలను చైర్ పర్సన్ సహా వైకాపా సభ్యులుమీడియా సమావేశంలో ఖండించారు.

## కాలానికనుగుణంగా వ్యాపార ప్రణాళికలు రూపొందించుకోవాలి :ఆచార్య మాధురి పరదేశి



**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థినులు కొత్తగా వ్యాపార ప్రణాళికలను రూపొందించుకోవడం ద్వారా వ్యాపారాన్ని ప్రారంభించే అవకాశం కలుగుతుందని పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆచార్య మాధురి పరదేశి తెలిపారు. విద్యపరిశోధన వంటి అంశాలకు అన్వయించు కోవచ్చని తెలిపారు. విద్యార్థినులు కొత్త ఆలోచనలతో వినూత్నంగా వ్యాపారంలో రాణించాలన్నారు. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ,ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం ఇన్నోవేటివ్ ఆలోచనలపై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఐసి సభ్యులు డాక్టర్ వై.అనిత,డాక్టర్ సువర్ణలత పాల్గోన్నారు.

# ఎపి ఎంపిలంతా ప్రధాని నరేంద్ర మోడీ మెప్పు కోసం పనిచేస్తున్నారు : పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రధాని నరేంద్ర మోదీ మెప్పు కోసం పనిచేస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.విజయవాడ ఆంధ్రరత్న భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ పార్లమెంటులో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నోరు మెదపకుండా, బీజేపీకి బినామీలుగా, మోదీ చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎంపీల వైఖరిపై ఆమె మండిపడ్డారు. షర్మిల స్పందిస్తూ, "రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లు గడిచినా, విభజన హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. పార్లమెంటులో మన ఎంపీలు బుద్ధిమంతుల్లా కూర్చుంటున్నారు. మోదీ మాట్లాడితే చప్పట్లు కొట్టడానికి పోటీ పడుతున్నారు. వారికి రాష్ట్ర ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యమయ్యాయి. పేరుకు వేర్వేరు పార్టీల ఎంపీలు అయినా, వారంతా బీజేపీకి రబ్బర్ స్టాంపుల్లా మారిపోయారు. బీజేపీ ప్రవేశపెట్టే బిల్లులకు గొర్రెల్లా తలలూపడం తప్ప వారికి ఏమీ చేతకావడం లేదు" అని విమర్శించారు. విభజన హామీలను ప్రజలకు ఇచ్చిన చెక్కుతో పోల్చిన షర్మిల, "2014 నాటికే విభజన హామీల విలువ రూ. 5 లక్షల కోట్లు. ఆ చెక్కు మన చేతిలో ఉన్నా, దాన్ని ఎన్క్యాష్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నాం. పోలవరం ఎత్తును 41 మీటర్లకే పరిమితం చేస్తున్నా, అమరావతికి కేంద్రం సాయం చేయలేదని పార్లమెంటరీ కమిటీ చెప్పినా, మన ఎంపీలు మౌనంగా ఉండి గుడ్డి గుర్రాలకు పళ్లు తోముతున్నారు" అని ఎద్దేవా చేశారు."రాష్ట్రంలో 25 మంది లోక్సభ, 11 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు... మీరు నిజంగా తెలుగు బిడ్డలే అయితే, మీలో ప్రవహించేది తెలుగువాడి రక్తమే అయితే, మీకు ఓట్లు వేసిన ప్రజల మీద కృతజ్ఞత ఉంటే,



ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పండి. ప్రధాని మోదీ మోసాలను పార్లమెంటు వేదికగా నిలదీయండి" అని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. పోలవరం జాతీయ హోదా కలిగిన ప్రాజెక్ట్ పోలవరాన్ని ప్రాజెక్ట్ కాస్త రిజర్వాయర్ గా మార్చారు గ్రావిటీ ప్రాజెక్ట్ ను లిఫ్ట్ ఇరిగేషన్ చేశారని ఈ మీడియా సమావేశంలో షర్మిల ఆరోపించారు. 45 మీటర్ల నుంచి 41 తగ్గిస్తే ఒక్క ఎంపీ కూడా మాట్లాడటం లేదు.

## కాపులకు 12శాతం రిజర్వేషన్లివ్వాలి: కెఆర్పిఎస్ డిమాండ్

**విజయవాడ, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** బిసిలకు, ఈడబ్ల్యుసి లోని ఓసిలకు ఇబ్బంది లేకుండా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలవారికి విద్య. ఉపాథి, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టులు, నామినేటెడ్ వర్కుల్లో సత్వరం రిజర్వేషన్లు కల్పించాలని కె.అర్.పి.యస్ రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు, రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మాసాబత్తుల శ్రీనివాస్లు డిమాండ్ చేశారు. మా జనాభా ప్రకారం వాటా మాకు ఇవ్వాలి. బి.సి.లకు స్థానిక సంస్థలలో 34 రిజర్వేషన్లు కల్పిస్తామంటూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ వెంటనే అమలు చేయాలన్నారు. టి.డి.పి. 2014 మేనిఫెస్టోలో ఒకసారి బి.సి.(ఎఫ్) ద్వారా 5 కాపులకు రిజర్వేషన్లని, మరొక సారి టి.డి.పి.

ప్రభుత్వం వారు మోసం చేయడంతో 2019 ఎన్నికలలో టి.డి.పి. ఓడి పోయిందన్నారు.


రహదారి భద్రత కమిటీ (డి ఆర్ ఎస్ సి) సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ,విజయవాడ పోలీసు కమీషనర్ రాజేంద్రబాబు

## జాతీయ రహదారి-65పైనే రోడ్డు ప్రమాదాలు అధికం

### 58 శాతం ప్రమాదాలు, 41 శాతం మరణాలు చోటు చేసుకుంటున్నాయి : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ, డిసెంబరు 6.ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయరహదారి -65పై ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఏపీ రాజధాని ప్రాంత హెడ్ క్వార్టర్ డిస్ట్రిక్ ఎన్టీఆర్ జిల్లా రహదారి భద్రత కమిటీ (డి ఆర్ ఎస్ సి) సమావేశం వెల్లడించింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీ శ మాట్లాడుతూ గతేడాది కంటే ప్రమాదాలు, మరణాల సంఖ్య తగ్గిందన్నారు.ఎక్కువగా ద్విచక్ర వాహనాల వల్లే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రహదారులపై వేగ పరిమితులు తెలిపే సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం కీలకమన్నారు.ఓవర్ లోడింగ్ వాహనాలపై చర్యలు చేపట్లాన్నారు. 2026 లో రోడ్డు ప్రమాద మరణాలను బాగా తగ్గించాలన్నారు...కొన్ని ప్రాంతాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలన్నారు..ఐదు పోలీస్ స్టేషన్ల పరిధిలోనే అధిక రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. మద్యం తాగి వాహనం నడిపిన కేసులలో శిక్షలు పడేలా చూడాలన్నారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రతా కమిటీ (డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ) న మావే శంలో విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీ శ మాట్లాడుతూ..2024లో రోడ్డు ప్రమాదాల సంఖ్య 1343 ఉండగా, ఈ సంవత్సరంలో 918 కి తగ్గిందని చెప్పారు. మరణాలలోనూ తగ్గుదల కనిపించిందని, 432 నుంచి 317 కి తగ్గాయని తెలిపారు. వివిధ శాఖలు సమన్వయంతో కలిసి చేపట్టిన చర్యల వల్ల ఈ పురోగతి సాధ్యమైందన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో మూడోవంతు ప్రమాదాలు, మరణాలు ద్విచక్ర వాహనాల వల్లే జరుగుతున్నాయని చెప్పారు. జాతీయ రహదారిలో ఎన్ హెచ్ 65 లో 58 శాతం ప్రమాదాలు, 41 శాతం మరణాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రహదారులపై వేగ పరిమితులను (స్పీడ్ లిమిట్స్) తెలిపే సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఓవర్ లోడ్ తో వెళుతున్న వాహనాలను నియంత్రించాలని, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలలో బాధితులను రక్షి ంచిన వారిపై (గుడ్ సమారిటన్) ఎలాంటి సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేయరని, పోలీసు విచారణ పేరిట ఇబ్బందులు ఉండవని చెప్పారు. అలాంటి ప్రాణదాతలను సత్కరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రహదారి ప్రమాదాల నివారణలో ఎన్జీవోలు భాగస్వాములు కావాలని కోరారు. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ... భవానిపురం, ఇబ్రహీం పట్నం, పటమట, కంచికచర్ల, కృష్ణలంక పోలీస్ స్టేషన్ల పరిధిలో అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. బస్టాండ్, బెంజ్ సర్కిల్, రామవరప్పాడు మొదలైన ప్రాంతాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే బ్లాక్ స్పాట్స్ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. పౌరులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడానికి కొత్త యాప్ ను తీసుకొస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ బైపాస్ అందుబాటులోకి వస్తే నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయన్నారు. రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన వారిలో ద్విచక్ర వాహనదారులు 202 మంది ఉన్నారన్నారు.

# అమెరికాలో హెచ్ 1 బి వీసాలపై ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులకు భరోసా కల్పించాలి

### - మంత్రి నారా లోకేష్కు సిపిఎం శ్రీనివాసరావు లేఖ

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాలో హెచ్ 1 బి వీసాలపై ఉంటున్న ఉద్యోగులు, ఇతర విద్యార్థులకు భరోసా కల్పించేందుకు విద్యా శాఖ మంత్రి లోకేష్ పర్యటన దోహదపడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఈ మేరకు నారా లోకేష్కు వి.శ్రీనివాసరావు బహిరంగ లేఖ రాశారు. నేటి నుండి 10వ తేదీ వరకు మంత్రి లోకేష్ అమెరికాలో పర్యటించనున్నట్లు మీడియా ద్వారా తెలుసుకున్నానన్నారు. తెలుగువారి నుండి పెట్టుబడులు ఆహ్వానించనున్నట్లు ప్రకటించారు.. మంచిదే.. కానీ అదే అమెరికాలో నేడు లక్షలాది మంది తెలుగు (ప్రత్యేకించి మన రాష్ట్రానికి చెందినవారు) వారు ఐటి తదితర ఉద్యోగాలు చేస్తున్నవారు, చదువు(ఎంఎస్) కుంటున్నవారు అభద్రతా భావంతో జీవిస్తున్నారని లేఖలో వివరించారు. వారికి ఉద్యోగ భద్రత, జీవన భద్రత కోసం అమెరికా ప్రభుత్వంతో కూడా మాట్లాడాలని కోరుతున్నా నన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు గారిని అరెస్టు చేసిన సందర్భంలో మొదటగా గళమెత్తినవారు వీరేనని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో కూడా సెలవులు పెట్టి టిడిపి పార్టీ విజయం కోసం కృషి చేశారని.. అలాంటి వారు నేడు మీ నుండి తగిన భరోసా, స్పందన రాక బాధతో ఉన్నారని తెలిపారు. నిత్యం జెన్జెడ్ లేదా యువతరం, ఐటి అంటూ మాట్లాడే ప్రధాని మోడీ ఒక్కసారి కూడా ఈ సమస్యపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్తో మాట్లాడలేదు.. కనీసం అమెరికా ప్రభుత్వంతో సంప్రదించలేదు.. అని చెప్పారు. నేడు అనేక పెద్ద ఐటి కంపెనీలు (గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబియం, మెటా, అమెజాన్ తదితర) వేల సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయన్నారు. టిఎపిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ తదితర భారతీయ కంపెనీలు కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయని, అనేక కంపెనీలు ఆంధ్రాకు వచ్చి కొత్తగా ఉద్యోగాలిస్తామని భ్రమపెడుతున్నాయని.. మీరు అలాంటి కంపెనీలకు పెద్ద ఎత్తున రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తున్నారు. కానీ వారి నుండి మన రాష్ట్రం వారికి ఉద్యోగాలిచ్చేందుకు ఎలాంటి హామీ తీసుకోవడం లేదు అని అన్నారు. పైగా వారిని సులభంగా తొలగించడానికి చట్ట సవరణ (లేబర్ కోడ్స్) చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాన్ని సవరించి అదనపు గంటలు పనిచేయాలని నిర్దేశించారు అని చెప్పారు. మధ్యంతర వయస్సులో ఉన్నవారు అప్పులు చేసి ఇల్లు, కార్లు కొనుకున్నారు. పిల్లల చదువులు మధ్యలో ఉన్నాయి. ఇప్పుడు వారికి ఉద్యోగాలు పోతే (లే ఆఫ్, రిక్రూట్మెంట్) కనీసం ఇయంఐలు కూడా కట్టుకోలేక కట్టుబట్టలతో వీధిన పడతారు అని వివరించారు. వీరు ఇంత సంక్షోభంలో ఉన్నా మీ (మంత్రి) నుండి స్పందన, సానుభూతి వ్యక్తం కాలేదు అని, ఆపే ప్రయత్నం చేయలేదు అని అన్నారు. అమెరికాలో ఉంటున్నవారు తిరిగి ఇక్కడకు వస్తే వారికి ఉద్యోగాల కల్పన చేయలేకపోతే తీవ్ర నిస్పృహకు గురవుతారని తెలిపారు. కాబట్టి మీరు (మంత్రి) చొరవ తీసుకొని వీరికి ఉద్యోగ భద్రత కల్పించేందుకు, తొలగింపులు ఆపేందుకు భారత ప్రభుత్వం, అమెరికా అధ్యక్షుడు,

వివిధ కంపెనీల అధికారులతో మీకున్న సంబంధ బాంధవ్యాలను ఉపయోగించగలరని కోరుతున్నానన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే ప్రధానం : మంత్రి నారాయణ

### - వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు - 303 మంది కార్యకర్తలకు 76 లక్షల 25 వేల రూపాయలు చెక్కులు పంపిణీ

**నెల్లూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** కార్యకర్తలకు అండగా ఉంటూ పురిటి గడ్డ రుణం తీర్చుకుంటామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరులోని గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో సిటీ నియోజకవర్గానికి సంబంధించి కార్యకర్తల సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ క్యాంపు కార్యాలయం పసుపుమయంగా మారింది. కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తానని మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. వారి సంక్షేమానికి నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఏడాదికి 10 కోట్ల సొంత నిధిని కార్యకర్తల సంక్షేమానికి కేటాయించిన ఆయన ఈ విడతలో 303మందికి ఒక్కొక్కరికి 25 వేల వంతున కుమార్తె షరణీతో కలిసి 76,25 లక్షల రూపాయల చెక్కులను కార్యకర్తలకు అందజేశారు. ఇప్పటి వరకు మూడు కోట్ల అరవై లక్షల రూపాయల చెక్కులను అందజేసినట్లు వెల్లడించారు. తనను గెలిపించిన ప్రజలకు, తనను భుజాలపై మోసే కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. చెక్కులు అందుకున్న కార్యకర్తలందరూ మంత్రి పొంగూరు నారాయణతో పాటు, షరణికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలను గుర్తుపెట్టుకుని, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక మంత్రి పొంగూరు నారాయణ అంటూ వారు కొనియాడారు. కుటుంబ సభ్యుల సహకారంతో కార్యకర్తలకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. అనంతరం మంత్రి కుమార్తె షరణి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు సాయం చేయడం మాత్రమే తన తండ్రికి తెలుసని, పేదరికంలో పుట్టాడు కాబట్టే.. నిరుపేదల కష్టాలను తెలుసుకున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తన తండ్రి తూచా తప్పకుండా నెరవేరుస్తున్నా రన్నారు. ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను సైతం నెరవేరుస్తున్నారని వెల్లడించారు. 2024 ఎన్నికల ప్రచారంలో తన తండ్రిని చాలా మంది చాలా మాటలన్నారని ఆమె గుర్తు చేశారు. మా నాన్న మాటల మనిషి కాదని, చేతల మనిషని ఇప్పుడు అందరికి అర్థం అవుతుందన్నారు. నెల్లూరు నగరాన్ని మెట్రోపాలిటిన్ సిటీ చేసే దిశగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఎన్నికల



ఫలితాలు రాకముందే కార్యకర్తల కోసం ఏడాదికి పది కోట్లు కేటాయించాలని తమ కుటుంబం నిర్ణయించిందన్నారు. ఆ నిధి నుంచి కార్యకర్తలకు విడతల వారీగా సహాయం చేస్తున్నామని అన్నారు. దేశంలో ఏ నేతా చేయని విధంగా కార్యకర్తలకు తన తండ్రి ఆర్థిక సహాయం చేస్తున్నారని అన్నారు. తోపుడు బండ్లు, సహాయనిధి చెక్కులు తీసుకొన్న వారి కళ్ళలో ఆనందం చూస్తే సంతోషంగా ఉందన్నారు. 63 మందికి తన చేతుల మీదుగా తోపుడు బండ్లు, ఇస్త్రీ బండి,

7 ట్రై సైకిళ్ల పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. చిన్న తనంలో తన తండ్రి ఎన్నో ఇబ్బందులు పడ్డాని, కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చారని అన్నారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని నాయకుడయ్యారని శరణి తెలిపారు.

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కల్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30 కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది



నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

7-12P□g7exHMNWJQE.qxd:7-12P□g7exHMNWJQE.qxd 1/1/02 7:18 AM Page 1



# హైదరాబాద్‌లో 'ఆపరేషన్ కవచ్'

## నగరంలో శుక్రవారం రాత్రి 150 చోట్ల ముమ్మరంగా సోదాలు

## నాకాబందీలో పాల్గొన్న సిపి సజ్జనార్, ఇతర పోలీసు అధికారులు



నగరంలో శుక్రవారం రాత్రి స్వయంగా వాహనాల తనిఖీలో పాల్గొన్న పోలీసు కమిషన్ సజ్జనార్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** జంట నగరాలలో శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘీక శక్తులపై నిరంతరం నిఘా వుంచేందుకు పోలీసు కమిషనర్ వి.సి సజ్జన్నార్ ఆపరేషన్ కవచ్ పేరిట శుక్రవారం రాత్రి నాకా బందీ నిర్వహించారు. నగర వ్యాప్తంగా 150 చోట్ల రాత్రి పదిన్నర గంటల నుంచి తెల్లవారుజామున ఒంటి గంట వరకు సాగిన నాకా బందిలో కమిషనర్ సజ్జన్నార్ సహా అందరు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరైన పత్రాలులేని వాహనాలను జప్తు చేయగా కొందరు అనుమానితులను అదుపు లోకి తీసుకున్నారు. కొన్నిచోట్ల గంజాయి పట్టుబడింది.

జంటనగరాల్లో చాలాకాలం తరువాత రాత్రివేళలో ఆకస్మిక తనిఖీ కార్యక్రమం (నాకాబందీ) జరిగింది. గతంలో ఈ తరహా కార్యక్రమాలను చాలా మంది కమి షనర్లు నిర్వహించారు. కొంతకాలంగా ఈ పథకం అమలవడం లేదు. కొత్త కమిషనర్ సజ్జన్నార్ దీనిని మళ్లీ ప్రారంభించారు. కొని న్న రోజులుగా రౌడీలను, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి భరతం పడుతున్న కమిషనర్ వారి ఇళ్లకు అర్థరాత్రి వేళ వెళ్లి మరీ వార్నింగ్ ఇవ్వడం తెలిసిందే. దీంతో పాటు 300 మందికి పైగా రౌడీలను తన కార్యాలయంలో కోర్టు నిర్వహించి మరీ బైండోవర్ చేయడం విదితమే. దీనికి భి న్నంగా శనివారం నాటి బ్లాక్ డేకు ఒక్కరోజు ముందు నగర వ్యాప్తంగా ఎంపిక చేసిన 150 చోట్ల ఆపరేషన్ కవచ్ పేరిట నాకా బందీ నిర్వహించారు.

పాతబస్తీతో పాటు పశ్చిమ, దక్షిణ, పశ్చిమ, తూర్పు మండలాలలోని సున్నిత, అతి సున్నిత ప్రాంతాలలో ఈ నాకా బందీ జరిగింది. ఐదు వేల మంది పోలీసు సిబ్బంది ఈ నాకా బందీలో పాల్గొనగా కొత్వాల్ సజ్జన్నార్ టోలిచౌకితో పాటు పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ సహా మరికొన్నిచోట్ల పాల్గొన్ని వాహన దారుల తనిఖీలో పాలుపంచుకున్నారు.

ఆయనతోపాటు శాంతి భద్రతల జాయింట్ సిపి తఫ్సీర్ ఇక్బాల్ ఇతర ఉన్నతాధికారులు ఆయా ప్రాంతాలలో నాకా బందీలో పాల్గొన్నారు. నాకా బందీలో శాంతి భద్రతలతో పాటు సాయుధ బలగం, టాస్క్‌ఫోర్స్, ట్రాఫిక్ విభాగాల సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల 15 వేల వాహనాలను తనిఖీ చేయగా పరైన పత్రా లు లేని 1600 వాహనాలను జప్తు చేశారు. ఎనిమిది మంది అనుమానితులను అదుపులోకి తీసుకు న్నారు. అరకిలో గంజాయిని జప్తు చేశారు. 105 పెట్టి కేసులను నమోదు చేశారు.

### ఎంట్రీలు, ఎగ్జిట్ పాయింట్లు టార్గెట్‌గా సాగిన నాకాబందీ

ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి నగర వ్యాప్తంగా సాగిన నాకా బందీ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు లక్ష్యంగా జరిగింది. ప్రవేశ ప్రాంతాలు, నిష్క్ర మణ ప్రాంతాలను ముందుగానే ఎంపిక చేసుకుని అక్కడ నాకా బందీ నిర్వహించారు.

బ్లాక్ డే వుండడంతో పాతబస్తీతో పాటు పశ్చిమ, దక్షిణ ప శ్చిమ మండలాలను ఇందుకు ఎంచుకున్నారు.

నాకా బందీని కమిషనర్ కమాండ్ కంట్రోల్‌లోని సిసి కెమెరాల కేంద్రలో పరిశీలించారు.

# హైకోర్టు న్యాయసేవల కమిటీ చైర్మన్‌గా జస్టిస్ రవినాథ్

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి** :హైకోర్టు న్యాయసేవల కమిటీ చైర్మన్‌గా న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి నియమితులయ్యారు. హైకోర్టు సిజె ఏపీ న్యాయసేవాధికార సంస్థ పాట్రన్ ఇన్ ఛీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నియమానికి సంబంధించి ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది.

# వైద్య విద్యలో విద్యార్థినులదే హవా

## ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రాధికారెడ్డి

**విజయవాడ,డిసెంబరు 6.ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య విద్య(ఎంబిబిఎస్) ప్రవేశాల్లో విద్యార్థినీలే ఎక్కువగా చేరారని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రాధికారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆమె వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు అందించిన నివేదికలో వెల్లడించారు. ఈ వివరాలను అనుసరించి ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యకళాశాలల్లో ఈ ఏడాది ఎంబిబిఎస్ ప్రవేశాల వివరాలను అనుసరించి గత రెండేళ్లతో పోల్చితే 202526 విద్యాసంవతంలో 3.66శాతం అమ్మాయిల ప్రవేశాలు పెరిగాయని తెలిపారు. 2024- 25తో పోల్చితే విద్యార్దుల ప్రవేశాలు 3.66శాతం తగ్గాయని వివరించారు. 2023-24లో 57.06శాతం, 2024-25లో 57.96శాతం, 202526లో 60.72శాతం చొప్పున విద్యార్ధినీలు ఎంబిబిఎస్‌లో చేరినట్లు వెల్లడించారు. ఈ పరిణామం పట్ల అమ్మాయిల భవిష్యత్తు విషయంలో తల్లిదండ్రుల్లో వస్తున్న మార్పుకు సంకేతమని మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల విద్య నుంచే అమ్మాయిలు నీట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు పుస్తకాలతో మమేకమవుతున్నారని తెలిపారు. అందువల్లే వారికి నీట్‌లో ఉత్తమ ర్యాంకులు వస్తున్నాయని తెలిపారు. కన్వీనర్, యాజమాన్య కోటాలోనూ బాలికల ప్రవేశాలు అధికంగా ఉండడం గమనార్హమని పేర్కొన్నారు. ఈ ఏడాది మొత్తం 6430 సీట్లలో కన్వీనర్ కోటా కింద అమ్మాయిలు 2617 సీట్లు, అబ్బాయిలు 1638 చొప్పున సీట్లు దక్కించుకున్నారని వెల్లడించారు. యాజమాన్య కోటాలో 1287 సీట్లు అమ్మాయిలు, 888 సీట్లు అబ్బాయిలు పొందారని వివరించారు.

# లోక్ అదాలత్‌లతో కోర్టులపై భారం తగ్గుతుంది: జస్టిస్ పి.శ్యామ్‌కోషి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబరు 6:** లోక్ అదాలత్‌లతో కోర్టులపై భారం తగ్గుతుందని రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటి ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి.శ్యామ్‌కోషి అన్నారు. శనివారం రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయంలో ఈ నెల 21న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌పై డిజిపి శివధర్ రెడ్డి, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), ఎక్సైజ్ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కాంపౌండబుల్, ఎక్సైజ్, ఆర్టీసి, చెక్ బౌన్స్, ఇతర కేసులతో సహా వివిధ వర్గాల కేసుల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ చోరవ చూపాలన్నారు. ఈ నెల 21వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించడానికి మరిన్ని కేసులను గుర్తించాలని ఎక్సైజ్ కమిషనర్‌ను ఆదేశించారు. త్రిపుర, జార్ఖండ్‌లలో అనుసరించిన విధానంలో బాగంగా కాంపౌండింగ్ ఫీజును తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కాగా, రాష్ట్ర కోర్టులలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కాంపౌండబుల్ కేసులను తగ్గించడంలో తమ పూర్తి మద్దతు, సహకారాన్ని అందిస్తామని డిజిపి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని అన్ని పోలీసు అధికారులకు అవసరమయిన అన్ని సూచనలను జారీ చేస్తామని డిజిపి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎల్ఎస్ఏ సభ్య కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి, అడిషనల్ డిజిపిలు మహేష్ భగవత్, చారు సిన్హా , అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎం. రాజు తదితరులు పాల్గొన్నారు.

# మే 17న జెఇఇ అడ్వాన్స్‌డ్-2026

## తేదీని ప్రకటించిన ఐఐటీ రూర్కీ

## మొదటి విడతకు 14.50 లక్షల దరఖాస్తులు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జెఈఈ) అడ్వాన్స్‌డ్-2026 పరీక్షను వచ్చే ఏడాది మే 17న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి పరీక్ష తేదిని ఐఐటీ రూర్కీ ప్రకటించింది. జెఈఈ మెయిన్ రెండు విడతల్లో అర్హత పొందిన 2.50 లక్షల మంది విద్యార్థులకు దేశవ్యాప్తంగా మే 17న జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించనున్నట్లు ఐఐటీ రూర్కీ ప్రకటించింది. పేపర్-1ను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, పేపర్-2ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించ నున్నారు. 2025లో జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను మే 18న ఐఐటీ కాన్పూర్ నిర్వహించింది. జెఈఈ అడ్వాన్స్‌డ్-2026 పరీక్షను ఐఐటీ రూర్కీ నిర్వహించనుంది. జెఈఈ మెయిన్ మొదటి విడత దరఖాస్తు గడువు నవంబర్ 27తో ముగిసింది. దేశ వ్యాప్తంగా 14.5 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి జనవరి 21 నుంచి 30 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. గత ఏడాదిలో నిర్వహించిన జెఈఈ మెయిన్ మొదటి విడత కంటే ఈ ఏడాది ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. గత ఏడాది 13.11 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. ఈ ఏడాది అదికాస్త 14.50 లక్షలకు చేరింది. ఈ ఏడాది తెలంగాణలో కొత్తగా ఆదిలాబాద్, పెద్దపల్లి, కోదాడలో పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేసినట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ప్రకటించింది. జెఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలను ఏప్రిల్‌లో నిర్వహించ నున్నారు. జెఈఈ మెయిన్ రెండు విడతల్లో అర్హత సాధించిన 2.50 లక్షల మందికి మే 17న జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించనున్నారు. పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఐఐటీ రూర్కీ ప్రకటించింది. దరఖాస్తు తేదిలతోపాటు హాల్ టికెట్ డౌన్‌లోడ్, పరీక్ష కేంద్రాల వివరాలను త్వరలో ప్రకటించనుంది.

# గ్రేటర్‌పరిధిలో హారన్ల మోతకు చెక్

## ముంబయి తరహాలో హాంక్ మోర్.. వెయిట్ మోర్ ఫార్ములా అమలు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో సిగ్నళ్ల వద్ద అదేపనిగా పెరిగిపోతున్న శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు పోలీ సు శాఖ సరికొత్త ప్రయత్నాలు చేబట్టింది. శబ్ద కాలుష్యం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుండడంతో పాటు వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతు ండంతో అదేపనిగా హారన్ మోగించే వారిపై కొరడా ఝుళిపించేందుకు ముంబాయి తరహాలో హాంక్ హారన్... వెయిట్ మోర్ అనే పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం పట్టణ ప్రాంతాలలో పగటిపూట 55 డెసిబుల్స్, రాత్రి వేళల్లో 45 డెసిబుల్స్ వరకు ధ్వని వెలువరించే వీలుంది. అంతకు మించితే కాలుష్యం కింద పరిగణిస్తారు. ఇదే సున్నిత ప్రాంతాలలో అయితే పగటిపూట 50 డెసిబుల్స్, రాత్రి వేళల్లో 40 డెసిబుల్స్‌కు మించకూడదు. కానీ గ్రేటర్ పరిధిలో చాలాచోట్ల ఇది పగటిపూట 80 డెసిబుల్స్, రాత్రి వేళల్లో 70 డెసిబుల్స్ వరకు వుంటోంది. కొన్నిసార్లు ఇది 110 డెసిబుల్స్ అంతకు మించి వుంటోంది. దీనివల్ల ఆసుపత్రులు, నివాస సముదాయాల ప్రాంతా లలో ఇది తీవ్ర ఇబ్బందికరంగా వుంటోంది. ఇదే సమయంలో కుర్రకారు మోటారు సైకిళ్లను ఇష్టానుసారంగా నడుపుతుండడం కూడా శబ్ద కాలుష్యం పెరిగేందుకు దోహదం చేస్తోంది. మరికొన్ని ఘటనల్లో యువకులు ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను తీసివేస్తూ విపరీతమైన ధ్వనితో వేగంగా వెళుతు న్నారు. ఈ సందర్భంగా శబ్ద కాలుష్యం తీవ్రతకు అంతే లేకుండా పోతోంది. పోలీసులు వచ్చేలోపు వీరంతా సందుల్లో దూరి పారిపోతున్నారు.

### ముంబయి తరహాలో హాంక్ మోర్.. వెయిట్ మోర్ పథకం అమలుకు నిర్ణయం

ఇదిలా ఉండగా ముంబాయిలో శబ్ద కాలుష్యం నివారించేందుకు అమల్లో వున్న హాంక్ మోర్.. వెయిట్ మోర్ పథకం గ్రేటర్ పరిధిలో అమలు చే యాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ముఖ్యంగా చౌరస్తాల వద్ద హాంక్ మోర్...వెయిట్ మోర్ పథకం ముంబాయిలో మంచి ఫలితాలను ఇస్తుండడ ంతో ఇక్కడ దీనిని ప్రయోగాత్మకంగా కొన్నిచోట్ల అమలు చేయాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఆ తరువాత అన్ని ప్రాంతాలలో అమలు చేయా లని యోచిస్తోంది. చౌరస్తాల వద్ద రెడ్ సిగ్నల్ పడిన సమయంలో ఇష్టానుసారం హారన్ మోగిస్తే సిగ్నల్స్‌లో వున్న ప్రత్యేక వ్యవస్థ దీనిని గమనించి రెడ్ సిగ్నల్ గడువును ఆటోమెటిక్‌గా మరికొన్ని సెకన్ల పాటు పెంచుతుంది. హారన్ మోగించడం ఆగిన తరువాతే సిగ్నల్ మామూలు స్థితికి చేరుకుం టుంది. ముంబాయిలో 2020 నుంచి అమల్లో వున్న ఈ పథకం మంచి ఫలితాలను ఇస్తోంది. ఇందుకోసం అక్కడి పోలీసులు ప్రత్యేక సౌండ్ సెనా స్ర్‌లను ఏర్పాటు చేశారు. ఈ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తరువాత ముంబాయిలో చౌరస్తాలతో పాటు ఇతరచోట్ల అనసవ రంగా హారన్లు మో గించడం 70 శాతం తగ్గినట్లు పోలీసుల పరిశీలనలో వెల్లడయ్యింది.

# గ్లోబల్ సమ్మిట్‌కు హర్యానా సిఎం నాయబ్‌సింగ్ సైనీ

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో.. హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ కూడా హాజరుకానున్నారని ఎస్‌సి, ఎస్‌టి, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పంజాబ్ ఆర్థిక శాఖ మంత్రి హర్పాల్ సింగ్ కూడా హాజరవుతున్నట్టు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025" కు ఆహ్వానాల కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం హర్యానా, పంజాబ్ రాష్ట్రాలను సందర్శించారు. సమ్మిట్ ప్రాముఖ్యత, తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి పథం, పెట్టుబడుల అవకాశాలు, రాష్ట్రాల మధ్య సహకార వేదిక వంటి కీలక అంశాలపై ఇరురాష్ట్రాల నాయకులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీని మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న సమ్మిట్‌కు రావాల్సిందిగా ఆహ్వాన పత్రాన్ని అందించారు. రాష్ట్ర పెట్టుబడుల వాతావరణం, టిస్- ఐపాస్ ద్వారా లభిస్తున్న వేగవంతమైన అనుమతులు, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తున్న విధానం, ఐటీ-ఫార్మా-ఎలక్ట్రానిక్స్ రంగాల్లో తెలంగాణ సాధిస్తున్న పురోగతిపై ఆయన హర్యానా సీఎం సైనీకి వివరించారు. తెలంగాణ అభివృద్ధి వేగం, పెట్టుబడులను ఆకర్షించే దూరదృష్టి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కొత్త అవకాశాలను హర్యానా సీఎం ప్రశంసించారు. దేశంలోని రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని కూడా ఇరువురు నాయకులు చర్చించుకున్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ విదేశీ పర్యటనలో ఉండటంతో ఆ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హర్పాల్ సింగ్‌ని కలిసి సమ్మిట్‌కు రావాల్సిందిగా ఆహ్వానం అందించారు. పంజాబ్-తెలంగాణ రాష్ట్రాల మధ్య వ్యవసాయ ప్రాసెసింగ్, అగ్రిటెక్, ఎంఎస్‌ఎంఈ, స్టార్టప్ సహకారాలు, పర్యాటక- సాంస్కృతిక మార్పిడి, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో భాగస్వామ్యం కల్పించే అవకాశాలపై విస్తృతంగా చర్చించినట్టు మంత్రి తెలిపారు. పంజాబ్ తరఫున తెలంగాణతో కలిసి పనిచేయాలనే ఆసక్తి వ్యక్తం చేసినట్టు మంత్రి తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047 దార్శనిక పత్రాన్ని ఈ సమ్మిట్‌లో ఆవిష్కరించనున్న విషయం తెలిసిందే.

# ఐదేళ్లలో 100మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి

## 2047 నాటికి 15 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్

## గ్లోబల్ సింగరేణి లిమిటెడ్‌గా ఏర్పాటు

## సింగరేణి విజన్ డాక్యుమెంట్ విడుదల

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** వచ్చే ఐదేళ్ల నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో సింగరేణి ఉంది. అలాగే మొత్తం 5,850 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్తు, 2047 నాటికి 15 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్తు, 25 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విజన్ 2047 కు అనుబంధంగా సింగరేణి కూడా తన విజన్ 2030-2047 డాక్యుమెంట్‌ను ప్రకటించింది. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సంస్థ సిఎండి ఎన్. బలరామ్ విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. సింగరేణి సంస్థ భవిష్యత్తుతోపాటు రాష్ట్ర, దేశ అవస రాలకు అనుగుణంగా కంపెనీని బొగ్గు, తదితర రంగాల్లోకి పెద్దఎత్తున విస్తరింపజేయాలని ప్రణాళికలు రూపొం దించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా వివిధ రకాల పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి భారీ ఎత్తున ప్రణాళికలు తయారు చేశామని, దేశవిదేశాల్లో కీలక ఖనిజ రంగంలో ప్రవేశించడానికి సింగరేణికి అనుబంధం గా గ్లోబల్ సింగరేణి లిమిటెడ్ ను ఏర్పాటు చేయ నున్నట్లు ప్రకటించారు, విజన్ డాక్యుమెంట్ లోని స్వల్ప, మధ్యకాలిక ప్రణాళికలో సింగరేణి 100 మిలి యన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం కోసం ప్రస్తుత లీజు ప్రాంతంలోనే కాక, వెలుపల ఉన్న కొత్త బ్లాకులను, వివిధ రాష్ట్రాలలోని కొత్త బ్లాకులను కూడా చేపట్టాలని నిర్ణయించింది. అలాగే ప్రస్తుత 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు ఉత్పాదనను 4,400 మెగావాట్లకు పెంచనుంది. ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్న సింగరేణి 2030 నాటికి 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు రాజస్థాన్ లో త్వరలో 1,500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతుంది. అంతేకాకుండా రాష్ట్రంలో 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నది. ఎత్తైన ఓపెన్ కాస్ట్ డంపుల పైన 100 మెగావాట్ల పవన విద్యుత్తు ఉత్పత్తి కోసం ప్లాంట్లను ఏర్పాటు చేయబోతోంది. 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి లక్ష్యంగా తొలి దశలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వద్ద 250 మెగావాట్ల ప్లాంటును ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పగిడేరు వద్ద 200 మెగావాట్ల జియో థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇది కాక ఎఫ్.డి.ఆర్.ఈ హైబ్రిడ్ ఆర్టీసి విభాగాలలో కలిపి మరో 1,500 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయాలని, 700 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టంలను వివిధ సోలార్ ప్లాంట్ల వద్ద ఏర్పాటు చేయా లని కూడా ప్రణాళికలు రూపొందించింది. దీనితో మొత్తం మీద 2029 30 నాటికి సింగరేణి 5.85 గిగా వాట్ల (5,850 మెగావాట్ల) పునరుత్పాదక విద్యుత్తును ఉత్పత్తి చేయాలని విజన్ డాక్యుమెంట్ లో స్పష్టం చేసింది. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు, థర్మల్ విద్యుత్, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ రంగాలలోనే కాకుండా రాగి, బంగారం అన్వేషణలో ముందుకు పోనున్నట్లు చెప్పారు. మహిళా ఉద్యోగుల సేవలను ఓపెన్‌కాస్ట్, భూగర్భ గనుల్లోని కీలక విభాగాల్లో వినియోగించడం వం టి చర్యలను విజన్ డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు.

# గుమ్మడి నర్సయ్య పై బయోపిక్ ప్రారంభం

## ఆదర్శప్రాయుడైన ఎమ్మెల్యేపై చిత్రం

## సాహసోపేత నిర్ణయం : మంత్రి కోమటిరెడ్డి

## వ్యవస్థలో మార్పునకు ఇలాంటి సినిమాలు రావాలి: హీరో శివరాజ్‌కుమార్, ఎమ్మెల్సీ కవిత



**కొత్తగూడెం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** నిస్వార్థ సేవకు నిలువెత్తు నిర్దర్శంగా నిలి చిన మహోన్నత వ్యక్తి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి... తన స్వలాభం కాకుండా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా నడుంబిగించి.. ఎలాంటి సుఖ వైభోగా లకు లొంగకుండా సాధారణ జీవితాన్ని గడిపి అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచిన మాజీఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.. జీవిత చరిత్రను అందరికీ తెలిసేలా చిత్రాన్ని రూపొందించడం సాహసోపేతమైన నిర్ణయం. ఈ మహో న్నతమైన ఘట్టాన్ని ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభించడం పాల్వంచకే కొత్త వైభవాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదగా తొలి షూటింగ్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవం గా జరిగింది. భద్రాద్రి త్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పెద్దమ్మగుడిలో ముందుగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం హెచ్‌కన్వెన్షన్హాల్లో తొలిషూటింగ్న రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమా ఫోటోగ్రాఫి శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సినీ నిర్మాణ నల్లా సురేష్ రెడ్డి సతీమణి నల్లా పవల్లిక, నందిని మల్లు, కన్నడ సూపర్ స్టార్ హీరో శివరాజ్కుమార్, సతీమణి గీత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పాల్గొని ప్రారంభించారు. తొలి సన్ని వేశాన్ని కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ సతీమణి గీత, సినీ నిర్మాత సురేష్‌రెడ్డి సతీమణి ప్రవల్లిక క్లాప్ కొట్టగా, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. చిత్ర కథానాయకుడు కన్నడస్టార్ శివరాజ్‌కుమార్, గుమ్మడి నరసయ్య చేతుల మీదగా అంబేద్కర్‌కు పూలమాల వేశారు. అనంతరం పట్టణ ప్రజల మధ్యలో భారీ ర్యాలీతో పెద్దమ్మతల్లి గుడికి చేరారు. నల్ల సురేష్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. మంత్రి మాట్లా డుతూ... ఐదుసార్లు ఎమ్మె ల్యేగా గెలిచినా సాధారణ జీవితం గడుపుతున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవితం ఆధారంగా సినిమా ప్రారంభం అభినందనీయమని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలో ఘనంగా ప్రారంభోత్సవం చేయ డం సంతోషంగా ఉందని చెప్పారు. గుమ్మడి నర్సయ్య 'ప్రజల మనిషి', 'పేదవారి దేవుడు'గా అభివర్ణించారు. ఎమ్మెల్యే జీతం, ఆస్తులను దానం చేయ డం, సైకిల్‌ను వాహనంగా ఉపయోగించడం వంటి నర్సయ్య నిరాడంబరతను కోమటిరెడ్డి ప్రస్తావించారు. ప్రతి ఎమ్మెల్యే, సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి వరకు నర్సయ్య జీవిత చరిత్రను చూడాలని మంత్రి కోరారు. ఈ సినిమా ద్వారా ప్రజా ప్రతినిధులలో మార్పు వచ్చి, అవినీతి తగ్గుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమాకు సబ్సిడీ ఇప్పించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లా డుతూ.. అవినీతిరహిత, మానవత విలువలను కాపాడుతూ ప్రజలకు ఎలా సేవలు చేయాలో ఎప్పుడు మాట్లాడినా సరే.. మనం గుమ్మడి నర్స య్యనే ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సినిమాలో గుమ్మడి నరసయ్య పాత్రకు హీరో శివరాజ్‌కుమార్ ప్రాణం పోశారని అన్నారు.

# రవిని ఏడు రోజుల కస్టడీకి ఇవ్వండి

## కోర్టులో పోలీసుల పిటిషన్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** పైరసీ కేటుగాడు ఐ బొమ్మ రవి వ్యవహారంలో ట్విస్ట్ నెలకొంది. రవిని మూడు కేసుల్లో మూడు రోజుల పాటు కస్టడీ విచారణకు కోర్టు అనుమతించడం తెలిసిందే. కోర్టు అనుమతితో శనివారం నుంచి మూడు రోజుల పాటు రవిని పోలీసులు కస్టడీలోకి తీసుకోవాల్సి వుంది. అయితే పోలీసులు అనూహ్యంగా రవిని కస్టడీలోకి తీసుకోకుండా అతన్ని వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని శనివారం మధ్యాహ్నా ం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రవి చేసిన నేరం చిన్నది కాదని, దేశ వ్యాప్తగా అనేక భాషల సినిమాలను పైరసీ చేసి తన వెబ్‌సైట్ల లో ఉచితంగా ప్రదర్శించాడని. ఇందుకుగానూ అతనిపై ఐదు కేసులు నమోదయ్యాయని, ఒక్క కేసులోనే ఇప్పటి వరకు విచారించామని, మిగతా నాలుగు కేసుల్లో విచారించాల్సి వుందన్నారు.

# హన్మకొండ అడిషనల్ కలెక్టర్ ఇంట్లో నోట్ల కట్టలు

**హన్మకొండ బ్యూరో, డిసెంబరు 6:** హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. నిన్న రూ.60 వేలు లంచం తీసుకుం టూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే. కాగా, శని వారం ఉదయం నుంచి హనుమకొండలోని వెం కట్ రెడ్డి నివాసంలో సోదాలు జరిపి రూ.30 లక్షల నగదు, పెద్ద ఎత్తున ల్యాండ్ డాక్యు మెంట్లు, లాకర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మరో వైపు వెంకట్ రెడ్డి బాధితులు ఏకంగా హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయం ముందే టపాసులు పేల్చి సంబరాలు జరుపు కున్నారు. వెంకటరెడ్డి బాధితులు మా పాపం పండింది అని వాపోతున్నారు. అదే సమయంలో ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో సీఐలు శనివారం,తనిఖీలు నిర్వహించారు. నగదు భారీ మొత్తం అయన ఇంట్ల దొరకడం అయన లంచ గొండి తనానికి నిదర్శనం అయ్యింది అని నగర వాసులు అనుకుంటున్నారు.

07-12pg10exBWKL.qxdo/p:07-12pg10exBWKL.qxd 1/1/02 7:54 AM Page 1



ఆట



# బెడిసికొట్టిన ఆసీస్ వ్యూహం

## డబ్ల్యుటిసి పాయింట్స్‌లో కోత

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా వ్యూహం బెడిసి కొట్టింది. బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఈ పింక్ బాల్ డే/నైట్ మ్యాచ్‌లో స్పిన్నర్ లేకుండా బరిలోకి దిగిన ఆసీస్ భారీ మూల్యం చెల్లించుకుంది. స్పిన్నర్ నాథన్ లయన్‌పై వేటు వేసిన ఆసీస్ ఐదుగురు పేసర్లతో బరిలోకి దిగింది. స్పిన్నర్ లేకపోవడంతో ఆసీస్ నిర్ణీత సమయంలో బౌలింగ్ పూర్తి చేయలేకపోయింది. స్లో ఓవర్‌రేట్‌కు కారణ మైంది. తొలి ఇన్నింగ్స్‌లో నిర్ణీత సమయం కంటే 8 ఓవర్లు తక్కువగా వేసింది. స్లో ఓవర్ రేట్‌కు కారణమైన ఆసీస్‌పై ఐసీసీ చర్యలు తీసుకోనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్స్‌లో కోత పడనుంది. ఓవర్‌కు ఒక పాయింట్ చొప్పున కోత విధించనున్నారు. ఈ లెక్కన ఆసీస్ డబ్ల్యూటీసీ పాయింట్స్‌లో 8 పాయింట్ల కోతకు గురవ్వనున్నాయి. ఆసీస్ ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో కూడా కోత పడనుంది. రెండో ఇన్నింగ్స్‌లో కూడా స్లో ఓవర్ రేట్ కారణమైతే మరికొన్ని పాయింట్లకు కోతకు గురవుతాయి. ఈ జరిమానా ఆసీస్ ఫైనల్ చేరే అవకాశాలను సంక్లిష్టం చేయనుంది. స్పిన్నర్ లేకపోవడంతోనే ఆసీస్ నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఐదుగురు పేసర్లు బౌలింగ్ చేయడంతో ఆలస్యమైంది. అంతేకాకుండా ఇంగ్లండ్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయగలిగింది. తొలి ఇన్నింగ్స్‌లో 334 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(206 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 138 నాటౌట్) అజేయ శతకంతో రాణించాడు. జాక్ క్రాలీ(76) హాఫ్ సెంచరీతో సత్తాచాటాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/75) ఆరు వికెట్లు తీయగా, మిచెల్ నెజర్, స్కాట్ బోలాండ్, బ్రెండన్ డగ్గెట్ తలో వికెట్ తీసారు. స్పిన్నర్ లేకుండా బరిలోకి దిగడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2011 తర్వాత నాథన్ లయన్ సొంతగడ్డపై టెస్ట్ మ్యాచ్ ఆడకపోవడం ఇది రెండోసారి మాత్రమే. మ్యాచ్ ప్రారంభానికి గంట ముందే అతనికి ఈ విషయం తెలిసిందని, టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయంపై చాలా కోపంగా ఉన్నాడని వార్తలు వస్తున్నాయి.

# ఆస్ట్రేలియా భారీ స్కోర్

## ఇంగ్లండ్‌పై 177 పరుగుల ఆధిక్యం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఆస్ట్రేలియా భారీ స్కోర్ సాధించింది. ఇంగ్లండ్‌ను 334 పరుగులకు పరిమితం చేసిన ఆస్ట్రేలియా ఆ తర్వాత బ్యాటింగ్‌లో సత్తా చాటి 511 పరుగులు సాధించింది. తద్వారా 177 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. బ్రిస్బేన్ వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో బంతితో రాణించిన స్టార్క్ (141 బంతుల్లో 77, 13 ఫోర్లు) ఆసిస్‌కు భారీ స్కోర్ అందించాడు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో స్టార్క్ స్కోరే అత్యధికం. మరో నలుగురు కూడా అర్ధ సెంచరీలు చేశారు. జేక్ వెదరాల్డ్ 72, లబూషేన్ 65, స్టీవ్ స్మిత్ 61, అలెక్స్ క్యారీ 63 పరుగులు చేశారు. ట్రవిస్ హెడ్



(33), గ్రీన్ (45) కూడా ఫర్వాలేదనిపించారు. మిగిలిన బ్యాటర్లలో ఇంగ్లీస్ 23, నెసర్ 16, బోలాండ్ 21 (నాటౌట్), డాగెట్ 13 పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 4 వికెట్లతో సత్తా చాటగా, స్టోక్స్ 3, ఆర్చర్, అట్కిన్సన్, జాక్స్ తలో వికెట్ తీశారు. అంతకు ముందు ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో జో రూట్ (138) అద్భుతమైన సెంచరీతో చెలరేగగా, జాక్ క్రాలీ (76), ఆర్చర్ (38) రాణించారు. మిచెల్ స్టార్క్ 6 వికెట్లతో సత్తా చాటాడు. కాగా ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లోని తొలి టెస్టులో ఇంగ్లండ్‌ను ఆస్ట్రేలియా చిత్తు చేసింది.



## ఇండియన్ స్క్వాష్ టూర్‌లో అనాహత్, వెలవన్‌లకు టైటిల్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ స్క్వాష్ టూర్ 4లో అనాహత్ సింగ్, వెలవన్ సెంథిల్ కుమార్ టైటిల్స్ సాధించారు. అనహత్ వరుసగా రెండో టోర్నమెంట్‌లో ఫైనల్‌లో అనుభవజ్ఞురాలు జోష్నా చిన్నప్పను ఓడించింది. మహిళల సింగిల్స్‌లో, అనాహత్ జోష్నతో జరిగిన మరో ఐదు గేమ్‌ల పోటీని ఎదుర్కొంది, అక్కడ ఆమె జోష్నను 11-8, 11-13, 11-13, 11-6, 11-8తో వెనుకబడి ఓడించింది. కెనడియన్ ఓపెన్ సెమీఫైనల్స్, డాలీ కాలేజ్ ఇండియన్ ఓపెన్‌లో టైటిల్ విజయం తర్వాత పిఎస్ఎ టూర్‌లో అనాహత్ వరుసగా మూడో టాప్4 ముగింపును సాధించింది. అదే సమయంలో, వేలవన్ ఈజిప్టుకు చెందిన ఆడమ్ హవాల్‌ను ఓడించి 2025లో తన తొలి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. టాప్ సీడ్ వేలవన్ టోర్నమెంట్ మొత్తంలో కేవలం 2 ఆటలను మాత్రమే కోల్పోయి విజయాన్ని నమోదు చేశాడు, అతని 10వ పిఎస్ఎ ఛాలెంజర్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. మరోవైపు, రెండో సీడ్ వీర్ చోత్రానీ నిరాశపరిచే క్వార్టర్ ఫైనల్లో నిష్క్రమించాడు. ఫైనలిస్ట్ హవాల్ చేతిలో వరుస గేమ్ మ్యాచ్‌లో ఓడిపోయాడు.

## మహిళల ప్రపంచ కప్:

# భారత్ విజయం

## 4-0తో ఐర్లాండ్ ఓటమి

**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల ప్రపంచ కప్‌లో తమ చివరి పూల్ సి మ్యాచ్‌లో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు ఐర్లాండ్‌పై 4-0 తేడాతో ఆధిపత్యం చెలాయించింది. పూర్ణిమ యాదవ్ (42వ నిముషం, 58), కనికా సివాచ్ (12), సాక్షి రాణా (57) భారత్ తరపున గోల్స్ చేశారు. శాంటియాగోలో జరిగిన తొలి క్వార్టర్‌లో భారత్ అద్భుతమైన ఆరంభం చేసింది. మ్యాచ్ మొదటి 12 సెకన్లలోనే పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. పదవ నిమిషంలో వారి రెండవ పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. అయితే సాక్షి రాణా కనికా సివాచ్ (12)కి సరైన పాస్ ఇచ్చింది. 17వ, 23వ నిమిషాల్లో వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుని భారత్ ఆధిపత్య ఫామ్‌ను పెంచుకుంది. కానీ ఐర్లాండ్ గోల్ కీపర్ లూసీ మెక్‌గోల్డ్రిక్ తన గోల్‌ను కాపాడుకోవడానికి రెండు బలమైన సేవ్‌లు చేసింది. ఐర్లాండ్ గోల్ కోసం మొదటి ప్రయత్నం మ్యాచ్ 24వ నిమిషంలో జరిగింది. దాన్ని భారత గోల్ కీపర్ ఎదుర్కొంది. మొదటి అర్ధభాగాన్ని ఒక గోల్ ఆధిక్యంతో ముగించారు. మూడవ క్వార్టర్‌లో భారత్ ఐరిష్‌ను నియంత్రించడం కొనసాగించింది. 42వ నిమిషంలో, భారత్ మరో పెనాల్టీ కార్నర్ ను గెలుచుకుంది, ఈసారి సాక్షి శుక్లా పూర్ణిమ యాదవ్ (42) కు బలమైన



పాస్ ఇచ్చి బంతిని నెట్ లోకి మళ్లించి భారత్ ఆధిక్యాన్ని పెంచింది. నాల్గవ క్వార్టర్‌లో ఐర్లాండ్ తిరిగి పోరాడింది. ఈభా కుర్రాన్ గోల్ సాధించి షాట్ తీసినా నందిని బ్లాక్ చేయడం ద్వారా నిలువరింప చేసింది. 57వ మరియు 58వ నిమిషాల్లో, భారత్ వరుసగా గోల్స్ చేసి తమ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది. సఖి రాణా (57), పూర్ణిమ యాదవ్ (58) మ్యాచ్‌లో రెండవ గోల్స్ చేశారు.

## టైక్వాండో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అంకిత్, నితేష్‌కు కాంస్య, రజతం





**న్యూఢిల్లీ:** భారత్ తొలిసారిగా టైక్వాండోలో రెండు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకాలను గెలుచుకుంది. అండర్ 21 టైక్వాండో వరల్డ్ ఛాంపియన్‌షిప్‌ల ప్రారంభ ఎడిషన్‌లో నితేష్ సింగ్, అంకిత్ మెర్ వరుసగా కాంస్య, రజత పతకాలను గెలుచుకున్నారు. నితేష్ తన వెయిట్ కేటగిరీలో పోలాండ్‌కు చెందిన అథ్లెట్‌ను ఓడించి సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించడం ద్వారా ప్రపంచ పోటీలో పతకం సాధించిన తొలి భారతీయుడిగా ఘనత సాధించాడు. బల్గేరియా చేతిలో సెమీఫైనల్‌లో ఓడిపోయినప్పటికీ, కాంస్య పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. అయితే, 54 కిలోల విభాగంలో రజత పతకం సాధించే క్రమంలో దక్షిణ కొరియాకు చెందిన ప్రస్తుత సీనియర్ ప్రపంచ ఛాంపియన్ సియోయున్ సును ఓడించి అంకిత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాడు. 16వ రౌండ్‌లో సియోతో జరిగిన మ్యాచ్‌లో, అంకిత్ దక్షిణ కొరియాపై త్వరగా విజయం సాధించి ప్రపంచం తన ప్రతిభను గుర్తించేలా చేశాడు. సెమీఫైనల్లో సీనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ క్వార్టర్‌ఫైనలిస్ట్ బల్గేరియాకు చెందిన హ్రిస్టియన్ జార్జివ్‌ను ఓడించి బంగారు పతక పోరులోకి అడుగుపెట్టాడు. ఫైనల్లో అంకిత్ 02 తేడాతో ఈజిప్టుకు చెందిన మోటాజ్ బెల్లా అసెం చేతిలో ఓడిపోయాడు.

# వాణిజ్యం



## 10 నుంచి ఇండోయుఎస్ వాణిజ్య చర్చలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం త్వరలో కార్యరూపం దాల్చే అవకాశం ఉందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సైతం శనివారం వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు ఈనెల 10న ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు సాగే ఈ చర్చల్లో మొదటి విడత ఒప్పందంపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఢిల్లీలో జరగబోయే ఈ చర్చలకు అమెరికా తరఫున హాజరవుతున్న బృందంలో డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్ రిక్ స్విజ్జర్ పాల్గొంటున్నారు. భారత్ ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన తర్వాత వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరగడం ఇది రెండోసారి. చివరిసారి అమెరికా ప్రతినిధులు సెప్టెంబరు 16న భారత్‌కు వచ్చారు. ఆ తర్వాత సెప్టెంబర్ 22న వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ బృందం చర్చల కోసం అమెరికాకు వెళ్లింది. అమెరికాతో తొలి దశ వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఇటీవల తెలిపారు. భారత ఎగుమతిదారులకు లబ్ధి చేకూరేలా సుంకాలను ప్రస్తావిస్తామని ఆయన వెల్లడించారు. టారిఫ్‌ల సమస్యను పరిష్కరించేందుకు ఒకసారి, పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందం దిశగా మరో విడత చర్చలు ఉంటాయని తెలిపారు. 2025 డిసెంబర్ నాటికి వాణిజ్య చర్చలు పూర్తి చేయాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.



## రూపాయి పతనం ఆర్థికవ్యవస్థకు ప్రతికూలం కానేకాదు..

### -కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిన విషయం తెలిసిందే. డాలర్ తో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 89.95 గా ఉంది. రెండు రోజుల క్రితం ఈ విలువ 90 కి చేరింది. సమీప భవిష్యత్తులో ఈ మారకం విలువ రూ.91కి చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా స్పందించారు. రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదని చెప్పారు. ఆంగ్లపత్రిక లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ రూపాయి పతనం వల్ల భారత దేశంలోని ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనని మంత్రి అభిప్రాయపడ్డారు. భారత రూపాయి మారకం విలువ ఇటీవల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఈ డిసెంబర్ 3న రూపాయి రూ. 90.43 వద్ద కనిష్ట స్థాయిని తాకింది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి, ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది మరియు విదేశాలలో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ ప్రయాణికుల బడ్జెట్‌లపై ప్రభావం చూపుతుంది. అయితే, బలహీనమైన రూపాయి భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. ఎందుకంటే వారి ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో చౌకగా మారతాయి.

## సోషల్‌మీడియా 'ఎక్స్'కు ఇయు భారీ జరిమానా!

**బ్రస్సెల్స్, డిసెంబరు 6:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అధీనంలోని సోషల్‌మీడియా సంస్థ 'ఎక్స్'కు యూరోపియన్ యూనియన్ షాక్ ఇచ్చింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌పై 120 మిలియన్ యూరోల జరిమానా విధించింది. డిజిటల్ సర్వీసెస్ చట్టం నియమాలను ఉల్లంఘించిందని విచారణలో



తేలడంతో జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. 27 దేశాల యూరోపియన్ యూనియన్‌లో డిజిటల్ సర్వీసెస్ చట్టం కింద ఒక ప్లాట్‌ఫామ్‌పై నిబంధనలు పాటించడం లేదంటూ చర్యలు తీసుకోవడం ఇదే మొదటిసారి. డీఎస్ఏ సోషల్ మీడియా కంపెనీలను యూజర్ల సెక్యూరిటీని నిర్ధారించాలని.. తప్పుడు సమాచారం, చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను ప్లాట్‌ఫామ్ నుంచి తొలగించాలని నిబంధనలు చెబుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే గణనీయమైన జరిమానాలు విధిస్తారు. గతంలో ఎక్స్ బ్లూ టిక్‌ను రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, వెరిఫైడ్ అకౌంట్స్‌కు మాత్రమే ఇచ్చింది. కానీ, ప్రస్తుతం ఎనిమిది డాలర్లు చెల్లించి ఎవరైనా ఈ బ్యాడ్స్‌ను ఇస్తుందని ఆరోపిస్తున్నది. ఈ వ్యవస్థ ఫేక్ అకౌంట్స్‌ను గుర్తించడం కష్టతరం చేస్తుందని కమిషన్ తెలిపింది. డేటాబేస్ తగినంత సమాచారాన్ని అందించడం లేదని ఈయూ వాదిస్తోంది. సాంకేతిక అడ్డంకులు పరిశోధకులు డేటాను యాక్సెస్ చేయకుండా చేస్తున్నాయని.. నకిలీ ప్రకటనలు, తప్పుడు సమాచార ప్రచారాలను గుర్తించడం కష్టతరం చేస్తుందని ఈయూ చెబుతున్నది. దాంతో డేటాను యాక్సెస్ చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కమిషన్ పేర్కొంది. ఈయూ వైస్ ప్రెసిడెంట్ హెన్నా విర్కున్నెన్ మాట్లాడుతూ బ్లూ టిక్‌లతో వినియోగదారులను తప్పుదారి పట్టించడం, ప్రకటన సమాచారాన్ని దాచడం, రీసెర్చర్స్‌ను అడ్డుకోవడం యూనియన్‌లో ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది.



## కస్టమ్స్ సుంకాల హేతుబద్ధీకరణ ఎన్డీయే కొత్త అజెండా

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** జీఎస్టీతో పరోక్షపన్నుల వ్యవస్థను ప్రక్షాళన చేసి హేతుబద్ధీకరించిన ఎన్డీయే సర్కారు ఇపుడు మరో అతిపెద్ద సరళీకరణను చేపడుతోంది. కస్టమ్స్‌ను మరింతగా సరళీకరించడమే ప్రధాన అజెండాగా ముందుకు వస్తోంది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ఆదాయపు పన్నురేట్ల రూపంలోఒ ఐరట, జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ నిర్ణయాలతో కొంత ఊరటనిచ్చింది. ఈసారి కస్టమ్స్ రూపంలో కీలక మార్పులు చేపట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కస్టమ్స్ నిబంధనలు పాటించడం కష్టంకాదని ప్రజలు భావించేలా సరళీకరణచేయాల్సి ఉందన్నారు. మరింత పారదర్శకంగా వీటిని చేస్తామని ఆమె వివరించారు. కస్టమ్స్‌లో ప్రతిపాదిత సంస్కరణలు సమగ్రంగా ఉంటాయని, కస్టమ్స్ సుంకాల రేట్ల హేతుబద్ధీకరణ కూడా ఉంటుందన్నారు. వచ్చే ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ఈ అంశం ప్రతిపాదించవచ్చన్నారు. కస్టమ్స్ సుంకాలను రెండేళ్లుగా తగ్గిస్తూ వచ్చామని ఇంకా కొన్నిరేట్లు పైపైకి ఉన్నాయన్నారు. వాటిని తగ్గించాలని అదే తమ కొత్త లక్ష్యమన్నారు. బడ్జెట్‌లో ఏడు కస్టమ్స్ సుంకం రేట్లను ప్రభుత్వం హేతుబద్ధకరించింది. సుంకాల సంఖ్యను 15నుంచి 8కి తగ్గించింది. ప్రస్తుత ఏడాదిలో ఏడుశాతానికిపైగానే జిడిపి వృద్ధిరేటు ఉందన్న అంచనాలను వ్యక్తంచేసిన ఆర్థికమంత్రి కస్టమ్స్ హేతుబద్ధీకరణ, సరళీకరణ చేపడతామని వెల్లడించారు.

## బ్యాంకుల్లో కస్టమర్లందరికీ సమానసేవలు

### ఏప్రిల్ 1నుంచి ఆర్బీఐ కొత్త మార్గదర్శకాలు

**ముంబయి, డిసెంబరు 6:** బ్యాంకుల్లో ఖాతాలున్న కస్టమర్లు అందరికీ సమాన తరహా సేవలందించే విధంగా ఆర్బీఐ మార్గదర్శకాలు సిద్ధంచేసింది. బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్ (బిఎస్‌బిడి)కి సంబంధించి కొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఈ రూల్స్ ప్రకారం బేసిక్ సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉన్న ఖాతాదారులకు నెలలో అన్‌లిమిడెట్ డిపాజిట్స్, ఉచిత ఏటీఎం లేదా డేబిట్ కార్డ్ వినియోగానికి అవకాశం కల్పించాలి. ఫ్రీ ఏటీఎం కార్డు జారీ, చెక్ బుక్ (ఏడాదికి 25 లీఫ్స్) ఉండేలా చూసుకోవాలి. అలాగే ఈ ఖాతాలకు సైతం ఎలాంటి అంతరాయం లేకుండా ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలు అందించాల్సి ఉంటుంది. బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్లకు



సంబంధించిన కొత్త రూల్స్ వచ్చే ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. బీఎస్‌బీడీ ఖాతాల్లో క్యాష్ డిపాజిట్ ఛార్జీలు విధించకూడదు. యూపీఐ, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ ట్రాన్సాక్షన్లపై ఛార్జీలు ఉండవు. ఇకపై ఆదాయం ఆధారంగా ఎంపిక ఉండదు. బ్యాంకులు ఆదాయం, ప్రొఫైల్ ఆధారంగా సేవింగ్స్ ఖాతా ఇచ్చేందుకు నిరాకరించకూడదు. సాధారణ సేవింగ్స్ అకౌంట్ల మాదిరిగానే పూర్తి బ్యాంకింగ్ సర్వీసులు అందించాల్సిందే. కేవైసీ, ఏఎంఎల్, రిస్క్ నిబంధనలు అందరికీ సమానంగా ఉండాలి. అన్ని బ్యాంకుల్లో ఒక వ్యక్తికి ఒకే బీఎస్‌బీడీ అకౌంట్ ఉండాలి. ఒక వ్యక్తి రెగ్యులర్ సేవింగ్స్ అకౌంట్, బీఎస్‌బీడీ అకౌంట్ తీసుకోవడానికి లేదు. నిబంధనలు అమలు చేసేందుకు బ్యాంకులు కస్టమర్ల అనుమతి తీసుకోవాలి. ప్రతి నెలా 7, 14, 21 సహా నెలాఖరున అంటే వారానికోసారి కచ్చితంగా ఖాతాదారుల లావాదేవీల వివరాలను క్రెడిట్ బ్యూరోలకు అందించాలి.

## ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎఎంసి ఐపిఒ

# రూ.10 వేల కోట్ల సమీకరణ లక్ష్యం

**ముంబయి, డిసెంబరు 6:** ఐసిఐసిఐబ్యాంకు అనుబంధ సంస్థ ప్రుడెన్షియల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఎఎంసి తొలి ఐపిఒకు వస్తోంది. ఈనెల 12న ప్రారంభించి 16న ముగిస్తోంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 11న కొనుగోలు గవాక్షం తెరుస్తుంది. ఐపిఒలో భాగంగా ధరలు రూ.2061నుంచి రూ.2165గా నిర్ణయించారు. మార్కెట్ అంచనాలప్రకారం సుమారు రూ.10వేల కోట్లను కంపెనీ ఈ ఇష్యూద్వారా సమీకరిస్తోంది. రూ.1 లక్షకోట్ల మార్కెట్ విలువలతో ఐపిఒకు వస్తోంది. ఈనెల 19న కంపెనీ షేర్లు స్టాక్ ఎక్ఛేంజిల్లో లిస్ట్ కానున్నాయి. పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఆఫర్‌ఫర్‌సేల్ ద్వారా జరుగుతుంది. ప్రమోటర్ అయినయుకెకు చెందిన ప్రుడెన్షియల్ కార్పొరేషన్ హోల్డింగ్స్ 4.89 కోట్ల ఈక్విటీ షేర్లను ఐపిఒలోభాగంగా విక్రయిస్తుంది. తాజా షేర్లు జారీచేయక పోవడంవల్ల కంపెనీకి ఎలాంటి రాబడి ఉండదు. అసెట్‌మేనేజ్‌మెంట్ కంపెనీలో




ఐసిఐసిఐబ్యాంక్‌కు 51శాతం వాటా ఉంది. మిగిలిన 49 శాతం తన జాయింట్ వెంచర్ భాగస్వామి అయిన ప్రుడెన్షియల్ కార్పొరేషన్ హోల్డింగ్స్‌వద్ద ఉంది. ఎఎంసిలో ప్రుడెన్షియల్‌కార్పొరేషన్ తన వాటాలను తగ్గించుకోబోతోందని మెజార్టీ వాటాను దక్కించుకోనున్నట్లు ఐసిఐసిఐ ఈ ఏడాది ప్రకటించిందికూడా. హెచ్‌డిఎఫ్‌సిఎఎంసి, యుటిఐ ఎఎంసి, ఆదిత్యబిర్లాసన్‌లైఫ్ ఎఎంసి, శ్రీరామ్ ఎఎంసి, నిప్పన్‌లైఫ్ ఇండియా ఏఎఎంసిలు ఇప్పటికే ఎక్స్ఛేంజిల్లో లిస్టయ్యాయి. ఇపుడు ఐసిఐసిఐ ఎఎంసి రూపంలో అతిపెదనద సంస్థ లిస్టింగ్‌కు వస్తోంది. ఇప్పటికే గ్రూపుసంస్థలన్నీ స్టాక్ ఎక్ఛేంజిల్లో లిస్ట్ అయ్యాయి. ఇపుడు ఎఎంసి కంపెనీ గ్రూప్‌లోని ఐదో సంస్థగా నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో రక్తదాన శిబిరం

**విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సంస్థ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ రక్తదానం ప్రాముఖ్యతను ఉద్యోగులకు వివరించి, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో భాగస్వాములుగా ఉండటం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఏపీఈపీడీసీఎల్ ఉద్యోగులు ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి స్వయంగా రక్తదానం చేసి, కార్పొరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా రక్తదానంలో పాల్గొనేలా స్ఫూర్తిని నింపారు. ప్రాజెక్ట్స్ హెచ్.ఆర్.డి డైరెక్టర్ టి. వనజ, ఆపరేషన్స్ డైరెక్టర్ టి.వి. సూర్య ప్రకాష్, ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్. హరిబాబు, సీజీఎంలు వి. విజయలలిత, బి. అశోక్ కుమార్, డి. సుమన్ కళ్యాణి, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ ఘన విజయం..




## సౌత్ ఆఫ్రికాపై సిరీస్ కైవసం..

## ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ యశస్వి జైస్వాల్

**విశాఖపట్నం, డిసెంబర్ 06, ప్రభాతవార్త**

దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ ను భారత్ 21తో కైవసం చేసుకుంది. విశాఖ పట్నంలో జరిగిన మూడో వన్డేలో టీమ్ ఇండియా 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత సఫారీలు 47.5 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌటయ్యారు. ఈ లక్ష్యాన్ని టీమ్ ఇండియా 39.5 ఓవర్లలోనే ఒకే వికెట్ కోల్పోయి ఛేదించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ యశస్వి జైస్వాల్ (116; 121 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్) శతకం బాదగా.. రోహిత్ శర్మ (75; 73 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సు), విరాట్ కోహ్లి (65; 45 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. రోహిత్, జైస్వాల్ తొలి వికెట్కు 155 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. జైస్వాల్, కోహ్లి అభేద్యమైన రెండో వికెట్కు 84 బంతుల్లో 116 పరుగులు జోడించి భారత్కు ఘన విజయం అందించారు. యశస్వికి వన్డేల్లో ఇది శతకం కావడం విశేషం. 75 బంతుల్లో అర్ధ శతకం చేసిన జైస్వాల్.. మరో 36 బంతుల్లోనే మూడంకెల స్కోరు అందుకున్నాడు. సౌతాఫ్రికా బ్యాటర్లలో ఓపెనర్ క్వింటన్ డికాక్ (106; 89 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సు) సెంచరీ చేయగా.. తెంబా బావుమా (48; 67 బంతుల్లో 5 ఫోర్లు) రాణించాడు. డికాక్, బావుమా రెండో వికెట్కు 113 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. డెవాల్డ్ బ్రెవిస్ (29), మాథ్యూ బ్రిట్జ్కే (24), కేశవ్ మహరాజ్ (20..), మార్కో యాన్సెన్ (17) పరుగులు చేశారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 4, ప్రసిద్ధ కృష్ణ 4, అర్షదీప్ సింగ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టారు.

# రైస్ మిల్లు వద్ద రేషన్ బియ్యం పట్టివేత

### మిల్లు యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**ఎలమంచిలి, డిసెంబర్ 06, ప్రభాతవార్త**

పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద బియ్యం మిల్లు వద్ద సుమారు 75 బస్తాలు రేషన్ బియ్యాన్ని (2.5 క్వింటాళ్లు) జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు కొటారు శ్రీనివాసరావు తెల్లవారు జామున రైస్ మిల్లు ముందు బస్తాలు ఉండడానికి గమనించి వాటిని పరిశీలించగా అవి రేషన్ బియ్యంగా నిర్ధారించి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్కు సమాచారం ఇవ్వగా విజయకుమార్ శనివారం తెల్లవారుజామున సుమారు 6 గంటల ప్రాంతంలో రైస్ మిల్లు వద్దకు చేరుకొని రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ పిలిపించి ఈ రేషన్ బియ్యం ఎక్కడినుంచి వస్తుంది ఇక్కడికి ఎలా వచ్చింది అన్నది పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ రైస్ మిల్ యజమానిని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టంగా రేషన్ బియ్యం ఎవరు కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నారన్నారు. ఇక్కడ ఉన్న రేషన్ బియ్యం ఎవరిది అన్నది పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని. పట్టణ ఎస్సైని ఆదేశించారు. నియోజకవర్గంలోని ఎవరైనా రేషన్ బియ్యాన్ని కొన్న అమ్మిన చర్యలు కఠినంగా ఉంటాయని తెలిపారు.

# అవంతిలో 'ప్రగ్యాన్ 2కె25'

### అంగరంగ వైభవంగా సాంకేతిక ఉత్సవం



**విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) తగరపువలస క్యాంపస్‌లో అవంతి పాలిటెక్నికల్ కాలేజ్ ఆధ్వర్యంలో "ప్రగ్యాన్ 2కె25" రాష్ట్ర స్థాయి సాంకేతిక ఉత్సవము ఈరోజు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ ఉత్సవానికి అవంతి సంస్థల అదినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఆలపించిన సరస్వతి దేవి గీతాలు వీక్షకులను అకర్షితులను చేసాయి అవంతి ఇంజినీరింగ్ కళాశాలల మౌళిక సదుపాయాలు విద్యా బోధన ఇలా పలు విషయాలను తెరపై చూపించడంతో విద్యార్థులు సంతోషంతో తమ చైర్మన్ అవంతి పట్ల నినాదాలతో సబా ప్రాంగణంని హోరెత్తించారు పాలిటెక్నిక్ కళాశాలలో సాంకేతిక ఉత్సవాలలో బాగంగా వివిధ విభాగాల్లో ఉన్న 12 వేల మంది విద్యార్థులు తయారు చేసిన ఓపెన్ హౌస్ ప్రాజెక్ట్ ఎక్స్పో ప్రేపర్ ప్రెజెంటేషన్ ప్లాస్టర్ ప్రెజెంటేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహించగా వాటిలో కొన్ని అయినటువంటి వాయిస్ కంట్రోల్ హామ్ ఆటో మెషిన్ ఫాల్కన్ ఎక్స్టెండ్ 10వ పేజీలో

# సరకు రవాణాలో విశాఖ పోర్టు సరికొత్త రికార్డు



**(ప్రభాతవార్త, విశాఖపట్నం)**

సరుకు రవాణాలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సరికొత్త మైలురాయిని నెలకొల్పింది. ఈ (2025-26) ఆర్థిక సంవత్సరంలో 249 రోజుల్లోనే 60 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును నిర్వహించి సరికొత్త రికార్డును నెలకొల్పింది. గతంలో ఇదే మైలు రాయిని చేరుకోవడానికి విశాఖ పోర్టుకు 2024-25 లో 273 రోజులు, 2023-24లో 275 రోజులు సమయం పట్టింది. ఈ నూతన రికార్డు సరుకు రవాణాలో విశాఖపట్నం పోర్టు సామర్థ్యానికి అద్దం పడుతోంది. సరుకు రవాణాలో పోర్టు అవలంబిస్తున్న నూతన విధానాలకు పోర్టు ఉద్యోగుల నిబద్ధత, వినియోగదారుల సంతృప్తి ప్రాంతీయ వాణిజ్య అభివృద్ధి సౌలభ్యం వంటి అంశాలలో పోర్టు పోషిస్తున్న పాత్రను ప్రతిబింబిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యంలో జరుగుతున్న మార్పులు, మౌలికవసతుల సవాళ్లను అధిగమించి, ప్రత్యామ్నాయ సరుకు రవాణాపై దృష్టి సారించి పోర్టు ఈ ఘనత ను సాధించింది. మౌలికవసతులను కల్పించడం, వివిధ విభాగాల సమార్థ్యాలను పెంచడం వాణిజ్య భాగస్వాముల సమన్వయంతో పనితీరును నిరంతరం మెరుగు పరచుకోవడం ద్వారా పోర్టు ఈ ఘనతను సాధించింది. రికార్డు సరుకు రవాణా పట్ల పోర్టు చైర్ పర్సన్ డాఎం అంగముత్తు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఘనతలో భాగస్వాములైన పోర్టు సిబ్బంది, టెర్మినల్ నిర్వాహకులు, పోర్టు వాణిజ్య భాగస్వాములకు చైర్ పర్సన్ అభినందనలు తెలిపారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ ఘనతను సాధించడం పోర్టు సిబ్బంది అంకిత భావానికి నిదర్శనమని పేర్కొన్నారు. సరుకును శీఘ్రగతిన రవాణా చేయడం పోర్టు వ్యాపార భాగ స్వాములకు పోర్టుపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. నాణ్యామైన సేవలు అందించడంతో పాటు పోర్టు సామర్థ్యాన్ని పెంచేం దుకు నిరంతరం కృషి చేయడం మౌలిక వసతులను అభివృద్ధి పరచడం వంటి కార్యకలాపాల కొనసాగింపుతో పాటు పోర్టు డిజిటలైజేషన్ గ్రీన్ పోర్టు కార్యకలా పాలను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. విశాఖపట్నం పోర్టు ఈ ఏడాది 90 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు రవాణా లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. అతి తక్కువ సమయంలో సాధించిన 60 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు రవాణా, పోర్టు బృందం లక్ష్యాన్ని సాధించే దిశగా మరింత ఉత్సాహాన్ని ఇవ్వనుంది.

# కృత్రిమ మేధతోనే భవిష్యత్తు

### నైపుణ్యాలే ఆయుధాలు.. ఘనంగా మిలీనియం 26వ వార్షికోత్సవం.. ఎంఎసీటీ 2025 విజేతలకు ఘన సత్కారం... మొదటి ర్యాంకర్‌కు రూ.50,000 నగదు బహుమతి




10లో

# ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలి..



10లో

### అధికారులను ఆదేశించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్.. జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

# కష్టకాలంలో కొండంత అండ..

### కార్యకర్తల గుండెల్లో విజయ్ చింతకాయల



ఘనంగా చింతకాయల విజయ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న అభిమానులు



**(ప్రభాతవార్త, విశాఖపట్నం)**

నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసులకు భయ పడక కార్యకర్తలకు రక్షణ కవచంలా నిలిచిన చింతకాయల విజయ్ అర్ధరాత్ర యినా, జైలు గోడల మధ్యయినా ఖినేనున్నానుఖి అంటూ భరోసా ఇచ్చిన వైనం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అధినేత చంద్రబాబు,లోకేష్‌ల నమ్మకాన్ని నిలబెట్టిన నేత కృతజ్ఞతతో రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన టిడిపి 10వ పేజీలో

# అండర్ 'స్టాండింగ్'తో.. 'గ్రేటర్' ఖజానా గుల్లే..!

### 'స్టాండింగ్' సభ్యుల రూటే సప'రేటు'! -'మహా' నిధులు ఆదా చేయడం కాదండోయ్.. నిలువు దోపిడీనే..! -కాసుల కక్కుర్తితో 'గ్రేటర్'ను ముంచేస్తున్నారనే ఆరోపణలు






10లో



# కష్టకాలంలో కొండంత అండ..



చింతకాయల విజయ్‌ను అభినందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు



రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో చింతకాయల విజయ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేస్తున్న కార్యకర్తలు

9వ పేజీ తరువాయి ..

శ్రేణులు రాజకీయాల్లో పద వులు రావడం సహజం.. కానీ ఆ పదవికి సార్ధకత చేకూర్చి, కార్యకర్తల గుండెల్లో చెరగని ముద్ర వేసుకోవడం కొందరికే సాధ్యం. ఆ కోవకు చెందిన నాయకుడే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్. నిన్నటి వరకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు అనుభవించిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నందుకు కృతజ్ఞతగా.. నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆయన పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు పండుగలా నిర్వహించాయి. పల్నాడు, తిరుపతి, నంద్యాల, అనంతపూర్, గుం టూరు, గుంతకల్లు, గూడూరు, గాజువాక, విశాఖపట్నం, నరసరావుపేట, తెనాలి వరకు, నర్సీపట్నం నుంచి రాష్ట్రంలోని నలుమూలల వరకు అన్నదానాలు, పేదలకు బట్టలు, రక్తదాన శిబిరాలు, నిర్వహించి తమ అభిమాన నాయకుడికి నీరాజనాలు అర్పించారు.

### ఆపదలో ఆత్మీయ బంధువు

తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న గడ్డు కాలంలో.. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్‌ల పిలుపు మేరకు చింతకాయల విజయ్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బాధ్యతలు స్వీకరించారు. ఆ సమయంలో వైసిపి ప్రభుత్వ వేధింపులు, అక్రమ కేసులు, అరెస్టులతో టిడిపి కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ క్లిష్ట సమయంలో విజయ్ వారికి అండగా నిలిచారు. అర్ధరాత్రి అయినా.. అండగా నేనున్నా: ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా, పోలీ సులు అరెస్టు చేసినా.. అది పగలా, రాత్రా అని చూడకుండా చింతకాయల విజయ్ స్వయంగా రంగంలోకి దిగేవారు. కార్యకర్తలు జైలు పాలైనప్పుడు, స్టేషన్ల చుట్టూ తిరుగుతున్న ప్పుడు.. వారి కుటుంబాలకు ధైర్యాన్ని చెప్ప డమే కాకుండా, తన సొంత నిధులను వెచ్చించి న్యాయ సహాయం అం దించారు. లోకేష్‌తో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ, బాధితులకు పార్టీ అండదండలు ఉండేలా చూశారు. అర్ధరాత్రి వేళలోనైనా సరే కార్యకర్త ఫోన్ చేస్తే స్పందించి, వారి సమస్య పరిష్కారమయ్యే వరకు నిద్రపోయేవారు కాదు.

### నమ్మకం నిల బెట్టిన నాయకుడు

పార్టీ కోసం కష్టపడే కార్యకర్తకు ఎలాంటి కష్టం వచ్చినా నాయకత్వం చూసుకుంటుందనే భరోసాను విజయ్ కల్పించారు. చంద్ర బాబు, లోకేష్‌ల ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ యంత్రాంగాన్ని కాపాడటంలో ఆయన పోషించిన పాత్ర అద్వి తీయం.





ఘనంగా చింతకాయల విజయ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న అభిమానులు

అందుకే ఈరోజు ఆయన పుట్టినరోజున కేవలం శుభాకాంక్షలు చెప్పడమే కాకుండా.. "మా కష్టంలో తోడున్న మనిషి" అంటూ కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నారైలు సైతం విదేశాల్లో వేడుకలు జరపడం, చంద్రబాబు, లోకేష్‌లు స్వయంగా ఫోన్ చేసి అభినందించడం.. ఆయన పనితీరుకు, అంకితభావానికి నిదర్శనం. పార్టీని నమ్ముకున్న వాడికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందనడానికి, ఒక నాయకుడు కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో చెప్పడానికి చింతకాయల విజయ్ ఒక ఉదాహరణగా నిలిచారు.

# సౌత్ ఆఫ్రికా-భారత్ క్రికెట్ మ్యాచ్ దృశ్యాలు





















# కృత్రిమ మేధతోనే భవిష్యత్తు

విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ఆధారంగానే నడుస్తోందని, విద్యార్థులు దానికి తగ్గట్టుగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని పాత్రా ఇండియా బీపీఓ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి ముక్కవిల్లి పిలుపునిచ్చారు. శనివారం ద్వారకానగర్, పబ్లిక్ లైబ్రరీలో ఖిమిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ఖి 26వ వార్షికోత్సవం, మిలీనియం ఆప్టిట్యూడ్ కోడింగ్ టెస్ట్ ఎంఎసిటి 2025 బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా లక్ష్మి ముక్కవిల్లి మాట్లాడుతూ, ట్రెండింగ్ టెక్నాలజీలను క్రమశిక్షణతో నేర్చుకుంటే ఉద్యోగావకాశాలకు ఢోకా ఉండదని, ఎంఎసిటి వంటి పోటీలు విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంచుతాయని అభిప్రాయపడ్డారు. పరిశ్రమ అవసరాలకు మిలేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరదా రవికుమార్ ప్రారంభోపన్యాసం చేస్తూ.. "ఎవరూ ఎదగడానికి ఎదురుచూసి సిద్ధం కాలేదు, ప్రారంభించడం ద్వారా మాత్రమే సిద్ధత వస్తుంది" అని అన్నారు. తమ సంస్థ 26 ఏళ్లుగా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ మరియు ప్లేస్మెంట్ సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రెనింగ్ (సీ ఆర్ టీ) ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని నిర్వహిం చిన ఈ పరీక్షలో మొత్తం 30 కళాశాలల నుండి సుమారు 5,500 మంది విద్యా ర్థులు పాల్గొన్నారు. వీరిలో 1,000 మందిని ర్యాంకర్లుగా ఎంపిక చేశారు. ఇంట ర్వ్యూలలో కీలకమైన ఇంగ్లీష్, లాజికల్ రీజనింగ్, వర్బల్, ప్రాబ్లమ్ సాల్వింగ్, కంప్యూటర్ ఫండమెంటల్స్ వంటి అంశాలలో విద్యార్థుల ప్రతిభను ఈ పరీక్ష ద్వారా వెలికితీశారు. పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

1 వ ర్యాంకు మరిసెట్టి డింపుల్ (ఎన్ ఆర్ ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)కు రూ.50,000 నగదు బహుమతి, 2వ ర్యాంక్ వెమనమంద స్రీ సాయి ప్రణవ్ వర్మ (ఒక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్) కు, 3వ ర్యాంక్ బెజవాడ నూక శ్రీనివాసరావు (ఎ ఎస్ కె కాలేజ్ ఆఫ్ టెక్ !! మేనేజ్మెంట్)కు, 4వ ర్యాంక్ షేక్ కరీముల్లా ( ఎం వి ఆర్ డిగ్రీ కాలేజ్)కు, 5వ ర్యాంక్ చింతల గణేష్ (సెంచూరియన్ యూనివర్సిటీ)కు అందజేశారు. బెహర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ టెక్నాలజీ సీ ఎస్ ఈ విభాగాధిపతి నారాయణరావు చొక్కాపు మాట్లాడుతూ, ఎఐ విస్తరిస్తున్నా దాని అమలుకు ఇంజనీర్లు అవసరమని పేర్కొన్నారు. ఎం.వి.ఆర్ డిగ్రీ కాలేజ్ ఫ్యాకల్టీ బి. రత్నకుమార్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ హెచ్ఓడీ డాక్టర్ పి.ఎల్. శరణ్య, వివిధ కళాశాలల ప్రతినిధులు పాల్గొని మిలీనియం ప్రస్థానాన్ని కొనియాడారు.

# ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను సమర్ధంగా నిర్వహించాలి..

విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

ఓటర్ల జాబితా సమగ్రతను కాపాడటానికి కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానాల ప్రకారం జిల్లాలో ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని జిల్లా అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఆదేశించారు. ముందస్తు ఎస్.ఐ.ఆర్. నేపథ్యంలో బాధ్యతగా వ్యవహరించాలని, ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికా యుతంగా విధులు నిర్వర్తించాలని చెప్పారు. శనివారం జిల్లాలో పర్యటించిన ఆయన కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఈఆర్వోలు, ఏఆర్వోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై సూక్ష్మంగా సమీక్షించిన ఆయన ఓటర్ల జాబితా విధానంలో భాగంగా నిర్వహించే మ్యాపింగ్ ప్రక్రియను పక్కాగా చేపట్టాలని సూచించారు. ఓటరు జాబితాలో వారి పేర్లు, తండ్రి/తల్లి పేర్లను ధృవీకరిం చడానికి 2002 సంవత్సరం ఓటరు జాబితాను పరిశీలనలోకి తీసుకోవాలన్నారు. 2002 జాబితాను 2025 నాటి జాబితాతో సరిపోల్చి వివరాలను నమోదు చేసుకోవాలని, ఆయా పోలింగ్ స్టేషన్, నియోజకవర్గం వారీగా ఓటర్ల వివరా లను మ్యాపింగ్ చేయాలని సూచించారు. స్వీయ పత్రాల స్వీకరణ, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శక రీతిలో జరిగేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాల న్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అప్రమత్తంగా ఉంటూ ప్రక్రియను సజావుగా చేపట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 24.54 శాతం మ్యాపింగ్ జరిగింది : జిల్లా కలెక్టర్ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన ప్రక్రియలో భాగంగా ఇప్పటి వరకు 24.54 శాతం మ్యాపింగ్ జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సీఈవోకు వివరించారు. ఏడు నియోజకవర్గాల పరిధిలో 20,20,726 మంది ఓటర్లు ఉండగా, 2,81415 మంది వివరాలను మ్యాపింగ్ చేశామని, మిగిలిన ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. వారసులు, ఇతర సంతానం తాలూక వివరాలను కూడా జాగ్రత్తగా అనుసంధానం చేస్తున్నా మని చెప్పారు. అయితే జిల్లాలో దాదాపు అన్నీ పట్టణీకరణ ప్రాంతాలే కావటం, వలస కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల వివరాల సేకరణలో క్షేత్రస్థాయిలో కొంచెం క్లిష్టత ఏర్పడుతోందని ఈఆర్వోలు సీఈవో దృష్టికి తీసుకొచ్చారు. ఈఆర్వోలు సంగీత్ మాథుర్, దయానిధి, సుధాసాగర్, మధుసూదన్, సునీత, శేషశైలజ, జ్ఞానవేణి, పలువురు ఏఈఆర్వోలు

# అవంతిలో "ప్రగ్యాన్ 2కె25"

9వ పేజీ తరువాయి ..

ప్రైవేట్ జెట్ ఫైర్ ఫైటింగ్ రోబోట్ పిక్ తో తయారు చేసిన రోబో ఫుట్ స్టెప్ పవర్ జనరేషన్ వంటి సాంకేతిక నమూనాలను ముఖ్య అతిథులు పర్యవేక్షి ంచగా వాటిని ఆకర్షితులను చేసాయి. విద్యార్థుల నైపుణ్యతను ముఖ్య అతిథులు ఎంత గానో మెచ్చుకున్నారు కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ టెక్నికల్ విద్య వలన ప్రస్తుత సమాజంలో ఎన్నో ఉపాది అవకాశాలు అందుబాటులో మెండుగా ఉన్నాయని వాటిని మీరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సాంకేతిక సదస్సు వలన మీలో దాగి ఉన్న నైపుణ్యం తో పాటు సృజనాత్మకత వెలుగులోనికి వస్తుందని, మీ ఆలోచనలు చదువుల్లో వ్యూహాలు భిన్నంగా ఉండాలని, మీరు చదువుతోపాటు ఇన్నోవెటివ్ ఆలోచనలతో నూతన ప్రయోగాలు చేయాలని, విద్యార్థులకు తరగతి గదిలో చెప్పే పాఠాలు తో పాటు ప్రయోగశాలలో నెర్చే పరిజ్ఞానం కూడా ఎంతో కీలకమని అన్నారు దివిస్ లేబరేటీస్ మేనెజర్ రావు మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని మీరు సద్వినియోగం చేసుకోవాలని, అవంతి ఇంజినీరింగ్ కళాశాల లో చదివిన పూర్వ విద్యార్థులు పలు దేశాల్లో ప్రముఖ కంపెనీలలో ఉన్నత స్థాయి ఉద్యోగులు గా స్థిర పడ్డారని మీరు ఈ కళాశాల నుంచి ఆ స్థాయి కి వెళ్ళాలని సూచించారు అనంతరం ముఖ్య అతిథులు ను అవంతి ఘనంగా నిర్వహించారుఅనంతరం సాంకేతిక నమూనాలను ప్రాజెక్ట్ లో పాల్గొని ప్రతిభ కనపరచిన విద్యార్థులు కు అవంతి చేతులు మీదుగా బహుమతులు ప్రశంశా పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమం లో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డి.మురళి కృష్ణ డైరెక్టర్ డా.ఎ చంద్ర శేఖర్ పాలిటెక్నిక్ ఇంచార్జ్ (ప్రిన్సిపాల్) జగదీశ్వరరావు బ్రహ్మ కుమారీ సేవా పీఠం సోదరి తనూజ శేషు అవిటి అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

# అండర్ 'స్టాండింగ్'తో..

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

రాష్ట్రంలోనే అతి పెద్ద కార్పొరేషన్. అటువంటి 'మహా' కార్పొరేషన్‌ను 'కూటమి' పాలనలో కొంతమంది స్వార్ధపరులు.. అండర్ 'స్టాండింగ్'తో 'గ్రేటర్' ఖజానా గుల్ల చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.50లక్షల లోపు అభివృద్ధి పనుల ప్రతిపాదనలను పరిశీలించి.. జీవీఎంసీ నిధులు దుర్వినియోగం కాకుండా.. ఆదా చేసే విధంగా చర్యలు చేపట్టాల్సిన సభ్యులు 'స్థాయి' దాటిందనే చెప్పాలి. దాటిన 'స్థాయి' కూడా.. తమ స్వార్ధ ప్రయోజనాల కోసం తహతహ లాడుతున్నట్టు తెలుస్తోంది. స్థాయీ సంఘం అజెండా.. మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక అంశాలతో ప్రస్తుతం 'కూటమి' పాలనతో తెరపైకి వచ్చింది. గతంలో వున్న పాలకవర్గాల సమయంలో ఎప్పుడూ కూడా ఇంత భారీ స్థాయి అంశాలతో 'స్థాయీ' సమావేశాలు జరగలేదన్నది 'సీనియర్ ఉద్యోగులతో పాటు కార్పొరేషన్ సీనియర్ సభ్యులు వివరిస్తూ వుంటారు. బారెడెంత వున్న అజెండా మాటేమో కానీ.. జీవీఎంసీ నిధులను దారాదత్తం చేసేస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. శనివారం జరిగిన 'స్థాయీ' సమావేశం.. అండర్ 'స్టాండింగ్'తో జరిగినట్టు స్పష్టమవుతోంది. పారిశుధ్యం మెరుగుకు అదనపు కార్మికుల నియామకం, వేతనాల మంజూరు అంశంతో పాటు అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం సందర్భంగా.. అక్కడ పంపిణీ చేసిన వస్తువులు.. ఏర్పాటు చేసిన టాయిలెట్ యూనిట్స్ విషయంలో పెద్ద ఎత్తున అవినీతి చోటుచేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశుధ్య మెరుగుకు అదనపు పారిశుధ్య కార్మికులను గత 10 నెలలుగా ఏర్పాటు చేసామని చెబుతున్నప్పటికీ.. సమాచారం నిమిత్తం గతంలో జరిగిన 'స్థాయీ' సంఘం సమావేశాల్లో ఎప్పుడూ కూడా ఈ అంశం చోటుచేసుకోలేదు. ప్రస్తుతం అజెండాలో మాత్రం ఆ అంశాలు చోటుచేసుకోవడం.. అమోదం పొందదడం కూడా జరిగిపోయింది. అజెండాలో అదనపు సిబ్బంది అంశాన్ని చేర్చడం మాటేలా వున్నా.. ఆ అంశంలో పేర్కొన్న అదనపు పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహించారో? లేదో? అన్నది ప్రస్తుతమున్న సభ్యులకు తెలియదు. అయినప్పటికీ.. అజెండాలో పేర్కొన్న విధంగా.. అదనపు పారిశుధ్య కార్మికులకు చెల్లించాల్సిన వేతనాల మంజూరుకు అమోదం తెలపడం వెనుక ఎంత అవినీతి వుందో అవగతం చేసుకోవచ్చు. అసలు ఎంతమంది విధులు నిర్వహించారో అన్న దానిపై క్షుణ్ణంగా పరిశీలించాల్సిన 'స్థాయీ' సభ్యులు.. అటువైపు దృష్టిసారించకపోవడం పట్ల .. చేతులు తడిసిపోయాయనే వాదన బలంగా వినిపిస్తోంది. అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం సందర్భంగా ముగ్గులు, బకెట్‌లు సరఫరా చేశామంటూ మరో అంశం విషయంలో కూడా.. ఏదీ పరిశీలించకుండా.. ఆమోదం తెలిపేశారు. దీంతో పాటు.. బయో టాయిలెట్స్ ఏర్పాటు విషయంలో కూడా ఏదీ పరిశీలించకుండా.. ఆమోదం తెలపడం పట్ల తెర వెనుక.. భారీగానే కమీషన్లు ముట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కమీషన్లు విలువ దాదాపుగా రూ.30 లక్షల మేర వున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలావుండగా.. ఓ సభ్యుడు మాత్రం కమీషన్ల ఏజెంట్‌గా మారి.. ఈ పనులు చేసిన కాంట్రాక్టర్లనుంచి సొమ్ములు వసూలు చేసి.. అందరికీ పంపకాలు చేసినట్టు తెలుస్తోంది. గతంలో షాడో మేయర్ పేరొందిన వ్యక్తి చేయగా.. ప్రస్తుతం మాత్రం శివారు ప్రాంతానికి చెందిన ఓ 'గ్రేటర్' సభ్యుడు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదైనప్పటికీ.. జీవీఎంసీ ఖజనాను గుల్లే చేయడమే లక్ష్యంగా ప్రస్తుతం 'సభ్యులు' లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MUJJIFAR REHMAN S/O MOOSA KASIM, previously called MUJEEFIR RAHUMAN MOOSA KASIM R/O 29-4-3/3, GOLLALAPALEM, DABA GARDENS, OLD JAIL ROAD, VIZAG now changed my name from MUJEEFIR RAHUMAN MOOSA KASIM to MUJJIFAR REHMAN Hence forth I will be called as MUJJIFAR REHMAN for all purposes.

(Ro.No.33317)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రిటైల్ అసెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్-2, ఎక్స్‌టికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

(రూల్-8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్స్‌టికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి మొత్తం తేది.24.09.2025 నాటికి రూ.36,65,594/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల అరవై ఐదు వేల ఐదు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత : శ్రీ యెన్నంశెట్టి రాము తండ్రి: లేటు అప్పారావు, డి.నెం.28-31-2, వడ్లపూడి, ఆర్.హెచ్. కాలనీ, పవన్ హాస్పిటల్ దగ్గర, గాజువాక మండలం, విశాఖపట్నం-530046 & శ్రీమతి జియ్యపురాజు చంద్రిక భర్త: యెన్నంశెట్టి రాము, డి.నెం. 28-31-2, వడ్లపూడి, ఆర్.హెచ్. కాలనీ, పవన్ హాస్పిటల్ దగ్గర, గాజువాక మండలం, విశాఖపట్నం-530046. మరొక చిరునామా : శ్రీమతి జియ్యపురాజు చంద్రిక, C/o జియ్యపు ఈశ్వరరావు, హెచ్‌నెం: 11-6, జగ్గన్నచావిడి, మాడుగుల మండలం, చోడవరం, అనకాపల్లి జిల్లా-531027 వారిని కోరుతూ తేది 24.09.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది 01.12.2025న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా బకాయి మొత్తం తేది.24.09.2025 నాటికి రూ.36,65,594/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల అరవై ఐదు వేల ఐదు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్స్‌టికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ జమలు ఉన్నచో వాటిని తగ్గింపబడును.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తుల ను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

విశాఖపట్నం జిల్లా, జివియంసి, గాజువాక యస్ఆర్ఓ పరిధి, గాజువాక మండలం, ఆర్.హెచ్.కాలనీ, వడ్లపూడి గ్రామం, సర్వేనెం. 35/7 ప్రకారం వడ్లపూడి ఆర్.హెచ్.కాలనీ వద్ద ఫ్లాట్ నెం. 1408 లో 107 చ॥గ॥ విస్తీర్ణం డి.నెం. 28-31-2 కలిగిన ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు కలదు. హద్దులు: స్థలం: తూర్పు: ఫ్లాట్ నెం. 1409 లో కొల్లి సుగుణారెడ్డి, దక్షిణం: కాలువ, పడమర: ఫ్లాట్ నెం. 1407 లో పైలా అప్పలనరసమ్మ, ఉత్తరం: 24 అ॥ల వెడల్పు రోడ్డు.

తేది : 01.12.2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



ఆనందపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

ఆనందపురం మండలం, వేములవలస జంక్షన్ వద్ద వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశాభివృద్ధికి, సామాజిక సమానత్వానికి అంబేద్కర్ చేసిన కృషిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసి సభ్యుడు కోరాడ వెంకట్రావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుమ్మెద అప్పలసూరి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక సత్యం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, విజిలెన్స్ ఎస్సీ,ఎస్టీ కమిటీ సభ్యుడు చెన్నా సత్యం, ఉప్పాడ సీతా రాము, కోరాడ అప్పలస్వామి నాయుడు, కోరాడ రాంబాబు, ఎర్ర అప్పలనాయుడు పాల్గొన్నారు.

## పెద్దిపాలెంలో అంబేద్కర్ వర్ధంతి

ఆనందపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆనంద పురం మండలంలోని పెద్దిపాలెంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, విశాఖ జిల్లా కిసాన్ మోర్చ మాజీ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, పార్టీ మండల అధ్యక్షురాలు పిల్లా విజయ బిజెపి నాయకులు కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వృద్ధులకు దుప్పట్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త,స్వతంత్ర సమరయోధుడు, బడుగు బలహీన వర్గాలకే, కాకుండా అన్ని వర్గాల వారి వికాసానికి పాటుపడిన మహానేతని కొనియాడారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మీసాల రాము నాయుడు, నాయకులు కోడి చంద్రరావు, మల్లరాపు కృష్ణ ఉప్పాడ కొండమ్మ, గంర్రెడ్డి వెంకట్రావు, యేలూరి ధర్మావతి, మాదాబత్తుల బుజ్జి, డి.పి.రాజు పాల్గొన్నారు.

## పద్మనాభంలో వైసీపీ ఎస్.సి.సెల్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



పద్మనాభం, డిసెంబరు 6, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పద్మనాభం జంక్షనులో శనివారం భీమిలి నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షుడు ఈర్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జంక్షనులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ కె.రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు, సీనియర్ నాయకులు బోని సన్యాసినాయుడు, గాడు అప్పలరాజు,తాలాడ పద్మనాభం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శిర్లపాలెం సర్పంచ్, నాయకులు సత్యనారాయణ, పాల్గొన్నారు.

## బిజేపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

పద్మనాభం,డిసెంబరు 6, ప్రభాతవార్త



పద్మనాభం జంక్షను, పాండ్రంగి గ్రామాలలో శనివారం బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల బిజేపీ అధ్యక్షురాలు తమటపు నాగమణి, ఉపాధ్యక్షులు మచ్చ సోమేష్, హంస మహేష్,పాలూరి కృష్ణారావు, కలగర్ల పేర్రాజు, సిరిపురపు వెంకటరావు, బుగత రాము అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం ఆపాలి ..విశాలాక్షి నగర్ ప్రజల ఆందోళన



ఆరిలోవ, డిసెంబర్ 6, ప్రభాతవార్త

ప్రాణాంతక వ్యాధులతో విలువల లాడుతుంటే ఇప్పుడు జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణాలు ఏంటని 9వ వార్డ్ ఇందిరా ప్రియదర్శిని ఎస్సీ,ఎస్టీ కాలనీ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. సెల్ టవర్ కారణంగా రోగాల బారిన పడుతున్నామని ఒకవైపు కిడ్నీ వ్యాధులతో బాధపడుతుంటే రోగాలను పెంచి పోషించే సెల్ టవర్ల ఏంటని అక్కడ ప్రజలు ప్రశ్నించారు. పిల్లలకు, గర్భిణీలకు రేడియేషన్ కారణంగా ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయని, గుండె జబ్బు లాంటి అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. సెల్ టవర్ నిర్మాణం ఆపివేయాలని ఎస్సీ, ఎస్టీ ఇందిరా ప్రియదర్శిని సేవా సంఘం సభ్యులు మున్సిపల్ కమిషనర్ కు, స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుకు వి.ఎం.ఆర్.డి.ఏ చైర్ పర్సన్ కు వినతిపత్రం అందజేసినట్లు సంఘం పెద్దలు తెలిపారు. సెల్ టవర్ నిర్మాణం పనులు ఆపకపోతే స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## మహిళల అభ్యున్నతికే ముడసర్లోవలో అతిపెద్ద వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం

### 63 కోట్ల 73 లక్షల నిధులతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్‌కు శంకుస్థాపన : శాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్

ఆరిలోవ, డిసెంబర్ 6, ప్రభాతవార్త



మహిళల అభ్యున్నతి, భద్రత, రక్షణకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విశాఖపట్నం ముడసర్లోవ లోవర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి అనుమతులను మంజూరు చేశాయని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం. శ్రీ భరత్ పేర్కొన్నారు. శనివారం ఆయన విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీతలతో కలిసి జోన్ 2, 13వ వార్డు ముడసరలోవ పైనాపిల్ కాలనీలో ఏపీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయం సమీప ప్రాంతంలో స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ 2024-25" పథకం కింద గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ 63 కోట్ల 73లక్షల అంచనా వ్యయంతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరంలో పరిశ్రమలు, కంపెనీలు ఎక్కువగా ఉన్నందున ఉద్యోగం చేసే మహిళలు అధికంగా ఉన్నారని, వారి భద్రత, రక్షణ దిశగా కేంద్ర బడ్జెట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ విశాఖ నగరానికి 3 వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లను మంజూరుకు సహకరించారన్నారు. విశాఖ నగరంలో రోజు రోజుకు ఉద్యోగం చేస్తున్న మహిళలు అధికంగా ఉన్నందున వారి సౌలభ్యం దిశగా 3 వర్కింగ్ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే గాజువాకలో ఒక హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడమైనదని, రెండవది ముడసరలోవలో 63 కోట్ల 73 లక్షల అంచనాలతో 4 అంతస్తులతో, 204 గదులతో, 616 మహిళలు నివసించేందుకు వీలుగా, అన్ని వసతులతో 18 నెలల్లో ఆధునికంగా నిర్మించి మహిళలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు నేడు శంకుస్థాపన చేయడమైనదన్నారు. స్కిల్ డెవలప్మెంట్‌లో శిక్షణ పొంది యువత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పీవీ సత్యనారాయణ రాజు, 2 వ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్లు ఏడుకొండలు, శాంతిరాజు, ఏపీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ విమల, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్, జీవీఎంసీ ఇంజనీర్లు, అధికారులు, పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో విద్యార్థుల పోటీలు ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 6 ప్రభాతవార్త



రోటరీ క్లబ్ వైజాగ్ మెట్రో స్థానిక కైట్స్ జూనియర్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యం లో పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి స్థానిక తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, ముఖ్య అతిథిగా బీజేపీ విశాఖ జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు, రోటరీ జిల్లా నాయకులు, జీఎస్ రాజు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ పోటీలు ప్రారంభ సూచకంగా క్రీడా జ్యోతిని వెలిగించారు. రోటరీ క్లబ్ వైజాగ్ మెట్రో అధ్యక్షులు కూటికుప్పల రవి కిరణ్ ప్రసాద్ క్లబ్ కార్యదర్శి పి.బి సత్యనారాయణ రెడ్డి క్లబ్ కోశాధికారి ప్రశాంతి క్లబ్ పూర్వ అధ్యక్షులు, క్లబ్ డైరెక్టర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం క్లబ్ పూర్వ అధ్యక్షులు, స్పోర్ట్స్ డైరెక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యం లో ఈ రోటరీ వైజాగ్ మెట్రో పిల్లల పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలలో స్థానిక హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు సుమారు 1,000 మంది వేరు వేరు క్రీడలలో పాల్గొంటున్నారు. క్లబ్ ఆహ్వానం మేరకు ముందుగా నమోదు చేసుకున్న వివిధ కేటగిరీల విద్యార్థినీ విద్యార్థులు శని, ఆదివారాల్లో జరిగే ఈ ఔట్ డోర్ పోటీలలో పాల్గొననున్నారు. వ్యాస రచన, వక్తృత్వ, డ్రాయింగ్, పాటలు, క్విజ్ పోటీలు గత వారం జరిగాయి అని క్లబ్ డైరెక్టర్, పూర్వ అధ్యక్షురాలు సునీత లావణ్య తెలియజేసారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వైజాగ్ మెట్రో సభ్యులు, కైట్స్ ఇంటరాక్ట్ క్లబ్ సభ్యులు, కైట్స్ జూనియర్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా పతివాడ వెంకటలక్ష్మి నియామకం



ఆరిలోవ, డిసెంబర్ 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పార్టీ రాష్ట్ర మహిళ విభాగం కార్యదర్శిగా పతివాడ వెంకటలక్ష్మిని నియమించారు. శనివారం సీతమ్మధార తూర్పు నియోజకవర్గం కార్యాలయంలో ఈ నియామకానికి కారకులైన తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావుని గౌరవ పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంతటి బాధ్యత గల పదవి రావడానికి సహాయ సహకారం అందించిన మాజీ మంత్రి, శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యురాలు,రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని ఎక్కడ వమ్ము చేయకుండా, అందరినీ కలుపుకుని పనిచేసి, పార్టీ అభివృద్ధికి దోహదపడేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు అధ్యక్షుడు పతివాడ కనకరాజు, రవీంద్ర చౌదరి, గురునాయుడు, ఎం.ఎన్.మూర్తి, అబ్దుల్ రావుఫ్, శశికుమార్, జయశ్రీ, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘణంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

గాజువాక,డిసెంబర్06,ప్రభాతవార్త:



జీవీఎంసీ 76వ వార్డు బిజేఆర్ కోలనీలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి శనివారం కార్యక్రమం ఘణంగా జరిగింది. బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత దేశ ప్రజలకు సమానత్వం, న్యాయం, సమాజ సమగ్రత కోసం రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఆయన భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రిగా పని చేసారని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాతా బాలకృష్ణ, వైసీపీ నాయకులు గంట్యాడ గురుమూర్తి, పరదేశి, బిజేపి నాయకులు బాటా శ్రీను, గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు, అనిత, కొల్లి.మనోహర్,పెంటారావు,రమణ, భోగిరాజు, మహేష్,కన్నారావు, పైడిరాజు,అశోక్,శ్యామ్,హేమంత్, సురేష్, క్రాంతి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రధాత భారతరత్న బిఆర్ అంబేద్కర్

గాజువాక,డిసెంబర్ 6,ప్రభాతవార్త



కాకతీయ జంక్షన్ వద్ద 66 వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇంటికిబిల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 70వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా 66వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిమ్మ జాతి వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన మహా వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో గంట్యాడ గురుమూర్తి,మారిటిపూడి పరదేశి, 66వ వార్డు అధ్యక్షులు పెద్దిరెడ్డి ఈశ్వరరావు, వార్డు మహిళా అధ్యక్షురాలు ధనాల ఉమా, గున్న శ్రీనివాస్, గంట్యాడ పైడిరాజు, కాకినాడ పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఖాతా, ఫోన్ నెంబర్ ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు ఇవ్వొద్దు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు

విశాఖపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ఆర్థిక సాక్షరత, మోసాల నివారణపై గ్రామీణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేపట్టిన దేశవ్యాప్త 'అర్థసూత్ర సంభాద్' కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినిములూరు గ్రామంలో నిర్వహించారు. చైతన్య స్రవంతి ఎన్జీవో ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు మాట్లాడుతూ, "ఇక్కడి వెనుకబడ్డ వర్గాల వారు సుమారు 700 మంది ఏజెంట్ల చెరలో చిక్కుకొని జైళ్లలో ఉన్నారు. మోసగాళ్లు, గంజాయి ఏజెంట్లు లాభాలు పొందుతుంటే అమాయకులే శిక్ష అనుభవిస్తున్నారు. మీ బ్యాంక్ ఖాతా, ఫోన్ నెంబర్ ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు ఇవ్వొద్దు. చిన్న లాభాల కోసం క్యారియర్‌లుగా మారితే శిక్ష తప్పదు" అని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ మూర్తి, చైతన్య శ్రావంతి డైరెక్టర్ మాలిని, మినిములూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోములు తదితరులు పాల్గొన్నారు. బజాజ్ ఫైనాన్స్ ప్రతినిధులు సైబర్ మోసాల సందర్భంలో 1930 హెల్ప్‌లైన్‌కు వెంటనే సంప్రదించాలన్నారు. పొదుపు ప్రాముఖ్యత, బాధ్యతాయుత రుణాలు, ఆన్‌లైన్-ఆఫ్‌లైన్ మోసాల గుర్తింపు, మొబైల్ ఫోన్ వినియోగ జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మినిములూరు పరిసర గ్రామాల నుంచి 100 మంది పైగా హాజరైన ఈ కార్యక్రమాన్ని బజాజ్ ఫైనాన్స్ దేశవ్యాప్తంగా మరిన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తామని తెలిపారు.

## అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు మహా శక్తి

గాజువాక,డిసెంబర్ 6,ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ నిర్మాత, డా.భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా కూర్మన్నపాలెం స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ దగ్గర ఫూలే- అంబేద్కర్ విజ్ఞాన ఫౌండేషన్ ఆద్యులు స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు కెబిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమములో ముఖ్య అధితిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు పాల్గొని డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పప్పు రాజారావు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అని అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విజ్ఞాన్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు

గాజువాక,డిసెంబర్ 6,ప్రభాతవార్త



జీవీఎంసీ 86వ వార్డు దువ్వాడ ఫ్లైఓవర్ వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా 86వ వార్డు వైస్సార్సీపీ ప్రెసిడెంట్ చేగొండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం ఎస్సి,ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాటూరి శ్రీనివాసరావు అధ్యక్షతన బి. ఆర్.అంబేద్కర్ విగ్రహంకు పూల మాలలు వేసి ఘన నివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గాజువాక నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, దువ్వాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె మల్లేశ్వరరావు లు పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి వసంతరావు,మాటూరి రత్నకుమారి,భూపతిరాజు శ్రీనివాస్ రాజు, రామచంద్ర రాజు,చిట్టి దేవుడు, శ్రీనివాస్ పట్నాయక్,రమణారెడ్డి,నాగరాజు, వెంకట్రావు,షరీఫ్, సరోజినీ, చిరంజీవి, రామకృష్ణ, మోహన్, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేంద్రీయ రైతులు మన రాష్ట్రానికి ఆస్తి

### ప్రకృతి రైతులకూ, ప్రకృతి పంటలతో ఉత్పత్తులకూ చేయూత ఇస్తాం - కొండపల్లి శ్రీనివాసరావు, ఎంఎస్ఎంఇ, సెర్ప్, శాఖల మంత్రి



విశాఖపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

సేంద్రీయ రైతులు మన రాష్ట్రానికి ఉన్న ఆస్తి అని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇ, సెర్ప్ తదితర శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస రావు పేర్కొన్నారు. శనివారం ఉదయం విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రకృతి పంటల మేళాను ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పబ్లిక్, ప్రైవేట్, పాట్నర్షిప్ ప్రోగ్రామ్ ద్వారా చాలా ప్రాజెక్ట్స్ ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు. రైతులకు చేయూత ఇవ్వడంలో తమ ప్రభుత్వం ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు. గ్రామీణ రైతుల ఎఫ్ పిఒల ద్వారా గ్లోబల్ నెట్ వర్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రకృతి రైతులకూ, ప్రకృతి పంటలతో ఉత్పత్తులను తయారు చేసే వారికి చేయూత ఇస్తాం అని ప్రకటించారు. ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం సెక్రటరీ చిరంజీవి చౌదరి, రైతు సాధికారత సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయకుమార్, నాబార్డ్ రిటైర్డ్ ఎండి సూర్య కుమార్, భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి, అవని ఆర్గానిక్స్ ఉషా గజపతి రాజులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికారత సంస్థ ఉత్తరాంధ్ర ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ బాబూరావు నాయుడు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కార్యదర్శి పాలెం అశోక్, ప్రకృతి రైతులు పిఎల్ఎన్ రాజు, ఎన్ నరేంద్ర, రిషి, శంకర్, గ్రీన్ క్లైమేట్ టీంఎన్‌జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ప్రకృతి రైతులు, సిద్ధ వైద్యులు పాల్గొన్నారు. ఈ మేళా నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారాహి ఫెడరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హలో వైజాగ్, టెర్రస్ గార్డెన్ గ్రూప్‌లు, గ్రీన్ క్లైమేట్ టీంఎన్‌జిఒ, అగ్రి డిఎన్ఎ వెంచర్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దువ్వాడ రైల్వే స్టేషన్‌లో అన్ని ట్రైన్లో టైమింగ్ పెంచండి..

అగనంపూడి ప్రభాతవార్త



అమృత్ భారత్ పథకంలో భాగంగా సింహాచలం రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పనులను పరిశీలించేందుకు ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫక్వాల్ ఈరోజు శనివారం సింహాచలం చేరుకున్నారు.ఈ సందర్భంగా దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా విశాఖపట్నం-సికింద్రాబాద్ వందే భారత్ రైలును దువ్వాడ స్టేషన్‌లో హాల్ట్ ఇవ్వాలని. దువ్వాడ రైల్వే స్టేషన్ లో రెండు నిమిషాల హాల్టుకు బదులుగా ఐదు నిమిషాలు హాల్ట్ కేటాయించాలని,స్టేషన్లో నూతనంగా నిర్మిస్తున్న భవనానికి మెట్ల మార్గంతో పాటు ర్యాంప్ ఏర్పాటు చేయాలని, బెరహంపూర్ -పూరి శ్రీకాకుళం మీదుగా నరసాపురం వయా దువ్వాడ ట్రైన్ ఏర్పాటు చేయాలని సమత ఎక్స్ప్రెస్ ను నర్సాపూర్ కు కొనసాగించాలని సింహాచలం రైల్వే స్టేషన్ మరింతగా అభివృద్ధి చేయాలని వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో కె ఈశ్వర్, వి జాషువా, బి. కామేశ్వరరావు విజయకుమార్, సింహాచలం రైల్వే ఆక్టివిస్ట్ వెంకట్ పాల్గొన్నారు. రైల్వే అధికారులు డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బొహరా, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ పవన్ కుమార్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ నవీన్ రాజు, కమర్షియల్ ఇన్స్పెక్టర్లు రవి కిరణ్, గణేష్, ఇన్స్పెక్షన్ ఆఫ్ వర్క్స్ లక్ష్మీనారాయణ, సింహాచలం ఆర్పిఎఫ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్‌కి విశాఖలో కార్మికశాఖ భవనం నిర్మించాలని వినతి పత్రం

అగనంపూడి, ప్రభాతవార్త



విశాఖ సిటీ మేఘ హోటల్లో రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసం శెట్టి సుభాష్, రాష్ట్ర భవన, ఇతర నిర్మాణాల శాఖ చైర్మన్ వలవల మల్లికార్జున్( బాబ్జి)ని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు విల్లా రామ్మోహన్ కుమార్ విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ కొర్రాయి నాగార్జున్ కలిసి విశాఖపట్నంలో ఎండాడ లో కేటాయించిన స్థలంలో కార్మిక భావన నిర్మించాలని. గత టిడిపి ప్రభుత్వములో హాయములో భవన కార్మికులకు అమలు పరిచిన సంక్షేమ పథకాలు అమలు పరచాలని, కార్మిక శాఖలో ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయాలని, వైయస్సార్సీపి పాలనలో నిర్లక్ష్యం చేసిన మేడే ఉత్సవాలు నిర్వహించి కార్మిక నాయకులకు మేడే అవార్డులు అందజేయాలని, రాష్ట్రంలో పలు పరిశ్రమలు వస్తున్నందున వాటిలో స్థానికులకు ఉపాధి కలిగే విధంగా జిల్లా ఎంప్లాయిమెంట్ ద్వారా రిక్రూట్మెంట్ అయ్యే విధంగా చూడాలని వినతి పత్రం అందజేయడం జరిగినది కార్మిక మంత్రి, భవన నిర్మాణ చైర్మన్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మార్షల్ ఆర్ట్స్ పోటీలు ప్రారంభం..



అగనంపూడి ప్రభాతవార్త

పరవాడ ఇండోర స్టేడియంలో రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ తంగ్తా (మార్షల్ ఆర్ట్స్) పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను పరవాడ జడ్పిటిసి పైలా సన్యాసి నాయుడు (రాజు), జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో రెండు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. క్రీడాకారులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన కోచ్లు, మేనేజర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించడంలో ఎస్జీఎఫ్ ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవడం అభినందనీయం అన్నారు. ఎస్జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి రాజు మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయ లోకం ఏది తలపెట్టినా విజయవంతం చేసి చూపిస్తారన్నారు. 7 జిల్లాలకు చెందిన అండర్ 14,17,19 బాల బాలికలు, కోచ్‌లు, మేనేజర్లు 250 మంది నిర్వాహణ కమిటీ 80 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాధాకృష్ణ, సర్పంచి గొర్రెల గోపీ, మండల విద్యాశాఖాధి కారి పొన్నాడ అప్పారావు, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, మండల విద్యాశాఖాధికారి దివాకర్ రావు, ఎస్జీఎఫ్ అనకాపల్లి, విశాఖ కార్యదర్శులు నాయుడు, నాగేశ్వరరావు, మాజీ కార్యదర్శి నాగేశ్వర రావు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు చీరిక వెంకటరావు, నిర్వాహకులు, శ్రీదేవి, లక్ష్మి పాల్గొన్నారు.

## ఏపీఈపీడీసీఎల్‌లో బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాఖపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త



భారతరత్న డా.భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) కార్పొరేట్ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాతగా, గొప్ప ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, న్యాయశాస్త్ర కోవిదుడుగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా మరియు మహోన్నత సంఘ సంస్కర్తగా డా.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను సీఎండీ కొనియాడారు. సమాజంలో సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్ టి.వి. సూర్య ప్రకాశ్, ప్రాజెక్ట్స్, హెచ్.ఆర్.డి డైరెక్టర్ టి. వనజ, ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్. హరిబాబు, సీజీఎంలు వి. విజయలలిత, బి. అశోక్ కుమార్, డి. సుమన్ కళ్యాణి,ఎల్. మహేంద్రనాథ్, ఎస్. రాజాబాబు, పి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్లు, ఇతర అధికారులు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ క్రికెట్ స్టేడియంలో ఎకో ఫ్రెండ్లీ' సెల్ఫీ పాయింట్ ఆవిష్కరణ

### సెల్ఫీ పాయింట్స్‌ను ప్రారంభించిన ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్‌బాబు

విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



క్రికెట్ అభిమానుల ఉత్సాహానికి వేదికైన ఏసీఏ-వీడీసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, శనివారం భారత్- దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ సందర్భంగా సరికొత్త పర్యావరణ సందేశానికి కేంద్రంగా మారింది. స్టేడియం ఆవరణలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ), స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ భాగస్వామ్యం, జీవిఎంసి సహకారంతో కలిసికట్టుగా ఎకో ఫ్రెండ్లీ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశాయి. ప్లాస్టిక్ రహిత నగరాన్ని నిర్మించాలనే గొప్ప లక్ష్యంతో చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమంపై అవగాహన పెంచేందుకు ఏర్పాటు చేసిన ఎకో ఫ్రెండ్లీ సెల్ఫీ పాయింట్‌ను ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఈ సెల్ఫీ పాయింట్‌లో పోటో దిగారు. ప్లాస్టిక్ రహిత నగరాన్ని నిర్మించడం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం, వారిని ఆ దిశ ప్రేరేపించడమే ఈ ఎకో ఫ్రెండ్లీ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశమని ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు తెలిపారు. అలాగే ఇక్కడ సెల్ఫీలు తీసుకుని వాటిని సోషల్ మీడియాలో పంచుకున్నప్పుడు, 'ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్' అనే నినాదం మరింత మందికి చేరి, నగర పౌరులందరూ ఈ ఉద్యమంలో భాగం కావడానికి ప్రేరణ లభిస్తుందన్నారు. స్వచ్ఛమైన నగరం కోసం ప్రజలను చైతన్య పరచడంలో ఈ సెల్ఫీ పాయింట్లు ఒక శక్తివంతమైన మాధ్యమంగా పనిచేస్తాయన్నారు. మ్యాచ్ వీక్షించటానికి వచ్చిన క్రికెట్ అభిమానులు ఎకో ఫ్రెండ్లీ సెల్ఫీ పాయింట్‌లో పోటో దిగటానికి ఎంతో ఆసక్తి కనబర్చారు. ఏసీఏ సీ.వో.వో గిరీష్ డొంగ్రె, స్టేడియం ఇన్చార్జ్ జె.కె.ఎమ్‌లతో పాటు ఏసీఏ సిబ్బంది పాల్గొన్నారు.

## గీతంలో డెమ్‌కాన్-25 సదస్సు ముగింపు

విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని జిమ్‌సర్ ఆసుపత్రి వేదికగా జరుగు తున్న డెమ్‌కాన్-2025 జాతీయ సదస్సు శనివారం ముగిసింది. డిమెన్షియా నివారణ, చికిత్స మరియు అవగాహన కోసం పనిచేస్తున్న జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థ డిమెన్షియా ఇండియా అలయన్స్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి(జిమ్‌సర్) ఆసుపత్రి, స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్, నిమ్ హేన్సు-సెంటర్ ఫర్ బ్రెయిన్ రీసెర్చ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అల్కెడ్ సైన్సెస్, ప్రభుత్వ మానసిక ఆరోగ్య సంస్థ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించాయి. ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దేశంలో డిమెన్షియా పట్ల అవగాహనతో పాటు బాధితలకు చికిత్స అందించే విస్తృత యంత్రాంగం అవసరమన్నారు. గీతం ఆసుపత్రిని డిమెన్షియా ఫ్రెండ్లీ ఆసుపత్రిగా తీర్చి దిద్దుతామన్నారు.కార్యక్రమంలోడిఐఎ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమణి సుందరం, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు. డెమ్‌కాన్-2025 జాతీయ సమావేశాలకు దేశంలోని వైద్యులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, విద్యార్థులు, ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, సంరక్షకులు, వృద్ధుల సంరక్షణ సంస్థలతో సహ దాదాపు 800 మంది ప్రతినిధులు హాజరయ్యారు.




## టీచర్ నుంచి హోమ్ మంత్రిని చేసిన
# నియోజకవర్గ వాసులకు జన్మాంతరం రుణపడి ఉంటా









**- రాష్ట్రహోం శాఖమంత్రి వంగలపూడి అనిత**
**- త్వరలో పేట పట్టణ ప్రధాన రహదారి విస్తరణ పనులు**
**- సెంటర్ లైటింగ్ సహా ప్రధాన రహదారి విస్తరణకు నిధులు మంజూరు**
**- రహదారి ఇరువైపులా ఆక్రమణ తొలగింపునకు హోం మంత్రి ఆదేశం**

**పాయకరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

టీచర్ నుంచి రాష్ట్ర హోమ్ మంత్రిని చేసిన పాయకరావుపేట నియోజకవర్గ వాసులకు జన్మాంతరం రుణపడి ఉంటానని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్,పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు ల ఆధ్వర్యంలో ఎంపీపీ పార్వతి తాతారావు అధ్యక్షతన స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆమె కూటమి పార్టీల శ్రేణులు, ఉపాధ్యాయులతో కలిసి ఉన్నత పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత హోమంత్రి ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన తల్లి దండ్రులను మనసారా ఎంతో ఆప్యాయత అనురాగంతో పలకరించిన మీద టవారి బాగోగులు, కష్ట సుఖాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత హోమ్ మంత్రి అనిత ఇందులో పాల్గొన్న విద్యా కుసుమాల చెంతకు వెళ్లి వారి చదువు సంధ్యల తీరు తెన్నులు, విద్యాభ్యాసం విధానం,సంస్కరణలు, మెలకువలు సహా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత ఆమె సరస్వతీ పుత్రులతో మమేకమై వారితో సెల్ఫీలు తీసుకుంటూ ఎంతో ఆదరణ ఆప్యాయతతో పలకరిస్తూ విద్యార్థుల మధ్య కలియ తిరగడాన్ని వీక్షించిన సబికులు ఆద్యంతం సెబాష్ హోమ్ మినిస్టర్ అంటూ ఒకింత ఆనంద పరవసులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అని తమాట్లాడుతూ ఒక టీచర్ నుంచి రాష్ట్ర హోం మంత్రిని చేసిన పాయకరావుపేట వాసుల ఆత్మీయ ఆదరణ అభిమానం ఎన్నటికీ మరువజాలన్నారు. నియోజకవర్గ వాసుల రుణం తీర్చుకుంటానన్నారు. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న పాయకరావుపేట పట్టణ ప్రధాన రహదారి విస్తరణకు నిధులు మంజూరైనట్లు తెలియజేశారు. త్వరలోనే సెంటర్ లైటింగ్ సహా రహదారి విస్తరణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడటంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందనారు. శనివారం నో బ్యాగ్ డే ను టీచర్లు తప్పక అమలు చేయాలని సూచించారు.పిల్లలు శనివారం ఉల్లాసంగా గడపాలని అన్నారు. విద్య కేవలం మార్కుల వరకే పరిమితం కాకుండా విలువలతో కూడిన విద్యాభ్యాసం ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పాకలపాటి రవిరాజు, జడ్పిటిసి లంక సూరిబాబు, రాష్ట్ర కాపుకార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, శ్రీరాం పురం పాయకరావుపేట పిఎసిఎస్ చైర్ పర్సన్లు చిక్కాల శ్రీనివాసరావు,దేవరపు రాజబాబు, నియోజకవర్గ టిడిపి మహిళ విభాగం కన్వీనర్ మల్లిపెద్ది రమాకుమారి,ఆపార్టీ సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణరావు,దేవరపు ఆనంద్,కూటమిపార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తహసిల్దార్ ఎస్పఏ మహేశ్వరరావు, ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో కే. డేవిడ్,ఎంఈఓలు జివన్ గాంధీ, రమేష్ బాబు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి:ఎంపిడిఓ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో అన్ని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల పరిషత్ ప్రత్యేక అధికారి విజయ కోరారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.చైతన్య ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తో పదవ తరగతి ఫలితాలు పై సమీక్ష నిర్వహించారు గత ఏడాది కంటే మెరుగైన ఉత్తీర్ణత శాతాన్ని సాధించే దిశగా కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆమె మాట్లాడుతూ 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక తప్పనిసరిగా అమలు చేయాలని దీనిపై జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఆయా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ప్రగతిపై పరిశీలన చేస్తామని, ఆమె పేర్కొన్నారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి కే నరేష్, రుత్తల నాగన్న దొర, సీనియర్ ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు, ఆయా పాఠశాలల విద్యా ప్రగతి గురించి అమలు చేస్తున్న కార్యక్రమాలను వారికి వివరించారు. కార్యక్రమంలో పలువురు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలాజీ ,శ్రీలక్ష్మి, చిన్న తల్లి బషీర్ ఖాన్ ,సంధ్యారాణి,వరలక్ష్మి, ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు రూ,55వేలు ఆర్థిక భరోసా

**మాకవరపాలెం డిసెంబర్ 6 ప్రభాతవార్త**



అగ్ని ప్రమాదంలో నివాసగృహం దగ్ధమై సర్వం కోల్పోయిన కుటుంబానికి నేనున్నా నంటూ స్థానిక టిడిపి నాయకులు మళ్ల జయబాబు ముందుకొచ్చారు. మండలంలోని జి.కోడూరులో అగ్ని ప్రమాద జరిగిన విషయం తెలిసిందే. ప్రమాద సంఘటనపై స్పందించిన టిడిపి నాయకులు జైబాబు వెంటనే గ్రామ పెద్దలతో కలిసి కుటుంబానికి నిత్యవసర సరుకులు ఏర్పాటుచేసి ఆదుకొని నిలిచారు. అంతేకాకుండా విశాఖపట్నంలోని నావెల్ డాక్ యార్డ్ ఉద్యోగులు ఆధ్వర్యంలో నడుస్తున్న గ్రామీణ చైతన్య సమితి ద్వారా రూ. 55000 ఆర్థిక సహాయాన్ని ఇప్పించారు. ఈ మేరకు శనివారం మాకవరపాలెం తాసిల్దార్ బి.వెంకటరమణ చేతుల మీదుగా అగ్ని బాధితులు ఉలంపర్తి అప్పయ్యమ్మ,రాజేశ్వరి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన అప్పయ్యమ్మ చెందిన కమ్మరిల్లు విద్యుత్ ప్రమాదంలో దగ్ధమైన విషయం తెలిసిందే అన్నారు. ప్రభుత్వపరంగా తక్షణ సహాయం అందించడం జరిగిందన్నారు. కుటుంబ పరిస్థితిని గ్రామీణ చైతన్య సమితి దృష్టికి తీసుకెళ్లి వారిచే రూ. 55,000 నగదు రూపంలో ఆర్థిక సహాయం చేయడం పట్ల జయ బాబు కృషి ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు పెంటకోట మహాలక్ష్మి నాయుడులను తాసిల్దార్ అభినందించారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: కమిషనర్

**ఎలమంచిలి డిసెంబర్ 6, ప్రభాతవార్త**



పట్టణంలోని రాళ్లచెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పరిసరాలను పరిశుభ్రం చేశారు. తుప్పలను పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వర్కర్లు చెత్తను సేకరించేవారికి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ విజయకుమార్, మున్సిపల్ ఏఈ నానాజీ, మున్సిపల్ సిబ్బంది ,మెప్మా సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు అంతా కృషి చేయాలి

**పాయకరావుపేట,డిసెంబర్ 6 ప్రభాతవార్త**



నవ భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి,ప్రముఖ న్యాయ వాది,గొప్ప ఆర్థికవేత్త,సంఘ సంస్కర్త,గొప్ప రాజకీయ వేత్త,భారత రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షులు,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అంతా కృషి చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు కృష్ణ స్వరూప్ విజ్ఞప్తి చేశారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్బంగా శనివారం ఆయన ఆ పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ నగర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించ్చారు. ఈ సందర్బంగా జాతీయ డిబిపి అధ్యక్షులు కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ ఆధునిక భారతావనిలో సమ సమాజ నిర్మాణం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని ప్రస్తుతించారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని లిఖించి ఈ దేశ పౌర సమాజానికి అందించిన డాక్టర్ అంబేద్కర్ సేవలను ఎన్నటికీ మరువ జాలమన్నారు. మానవ హక్కుల ఉద్యమ పితామహుడు డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో అంతా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు అంబేద్కర్ రాజ్యాంగం ను రక్షించికుందాం దేశాన్ని కాపాడుకుందాం అంటూ నినాదాలు చేసారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు,ఆపార్టీ రాష్ట్ర నాయకురాలు దాసరి అన్నపూర్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రామచంద్రరావు, అసెంబ్లీ ఇంచార్జ్ సాకా రాధా కృష్ణ,పట్టణ శాఖ అధ్యక్షులు చిరుకూరి అర్జున్, కార్యదర్శి గంటా, లోవరాజు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు బోడపాటి లక్ష్మీ,మాల మహానాడు ఆపార్టీ నాయకులు జెక్కల సూరిబాబు, పెనుపోతుల సరస్వతి, వి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా నగర్‌లో మౌలిక సదుపాయాలు శత శాతం పూర్తి చేస్తా
### - ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు

**చోడవరం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



చోడవరం మండలం చోడవరం గ్రామపంచాయతీ ద్వారకా నగర్ లో శనివారం ఉదయం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు పర్యటించారు ఈ సందర్భంగా ఆయన అన్ని వీధులు తిరిగి ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ సిమెంట్ రోడ్లు, కాలువలు, వీధి విద్యుత్ దీపములు, మంచినీటి పబ్లిక్ కొళాయిలు ఏర్పాటు చేసి శత శాతం పూర్తి చేస్తానని గట్టిగా భరోసా ఇచ్చారు. మౌలిక సదుపాయాలు విషయంలో సమస్యలు లేకుండా పూర్తి చేస్తామని చెబుతూ అధికారులను ఆదేశించారు. వచ్చే జనవరి కల్లా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ద్వారకా నగర్ ప్రజలు నా కుటుంబ సభ్యులని వారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. చోడవరం మండలంలో ద్వారకా నగర్ ను ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దాలన్నదే నా ధ్యేయమని అలాగే కోపరేటివ్ కాలనీ, లక్ష్మీపురం రోడ్లో శ్రీనివాసనగర్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎండిఓ శాంతారాం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, ఎక్స్ ఎంపీపీ గూనురు వెంకట సత్యనారాయణ (పెదబాబు), టౌన్ పార్టీ అధ్యక్షుడు ఎర్రంశెట్టి చిన్న, హాస్పిటల్ కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, వార్డు మెంబర్ టి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లిబాబు, బాలి బోయిన దేవుళ్ళు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, విస్సు, గూనురు ప్రభాకర్, కార్తీక్, కొట్టాపు రూపా దేవి చిన్న, మాజీ ఏపీపీ గొర్లె కృష్ణవేణి, గొర్లె సుధాకర్, గండి నాయుడు, మాదిరెడ్డి జోగి నాయుడు, సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలి - పిల్లా రమాకుమారి

**ఎలమంచిలి డిసెంబర్ 6, ప్రభాతవార్త**



పట్టణంలోనే గుర్రప్ప కళ్యాణమండపంలో శనివారం ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయుట కొరకు మళ్ల కొండబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి పాల్గొని మాట్లాడుతూ ఎలమంచిలి పట్టణంలో ఉన్న ప్రముఖులందరూ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఇది ఏ ఒక్కరితోనూ సాధ్యం కాదని అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని అప్పుడే ఇది ఫలిస్తుందని అన్నారు. ఇలాంటి సమావేశాలు తరచు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిలోనూ చైతన్యం వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. రెవెన్యూ ఏర్పాటు డివిజన్ కోసం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తో స్వయంగా మాట్లాడానని అందరూ పోరాటం చేస్తున్నారు నేను కూడా నీకు సహాయపడతానని తెలిపారని అన్నారు. ఎంపీ సీఎం రమేష్ కూడా వినతిపత్రం ఇవ్వాలని సూచించారు. సోమవారం కలెక్టర్ కు డివిజన్ ఏర్పాటుకై వినతిపత్రం ఇచ్చేందుకు అందరూ కలిసికట్టుగా వెళ్దామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తాసిల్దార్ వరహాలకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కరణం శ్రీహరి,తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, వైస్ ఎంపీపీ బెజవాడ నాగేశ్వరరావు, ఆడారి చిన్న, మాజీ ఎంపీపీ బోద్ధపు ఎర్రయ్య దొర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటారు సాంబశివరావు, విశ్రాంతి ఉద్యోగులు సోమేశ్వరరావు, ఆడారి జగన్నాథం, బిజెపికి చెందిన నాయకులు పప్పు ఈశ్వరరావు, పిట్ట దాసు బాబు, ప్రముఖ పారిశ్రామికవేత్త చార్టెడ్ అకౌంట్ బండారు సత్య బంగారు శెట్టి, దాసరి కుమార్, ఎల్లపు రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ప్రశాంతతకు ఎంతో ఉపయోగకరం
### - ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, డిసెంబర్ 6, ప్రభాతవార్త**





పట్టణంలోని స్థానిక ఇండోర్ స్టేడియం, క్రీడా మైదానాన్ని ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండియా ఇండోర్ స్టేడియం చుట్టుపక్కల ప్రాంతం ఒకవైపు తుప్పలు, మరొకవైపు జనరేటర్లు ఉండటం గమనించిన ఎమ్మెల్యే ఇక్కడ వీటిని పెట్టేందుకు మీకు ఎవరు అనుమతులు ఇచ్చారంటూ ప్రశ్నించారు. దీంతో ఆ ప్రాంగణంలోని జనరేటర్లు పెడుతున్నవారు నెలకు 8000 రూపాయలు చెల్లిస్తున్నామంటూ ఎమ్మెల్యేకు తెలుపగా, ఎవరికి చెల్లిస్తున్నారంటూ. ఇండోర్ స్టేడియాన్ని ఎవరు ఆధీనంలో ఉందంటూ అక్కడే వారిని ప్రశ్నించుగా జిల్లా క్రీడా సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాఫ్ కోచ్ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అనంతరం ఇండోర్ స్టేడియంలోని ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ షటిల్ ఆడుతున్న క్రీడాకారులతో కాసేపు ముచ్చటించారు. క్రీడాకారులను వసతులు ఎలా ఉన్నాయి అంటూ అడగగా పావురాలు వచ్చి ఇక్కడ ఉండడంతో కొద్దిగా ఇబ్బంది పడుతున్నామని, స్టేడియంలో రంగు వలన క్రీడ ఆడేటప్పుడు స్పష్టత ఉండటం లేదని కలపడంతో క్రీడా సంస్థ వేసిన రంగు కదా అని అన్నారు. అనంతరం గ్రౌండ్ లోని హాకీ ఆడుతున్న క్రీడాకారులతో కాసేపు మచ్చటించి, క్రికెట్ క్రీడాకారులతో ఆడారు. అనంతరం రాష్ట్రంలో హాకీ అంటే ఎలమంచిలి ప్రాంతం గుర్తు వస్తుందని అలాంటి ఎలమంచిలి పట్టణంలోని హాకీ క్రీడాకారులకు తరఫు క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొటారు నరేష్, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## మత్స్యకారులకు మోటార్ ఇంజన్లు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం కింద పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామానికి చెందిన 10 మంది మత్స్యకారులకు 40 శాతం రాయితీపై మంజూరైన మోటార్ ఇంజిన్లను జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ సమక్షంలో లబ్ధిదారులకు శనివారం అందజేశారు నక్కపల్లి లో ఉన్న హోం మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చైతన్య, పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, నక్కపల్లి మండల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పి. ఎ .సి.ఎస్ అధ్యక్షులు వెలగ శ్రీను, గోసల తాతారావు, నానేపల్లి రాఘవ, మెరుగు నాగేశ్వరరావు, కురందాసు నూకరాజు, మత్స్యకార నాయకులు పిక్కి గంగరాజు, సత్తయ్య, కొర్లయ్య, కోదండరావు, సిరిపిల్లి అప్పలరాజు, జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ, మండల మత్స్యశాఖ అధికారి స్మృతి పాల్గొన్నారు.

## మన దేశానికి ఒక మణిరత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్: "కోసూరి"

**నక్కపల్లి ,ప్రభాతవార్త**

భారతదేశానికి మణిరత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి జిల్లా కమిటీ సభ్యులు కోసూరి శ్రీనివాసరావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా స్థానిక సామాజిక భవనం వద్ద శనివారం అంబేద్కర్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో విగ్రహానికి ఉప సర్పంచ్ వీసం రాజు,కోసూరు శ్రీనివాసరావు,జై భీమ్ సభ్యులు, నాయకులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మట్టి నమూనాల విశ్లేషణ ఆధారంగా సమతుల్యమైన ఎరువులు వాడాలి
### - వ్యవసాయ అధికారిణి "తులసి మణి"

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**





ప్రపంచ నేల దినోత్సవం లో భాగము గా మట్టి నమూనాల విశ్లేషణ ఆధారం గా సమతుల్యమైన ఎరువులు వాడాలి అని రైతులకు దోసలపాడు, గుళ్ళిపాడు, ఉద్దండపురం , చిన దొడ్డి గళ్ళు గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి తులసీమణి మాట్లాడుతూ పంటలకు సిఫార్సు చేసిన ఎరువులు వాడాలని కోరారు. ఇంచార్జి వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఆహార భద్రత, ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలు, మానవ శ్రేయస్సు కోసం ఆరోగ్యకరమైన నేల యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. మండలం లో సుమారు అన్ని గ్రామాల్లో 950 మట్టి నమూనాలు తీసి ఆయా రైతులకు ఆయా ఆర్ ఎస్ కె సిబ్బంది ద్వారా ఇచ్చి యన్నారు. అనంతరం రైతులకు సూక్ష్మ పోషకాలు జింక్ సల్ఫేట్ అవశ్యకత ఉపయోగం వివరించి జింక్ సల్ఫేట్ చిలేటెడ్ జింక్ నీ 100 రాయితీ పై రైతులకు పంపిణీ చేశారు.ఈ క్షేత్ర పర్యటన సాయిల్ హెల్త్ కార్డుల అవగాహన కార్యక్రమాల్లో వ్యవసాయ అధికారి,ఏ ఈ ఓ లు సత్యనారాయణ,సాయి కుమారి,వ్యవసాయ సహాయకులు శిరీష,లావణ్య,ప్రశాంతి ,వందన, రూప రైతులు పాల్గొన్నారు.

# ముగిసిన అయ్యప్ప తీర్థ ప్రయాణం

**- 23 పుణ్యక్షేత్రాల్లో దర్శన భాగ్యం.!**
**- సురక్షితంగా చేరుకున్నాం: "గురుస్వామి దెందుకూరి"**










**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

కోటవురట్ల మండలం కోటవురట్ల పట్నంలో గత 27 సంవత్సరాలుగా గురుస్వామి ప్రస్తుతం నక్కపల్లి మండల పరిషత్ ఏవో గా ఉన్న దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దీక్షపరులు చేపట్టిన 23 పుణ్యక్షేత్రాల దర్శనాల కలువుకొని అయ్యప్ప స్వామి గుడికి చేరుకొని దీక్ష ముగింపు కార్యక్రమం ఘనంగా ముగిసింది ఈ సందర్భంగా దెందుకూరు సీతారామరాజు తో పాటు మాల ధారణ ముగించిన భక్తులు మాట్లాడుతూ దీక్ష ముగింపు సందర్భంగా 23 పుణ్యక్షేత్రాలు దర్శనం ఎంతో దైవ అనుభూతిని కలిగించిందని స్వామి అనుగ్రహంతో ప్రత్యేక బస్సులో బయలుదేరిన దీక్షపరులు క్షేమంగా ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా గృహాలకు చేరుకోగలిగామని సంతోషం వ్యక్తం చేస్తూ వారి దీక్షకు 23 పుణ్యక్షేత్రాలను చూసేటట్లు స్వామి అనుగ్రహం పొందేటట్లు ధైర్యంతో ముందుకు నడిపించిన గురు స్వామి దెందుకూరు సీతారామరాజుకు దీక్షాపరులందరం రుణపడి ఉంటామని దీక్ష ముగించిన స్వాములు ఈ సందర్భంగా తెలిపారు. అన్నవరం శ్రీ సత్యదేవుడు కోటప్పకొండ , శ్రీ పరమేశ్వరుడు , శ్రీ శైలం శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక అమ్మ, మహానంది శ్రీ మహానందీశ్వరస్వామి , మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి , శ్రీ ధర్మస్థలి శ్రీ మంజునాథస్వామి , శ్రీ రంగపట్నం శ్రీ మహా విష్ణువు , మైసూర్ శ్రీ చాముండేశ్వర దేవి, మైసూరు ఫెలసూ గురువాయూర్ శ్రీ శ్రీ కృష్ణమూర్తి , చోట నిక్కర్ శ్రీ శ్రీ అమ్మభగవతి, ఎరుమేలి శ్రీ అయ్యప్ప స్వామి , పం భపంబ వినాయక స్వామి, శబరిమలై శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి, త్రివేంద్రం శ్రీ అనంత పద్మానాభ స్వామి, కన్యాకుమారి శ్రీ కన్యక పరమేశ్వర దేవి , రామేశ్వరం శ్రీ రామనాథస్వామి, తిరుచందురు శ్రీ సుబ్రమణ్యస్వామి, మదురై : శ్రీ శ్రీ మీనాక్షి దేవి, శ్రీరంగం: శ్రీ రంగనాథస్వామి, 20. అరుణాచలం : శ్రీ అరుణాచాలా శివ, తిరుమల : శ్రీ వెంకటేశ్వరస్వామి , విజయవాడ: శ్రీ కనకదుర్గమ్మ , ద్వారక తిరుమల : శ్రీ వెంకటేశ్వర స్వామి, దర్శనాలతోపాటు అనుసంధానమైన నదులు తుంగభద్ర నది: మంత్రాలయం, నైరావతి నది: ధర్మస్థలి, కావేరి: శ్రీ రంగపట్నం , పంబ నది: శబరిమలై, కృష్ణ నది: విజయవాడ , రామేశ్వరం: సముద్ర స్నానం, నూతులు స్నానాలు, ధనుష్ కోటి : సముద్రాలు, ధర్మస్థలి దట్టమైన అడవులు కొండల్లో పెద్ద ఘాట్ రోడ్డు లో ఉంది, చాల పెద్ద కోవెల ఈ సంవత్సరం యాత్రలో నూతనంగా ఇంత పెద్ద క్షేత్రం చూడగలిగామని సంతోష వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం మేము తిరిగిన పుణ్యక్షేత్రాల్లో తిరుమల చాలా చాలా హైలైట్ గా చూసాం ,కొంత క్యూ లైన్ లో ఇబ్బంది పడిన సరే నిజరూప దర్శనం భాగ్యం మాకు ఆ స్వామివారు అందజేశారని సంతోషం వ్యక్తం చేశారు అది మా అందరికీ కూడా గొప్ప అవకాశం గా మేము భావిస్తున్నాం ఇన్ని క్షేత్రాలు, తీర్థాలు మాకు చూపించి మమ్ములను తిరిగి పీఠానికి చేర్చిన మా గురు స్వామి డి. సీతారామరాజుకి శతకోటి వందనాలు తెలుపుకుంటున్న 2025 స్వాముల బృందం ఆనందంతో చెప్పారు.




# లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులకు ఒక్కొక్కరికి రూ. లక్ష ఆర్థిక సహాయం:ఎస్పీ

**పాడేరు,డిసెంబర్ 6, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామ రాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్, గతంలో మావోయిస్ట్ పార్టీలో పనిచేసి 2022 2023 సంవత్సరాలలో అల్లూరి జిల్లా పోలీసుల ముందు స్వచ్ఛందంగా లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టు పార్టీ సభ్యులకు ఆర్థిక సహాయం మరియు పునరావాసం కల్పించటంలో భాగంగా ఒకొక్క మావోయిస్ట్ సభ్యులకు రూ.1 లక్ష చొప్పున 3లక్షల చెక్కులను ఎస్పీ అమిత్ బర్దర్ చేతుల మీదుగా పాడేరు ఎస్పీ కార్యాలయంలో శనివారం అందజేశారు. లబ్ది పొందిన వారి వివరాలు: వెట్టి దుర్గ,పీఎం దంతేవాడ జిల్లా, ఛత్తీస్గఢ్ రాష్ట్రం. (రివార్డ్ రూ.1 లక్ష), కిల్లో ఇందు అలియాస్ భారతి అలియాస్ గెమ్మెలి భారతి, పీఎం, జామిగూడ పంచాయతీ, పెదబయలు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా. రివార్డ్ రూ.1 లక్ష, వంతల గంగి,పీఎం , ఇంజరి పంచాయతీ, పెదబయలు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా. రివార్డ్ రూ.1 లక్ష రూపాయలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న ఇతర మావోయిస్టు సభ్యులు కాలం చెల్లిన మావోయిస్ట్ పార్టీ సిద్ధాంతాలను, తుపాకులను మరియు హింసామార్గాన్ని విడనాడి ప్రభుత్వం వద్ద లొంగిపోవాల్లని ఎస్పీ పిలుపు నిచ్చారు. జనజీవన స్రవంతిలో కలిసి ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి పునరావాస కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని అయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ సేవలు అభినందనీయం

- బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి

**హుకుంపేట డిసెంబర్ 6,(ప్రభాతవార్త**




గిరిజన గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) సేవలు చెయ్యటానికి ముందుకు రావడం అభినంద నీయం అని బీజేపీ జిల్లా అధ్యక్షులు, మఠం పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి అన్నారు. శనివారం మఠం పంచాయతీ ఆంధ్ర వనవాసీ బాలికల విద్యార్థి నిలయం వద్ద హుకుంపేట జ్ఞాన సాగర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు మఠం పంచాయతీ లో నిర్వహించే ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, అనంతరం ఆమె మాట్లాడుతూ హుకుంపేట జ్ఞాన సాగర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో తమ పంచాయతీ ప్రజలకు వివిధ అవగాహన కార్యక్రమాలు కల్పనకు ఎన్ ఎస్ ఎస్ వాలింటర్స్ ముందు కు రావడం శుభ పరిణామం గా భావిస్తున్నాం అన్నారు, వారం రోజుల పాటు జరిగే సేవా కార్యక్రమాల్లో ప్రజలను, యువతను భాగస్వామ్యం చేస్తూ ముందుకు సాగుదాం అని అన్నారు, అనంతరం హుకుంపేట జ్ఞాన సాగర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాలతీ పట్నాయక్ మాట్లాడుతూ నేటి నుంచి వారం రోజుల పాటు మఠం పంచాయతీ లోని తొమ్మిది గ్రామాల్లో విస్తృత సేవలు నిర్వహిస్తామని పేర్కొన్నారు, ఎన్ఎస్ఎస్ వాలింటర్స్ స్వచ్ఛ భారత్, నిరక్షరాస్యులకు విద్యపై అవగాహన, బాల్యవివాహాల నిర్మూలన, వంటి అంశాల పై అవగాహనా కల్పిస్తారని అన్నారు, ఈ కార్యక్రమం లో ఆంధ్ర వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం ప్రతినిధి అప్పమ్మ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు,ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 3 ప్రోగ్రాం అధికారి రవి కిరణ్, స్థానిక జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పాడేరు శ్రీ సత్యసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్,వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ప్రతినిధులు సాయి ప్రసాద్, దుర్గ, దేవి, ఎన్ఎస్ఎస్ వాలింటర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పద్మాపురంలో డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం శంకుస్థాపన

**అరకులోయ, డిసెంబర్ 6, (ప్రభాతవార్త**



అరకులోయ మండలం పద్మాపురం మేజర్ పంచాయితీ పద్మాపురం గ్రామం లో శనివారం పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులు 3 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో 50 మీటర్ల డ్రైనేజీ నిర్మాణానికి అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, పద్మాపురం మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత తో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులు డ్రైనేజీ నిర్మాణం ను నాణ్యతగా జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న స్థానిక పద్మాపురం మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండలం జెడ్పీటీసీ శెట్టి రోషిణి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణిక్య, అరకులోయ వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు స్వాబి రామ్ మూర్తి, ఉమ్మడి విశాఖ జిల్లా వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కమ్మిడి అశోక్, అరకులోయ మండలం వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, అరకులోయ మండల వైసీపీ మండల కార్యదర్శి కొర్ర అర్జున్, మండల వైసీపీ ముఖ్య నేతలు పరిక రాజ్ కుమార్, జన్ని అర్జున్, కిల్లో జగన్, గరం పూర్ణ, కామేష్, పాంగి నగేష్, పెట్టెలి శుక్ర, జన్ని మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోటీపడైనా సరే.. విజయవంతమై తీరాలి మరి..!

- మెగా పిటీఎం ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాలు

**కొయ్యూరు నవంబర్ 6 (ప్రభాతవార్త**



పోటీ పడైనా సరేనే... విజయమే తమవ్వాలి మరి.. అనే చందంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం పలు పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాన్ని ఆయా పాఠశాలల యాజమాన్యాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాయి. మండలంలోని కొయ్యూరు బాయ్స్1, బాయ్స్2, మంప, రాజేంద్రపాలెం, వై ఎస్ పాకలు, రావణాపల్లి, పెదమాకవరం, నడింపాలెం, శరభన్నపాలెం, చిట్టింపాడు, డౌనూరు, కొమ్మిక, యు. బీడిపాలెం, బలకబడి, మఠం భీమవరం మొదలగు ఆశ్రమ పాఠశాలలతో పాటు కొయ్యూరు గురుకుల పాఠశాల, కశరపాడు గురుకుల కళాశాల , రాజేంద్రపాలెం కేజీబీవీ, కొయ్యూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల, బాలారం ఏకలవ్య, జెడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు, అన్ని ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన ఈ పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాల్లో పోటీ తత్వం కనిపించింది. పాఠశాల ఆవరణలను చక్కగా అలంకరించుకోవడంతోపాటు, విద్యార్థులచే ప్రదర్శించిన సంప్రదాయ నాటికలు, నృత్య ప్రదర్శనలు తల్లిదండ్రులను, చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులకు ఇచ్చిన విందు లో కూడా యాజమాన్యాలు పోటీపడిమరీ, చక్కని వంటకాలను అందించారు.అధికారులు ఆదేశించారు కదా అని, ఏదో మొక్కుబడిగా కార్యక్రమాలను నిర్వహించకుండా, పాఠశాల యాజమాన్యాలు పోటీ తత్వంతో వంధన వాతావరణంలో నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ ఆత్మీయ సమావేశాలు నూతన ఉత్సాహాన్ని నింపాయనడంలో సందేహం లేదు.

## హాస్టల్స్లో సెక్యూరిటీ గార్డు ఉద్యోగం ఇప్పిస్తామంటూ లక్షలు వసూళ్లు: నమ్మవద్దంటూ టిడిపి నాయకులు విజ్ఞప్తి

**పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త**

పాడేరు నియోజకవర్గంలో కొందరు వ్యక్తులు హాస్టల్స్ లో సెక్యూరిటీ గార్డు ఇప్పిస్తామని ఒక్కొక్క వ్యక్తుల దగ్గర నుండి లక్ష రూపాయలు డబ్బులు వసూలు చేస్తున్నారని రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, పాడేరు నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు లకే పార్వతమ్మ, నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి డిప్పాల వెంకట కుమారి, తెలుగుయువత అధ్యక్షుడు డప్పోడి వెంకటరమణ, తెలుగు మండల పార్టీ అధ్యక్షులు రేగం కొండబాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డబ్బులు తీసుకుని ఔట్సోర్సింగ్ సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి సెక్యూరిటీ గార్డ్ యూనిఫామ్ కూడా ఇచ్చి ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ దగ్గర స్కూల్ హెచ్ఎం దగ్గర పంపిస్తున్నారనీ వారు తెలిపారు.ఈ విషయమై గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు దృష్టికి తీసుకెళ్లగా సెక్యూరిటీ గార్డ్ నియామకాలు ఎటువంటి సమాచారం గవర్నమెంట్ దగ్గర నుండి ఏ రకమైనటువంటి సమాచారం రాలేదాని డి డి స్పష్టం చేశారని తెలియజేసారన్నారు. మధ్యలో దళారులు గిరిజన నిరుద్యోగ యువత యువకులకు మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్నారనీ టిడిపి నాయకులు ఆరోపించారు.ఎటువంటివి ఎవరు నమ్మొద్దు.. ఇది బోగస్ వీరిపై తక్షణమే చర్య తీసుకోవాలని రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి బొర్రా విజయ రాణి గారు పాడేరు నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు లకే పార్వతమ్మ గారు నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి డిప్పాల వెంకట కుమారి గారు తెలుగుయువత అధ్యక్షుడు డప్పోడి వెంకటరమణ తెలుగు మండల పార్టీ అధ్యక్షులు రేగం కొండబాబు డిమాండ్ చేసారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు డిగ్రీ విద్యార్దులు ఘన నివాళి

**పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కళాశాల అధ్యాపకులు,సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఘనంగానివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ నోడల్ ఆఫీసర్ జీ.గౌరీ శంకర్రావు, అధ్యాపకులు,విద్యార్దులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న సహచరుడికి స్నేహితుల ఆపన్నహస్తం

**వి.ఆర్.పురం,డిసెంబర్ 6,ప్రభాతవార్త**



బ్రెయిన్ స్ట్రోక్ కు గురై అనారోగ్యంతో తీవ్ర ఇబ్బంది పడుతున్న చిన్ననాటి తమ సహచరుడికి, స్నేహితులు రూ 26 వేల రూపాయలు ఆర్థిక చేయుతను అందించి, తామున్నామని భరోసాకల్పించారు. ఇందుకు సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. వి.ఆర్.పురంకు చెందిన ముంజపు.శ్రీహరి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అనారోగ్యం పాలై తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. బాధితుడి తో కలిసి వి.ఆర్.పురం జిల్లా పరిషత్ పాఠశాలలో 2005వ సంవత్సరం పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు, కష్టకాలంలో ఉన్న తమ స్నేహితుడు శ్రీహరి చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని భావించారు. ఆలోచన వచ్చిందే తడువుగా చేయి చేయి కలిపి 26 వేలు పోగుచేసి, శనివారం బాధితుడి ఇంటికి వెళ్ళి నగదు, పండ్లు, ఫలాలు అందించారు. ఈ సందర్భంగా వారు తమ సహచరుడి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోట్ల.అప్పాజీ, ముంజుపు.నాగేశ్వరావు, ముత్యాల.నాగరాజు, నందివాడ.రామకృష్ణ, ముత్యాల.నాగమణి, కోట్ల.రాజు తదితరులు పాల్గొన్నారు.

## డా. బాబాసాహెబ్ అంబేద్కర్కి నివాళులు అర్పిస్తున్న ఎస్టీ చైర్మన్

**రంపచోడవరం డిసెంబర్ 6 ప్రభాతవార్త**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బుజ్జి రెడ్డి రంపచోడవరం అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం శ్రీరామ్ కుమార్ (పండు) ఆధ్వర్యంలో పేదలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సర్పంచ్ మంగ బొజ్జయ్య మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించి భారత రాజ్యాంగ పితామహుడుగా పేరు పొందారని అన్నారు. అంటరానితనం కొలవివక్ష వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడారని, ఆర్థిక వేత్త మరియు న్యాయవాదిగా దేశానికి విశేష సేవలు అందించారని అన్నారు. స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్రా న్యాయ శాఖ మంత్రిగా కూడా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదే రామచంద్రరావు, రమణ, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జల్లేపల్లి రామన్నదొర, జయకర్, బోండ్ల, వరప్రసాద్, తుమ్మల నాగేశ్వరరావు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు

## ఎంపీపీఎస్ పాఠశాలలో అంబేద్కర్కు ఘన నివాళి కార్యక్రమం

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



డిసెంబర్ 6 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలంలోని సెల్లుం ఫుట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భోజన విరామం సమయం లో బాబా సాహెబ్ అంబేద్కర్ ఫొటో కు పూల మాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యం.ధర్మా రావు, ఆర్.కామేశ్ మాట్లాడుతూ: భారత రాజ్యాంగ నిర్మాత మరియు భారతదేశ గొప్ప సామాజిక సంస్కర్తలలో ఒకరైన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం డిసెంబర్ 6న మహాపరినిర్వాన్ దివస్ గా జరుపుకోవడం ప్రధానమన్నారు. నివాళులు అర్పించి, భారత రాజ్యాంగ రూపశిల్పిగా సామాజిక సంస్కర్తగా ఆర్థికవేత్తగా న్యాయవేత్తగా ఆయన చేసిన సేవలను స్మరించుకోవా అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న మహారాష్ట్రలోని నాగ్పూర్లో లక్షలాది మంది అనుచరులతో బౌద్ధ మతాన్ని స్వీకరించిన వెంటనే తన చివరి మాన్యుస్క్రిప్ట్ "ది బుద్ధ అండ్ హిజ్ ధమ్మా" ని పూర్తి చేసిన మూడు రోజుల తర్వాత, బాబా సాహెబ్ అంబేద్కర్ 6 డిసెంబర్ 1956న ఢిల్లీలోని తన ఇంట్లో నిద్రలోనే మరణించారు.7 డిసెంబర్ నాడు దాదర్ చౌపటీ బీచ్లో బౌద్ధ దహన సంస్కారాలు నిర్వహించబడ్డాయన్నారు.70వ మహాపరినిర్వాన్ దివస్ ఈ విధంగా జ్ఞాపకార్థ దినంగా మాత్రమే కాకుండా, డాక్టర్ అంబేద్కర్ నేతృత్వంలోని సమానత్వం, సోదరభావం మరియు సామాజిక న్యాయం యొక్క రాజ్యాంగ విలువలను నిలబెట్టుకోవడంలో మన సమిష్టి బాధ్యతను గుర్తుచేస్తుంది అని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు రమ్యశ్రీ, కవిత, ఇందు, పర్ణిత, మంజునాథన్, నందినికి, జానుశ్రీ, అరుణ అంబేద్కర్ జీవితం లో ప్రధాన ఘట్టాలను గుర్తు చేసుకుంటూ తమ ప్రసంగాలలో, పాటలలో, తమ ప్రదర్శన ద్వారా తెలియ పరిచారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని వారన్నారు.

## ముంచంగి పుట్టు మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 6, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల యుటిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక స్థానిక శారదా నికేతన్ పాఠశాలలో యుటిఎఫ్ మండల కౌన్సిల్ లో నూతన కార్యవర్గ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అల్లూరి జిల్లా శాఖ కార్యదర్శులు పి.దేముడు ఎన్నికల అధికారిగా, ఎం ధర్మారావు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సమరెడ్డి రాజు, సీసా గోపి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. గౌరవాధ్యక్షులుగా ఓ. చిన్నయ్య, సహ అధ్యక్షులుగా సిహెచ్ త్రినాధం, కే. ముక్తమ్మ, కోశాధికారిగా ఏ. ధనుపతి, ఆడిట్ కమిటీ మెంబర్ గా జి సుబ్బారావు, కార్యదర్శులుగా పి. లింగన్న, ఎస్. క్రిష్ణ, ఎస్.జయరామ్, బి. సురేష్, సిహెచ్. రఘుమణి, వి. పద్మసేన్ కే కృష్ణ మరియు మహిళా కమిటీ కన్వీనర్ గా ఏ. వెంకటేశ్వరి, ఎన్నుకోబడ్డారు. జిల్లా కౌన్సిలర్స్ గా ఎం. ధర్మారావు, ఆర్. పుండరీ, ఏ. గాసన్న, బి. త్రినాథ్, కే సూర్యనారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ముంచంగి పుట్టు మండలంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఉపాధ్యాయులతో స్నేహబంధాలతో మెలుగుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది.

## లగిశపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త**



పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల శనివారం నాలుగవ రోజు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా దత్తత గ్రామంలో లగిశపల్లి లో ముందుగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది కళాశాల సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి పలు వ్యాధులు పట్ల అవగాహన కల్పించి మెడికల్ క్యాంపు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ను సూచిస్తూ మత్తు పదార్థాలు గంజాయి నివారణ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం తగ్గించడం బాల్యవివాహాలు మొక్కలు నాటడం పర్యావరణాన్ని పరిరక్షించడం స్వచ్ఛభారత్ పలు అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ ఈరోజు గ్రామ ప్రజలకు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సచివాలయం దగ్గర రంగోలి పోటీలను నిర్వహించడమైనది. రైతులకు సీజనల్ పంట్లు మరియు వాణిజ్య పంటలపై.. అవగాహన కల్పిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలుపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి సునీత దేవి ఇవి జయలక్ష్మి పొలంటీర్లు పాల్గొన్నారు.

## కాఫీ పండ్ల రకాల బట్టి గ్రేడ్ నిర్ధారించాలి

**పాడేరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



కాఫీ పండ్ల రకాలు బట్టి గ్రేడ్లు నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. శనివారం చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్ను ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ సందర్శించారు. ఈ సందర్భంగా భాగంగా కాఫీ పండ్లను, పార్చ్మెంట్ను డ్రాయింగ్ యార్డ్స్ పరిశీలించారు. పండ్ల గ్రేడ్లు ప్రకారం పార్చ్మెంట్ మరియు డ్రాయింగ్ చేయాలని ఆదేశించారు. అరకు కాఫీకి అత్యున్నత ప్రాధాన్యత ఉందని దానికి తగినట్లుగా రైతులు కష్టపడి లాభాలు అర్జించాలని సూచించారు. ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కాఫీ ఏడి జి అప్పలనాయుడు, మాక్స్ ప్రెసిడెంట్, మ్యాక్స్ కోస అధికారి, బోర్డు మెంబర్స్, కాఫీ సిబ్బంది, ఎఫ్ సి ఎస్ పెద్దబయలు, లైసెన్ వర్కర్స్ తదిపర్లు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధి కోసమే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం:యం.ఇ.ఓ

**రాజవొమ్మంగి, డిసెంబరు 6, ప్రభాతవార్త**



విద్యాభివృద్ధిలో చేపట్టే ప్రతీ కార్యక్రమం తల్లిదండ్రులకు తెలియజేస్తూ, వారి చిన్నారులు విద్యా ప్రగతిని తెలిపేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమమే మెగా పేరెంట్స్ టీచర్స్ 3. 0 అని రాజవొమ్మంగి యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణదొర అన్నారు. గిరిజన సంక్షేమ బాలికొన్నత అశ్రమ పాఠశాలలో 5 తేదీన మెగా పేరెంట్స్ సమావేశం హెచ్. యం. సుబ్రమణ్యేశ్వరి ఆధ్వర్యంలో విద్యాకమిటీ చైర్మన్ రామలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ ను అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పరిశీలించి అభినందించారు.



ఈకార్యక్రమంలో సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి, యం. ఐ. ఓ. 1 కె. వి. వి. సత్యనారాయణ దొర, ఏ.టి.డబ్ల్యూ.ఓ కృష్ణమోహన్, యం. ఇ. ఓ. 2 టి. సూరయ్యరెడ్డి, విద్యా కమిటీ, ఉపాధ్యాయులు, 236 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు. జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత అశ్రమ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం హెచ్. యం శైలజ అధ్యక్షతన జరిగింది. హెచ్. యం. శైలజ వార్డెన్ సత్యనారాయణమ్మ, సత్యవతి, వెంకటరత్నం, రీతూ వినయ, లక్ష్మమ్మ, ఆశ, శ్రీదేవి, పద్మ, హైమ, దుర్గాదేవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు. బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రరీ, సైన్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన కిట్స్, టి.ఎల్.ఎం కిట్స్ విద్యార్థులు ప్రదర్శించారు. ఎస్ఎంసి చైర్మన్ వీరకోట సుబ్బలక్ష్మి, యం. ఇ. ఓ కె. వి. వి సత్యనారాయణ దొర, ప్రత్యేక అధికారి డా. తరుణ్ కుమార్, వార్డ్ మెంబర్ ఏసుబాబు, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, వరప్రసాద్, బొడారపు కృష్ణ, విజయబాబు, పాపారావు, బాలరాజు, సతీష్, రాజబాబు, సత్యనారాయణ, శివప్రసాద్, రమేష్, రాజబాబు, గంగన్నదొర, విద్యార్థులు,, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అన్ని పాఠశాలలో సమావేశాలు ఘనంగా జరిగాయి.

## జడ్డంగి శివాలయంలో పండుగలా శివస్వాములు విరుముడులు

**రాజవొమ్మంగి, డిసెంబరు 6, ప్రభాతవార్త**



జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద శివదీక్ష స్వాములు శనివారం విరుముడి కార్యక్రమం ఒక పండుగలా జరిగింది. ఉదయం నాలుగు గంటలు నుండే ఆలయంలో పూజలు ప్రారంభమయ్యాయి. మండలంలో అన్ని ప్రాంతాలు నుండి భారీగా భక్తులు శివాలయానికి తరలివచ్చారు. శివనామస్మరణతో ఆలయం మారు మ్రోగింది. 30 మంది శివస్వాములు విరుముడి లతో ఓం నమశివాయ అంటూ శరణుఘోషతో శ్రీశైలం యాత్రకు బయలుదేరి వెళ్లారు.

## గురుకుల కళాశాల నూతన విద్యాకమిటీ ఎన్నికలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 6, ప్రభాతవార్త**




రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో విద్యా కమిటీ ఎన్నికలు ప్రిన్సిపాల్ షీలా అధ్యక్షతన ఐదో తేదీన జరిగాయి. విద్యాకమిటీ చైర్మన్ గా కసవరాజు లోవను ఎన్నుకొన్నారు. సెక్రటరీ గా పాతర వీరబాబు, సభ్యులు మద్దూరి అమ్మాణి, కంగల కన్నయ్యమ్మ, పిట్టం నూకరత్నం, కలింకోట రాటా నిర్మలాజ్యోతి, పి. సూర్యారావు లను 250 మంది విద్యార్థినుల తల్లిదండ్రులు ఎన్నుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సమతా జ్యోషి, అధ్యాపకులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

- అంబేద్కర్ నివాళులు అర్పించిన టిడిపి డివిజన్ నాయకులు ధారెల సర్పంచ్ పాండురంగ స్వామి:

**పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రంలో జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరిగింది. అంబేద్కర్ ను ఘన నివాళి అర్పించారు . సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి మాట్లాడుతూ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న గ్రామంలో జన్మించారని అసలు పేరు భీమ్రావు రంజీ బా వాడేకల్ అన్నారు. బరోడా మహారాజు ఇచ్చిన 25 రూపాయల డబ్బులతో డిగ్రీ పూర్తి చేశారని, ఆ తర్వాత తన విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ ప్రపంచంలోనే గొప్పగా విజ్ఞాన మేదవిగా కీర్తి పొందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 32 డిగ్రీలను పూర్తి చేశారని, భారత రాజ్యాంగ నిర్మాణానికి రూపకర్తగా ప్రపంచంలో ఖ్యాతి పొందారని అన్నారు. మన దేశంలోసైమన్ కమిషన్ భారతదేశంలో 1928లో పర్యటించినప్పుడు 1930,31,32 సంవత్సరల్లో సమావేశంలో జరిగిన అంబేద్కర్ తన వాదన వినిపిస్తూ దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఇవ్వాలని పట్టుబట్టడం జరిగిందన్నారు. నేటితరం యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ పాండురంగ స్వామి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కు ఘన నివాళులర్పిస్తూ యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దేశం నాయకులు కర్జా అచిబాబు,మెడికల్ ఉద్యోగుల సంఘంనాయకులు శెట్టి నాగరాజు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో డ్రైనేజీ మరమ్మతులకు శంకుస్థాపన

**గూడెంకొత్త వీధి డిసెంబర్ 6, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండల కేంద్రం లో డ్రైనేజీ మరమ్మతుల పనుల నిమిత్తం ఎంపీటీసీ పసుపులేటి నాగమణి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. స్థానిక డ్రైనేజీ సమస్యలను తగ్గించేందుకు మరమ్మతుల పనులు ప్రారంభించామని, దీని వలన ప్రజలు డ్రైనేజీ సమస్య లేకుండా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రేమల రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యుడు దావూద్, వైసిపి సీనియర్ నాయకులు అరికట్ల ఆంజనేయులు (అంజి), గ్రామ పెద్దలు సాయం రమణ తదితరులు పాల్గొన్నారు.

ong-6_ong-6.qxd 12/7/2025 12:34 AM Page 1



## నాటు సారా తయారీ విక్రయాలపై ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు.. సిఐ

**గొలుగొండ డిసెంబర్ 6, ప్రభాతవార్త**



ఎక్సైజ్ శాఖ స్టేషన్ పరిధిలో ఉన్న గొలుగొండ నాతవరం మండలాల పరిధిలో అక్రమంగా నాటిసార తయారీ విక్రయాలపై కఠించర్లు తీసుకుంటున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ ఎం మోహన్ రావు అన్నారు. అదేవిధంగా ఎవరైనా నాటు సారాయి తయారు చేసి విక్రయించినట్లైతే వారిపై బైండోవర్ కేసులు పెట్టి వారి యొక్క ఆస్తులను కూడా జప్తు చేయబడుతుందని తెలియజేశారు. నాతవరం ,గొలుగొండ మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా గంజాయి రవాణా చేసినట్లయితే వారిపై కూడా పిడి చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రెండు మండలాల పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా మద్యం తాగినట్లయితే వారిపై చట్ట ప్రకారము చర్యలు ఉంటామని సీఐ హెచ్చరించారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ,యువత మరియు మహిళలు అందరూ కలిసి గ్రామాలలో నాటు సారాయి, అక్రమ మద్యం అమ్మకాలు, గంజాయి రవాణా నిర్మూలనకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఏవైనా సమాచారం తెలిసి ఉన్నట్లయితే స్టేషన్ సిఐ, సిబ్బందికి తెలియజేయాలని కోరారు. అట్టి వారి వివరాలను గోప్యంగా ఉంచి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని, నాటు సారా గంజాయిని అరికట్టేందుకు సహకారం అందించాలని సిఐ అన్నారు.

## నరసయ్య పేటలో "ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం "

**చోడవరం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



చోడవరం డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో బాగంగా మూడవరోజు శనివారం నరసయ్య పేట గ్రామపంచాయతీ లో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వడ్డాది పిహెచ్సి డాక్టర్ టి రమ్య దుర్గ,నరసయ్యపేట సిహెచ్ఓ డాక్టర్ మోనిక వారి సిబ్బంది సేవలు అందించారు.కళాశాల అధ్యక్షులు డాక్టర్ పి కిరణ్ కుమార్ ఈ ప్రత్యేక మెడికల్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనరల్ హెల్త్,బి పి, ఇతర ఆరోగ్య సమస్యలకు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ భాగ్యలక్ష్మి సేవా శిబిరాన్ని సందర్శించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇతర అధ్యాపక బృందం చేత నివాళులర్పించారు.ఎన్ఎస్ఎస్ యూనిట్1 స్పెషల్ మెడికల్ క్యాంపు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స డి మాల్యాద్రి,సీనియర్ అద్యాపకులు వి అప్పలనాయుడు,హెచ్ సుధీర్, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి,డాక్టర్ రాధాకృష్ణ,డాక్టర్ మల్లిబాబు,డాక్టర్ కృష్ణారావు, వెంకటేష్,డాక్టర్ సంధ్య శ్రీ, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ జ్యోతి రామలక్ష్మి,సరస్వతి, కెమిస్ట్రీ సంతోష్, కామర్స్ శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు

## చెట్టుపల్లిలో అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమం

**నర్సీపట్నం,డిసెంబర్ 06,ప్రభాతవార్త**



నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బడుగు బలహీన వర్గాలకు అన్ని సామాజిక వర్గాలకు సమాన హక్కులు కల్పించిందన్నారు. ఈరోజు పొందుతున్న రిజర్వేషన్లు సమానత్వం ఓటు హక్కు మహిళలకు సమానత్వం విద్యా ఉపాధితో పాటు చట్టాలు అమలు జరిగేలా ఉన్నాయంటే అది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ఆ రాజ్యాంగాన్ని అమలుపూ చేయకుండా రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గజాల నాగరత్నం సూరిబాబు, వైస్ ఎంపిపి ఇన్నం రత్నం, రమణ, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, ఎంపీటీసీ అమ్మాజీ సతీష్, పిఏసిఎస్ లీశి అధ్యక్షులు రాజు, రావణాపల్లి చైర్మన్ గోవింద్, మాజీ సర్పంచ్ రమణ, గ్రామ నాయకులు చాయతీ కార్యదర్శి, విఆర్, ఆశ అంగన్వాడి సిబ్బంది, దళిత నాయకులు పాల్గొన్నారు.

## చింతలవీధి జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం: ఒకరు మృతి

**పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త:**



పాడేరు మండలం చింతలవీధి జంక్షన్ వద్ద శనివారం హుకుంపేట మండలం గెదలపాడు నుండి పాడేరు మినుములూరికి వెళ్తున్న ఆటోను వెనుక నుండి బలంగా ఢీ కొట్టిన బైకిస్ట్ దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న భీమ్ బాబు అనే వ్యక్తి మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఇదే చింతలవీధి జంక్షన్ లో పలు ప్రమాదాలు జరుగుతూ ఆందోళన కారంగా ఈ ప్రదేశం ఉంది.అధికారులు ఈ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు వేసి వాహనాల వేగవంతాన్ని నివారిస్తే కొంత మేరకు ప్రమాదాలు నివారించ వచ్చునని స్థానికులు కోరుతున్నారు.

## పర్యాటకులతో సందడి చేసిన అరకులోయ సందర్శిత ప్రాంతాలు

**అరకు రూరల్, డిసెంబర్ 6, ప్రభాత వార్త :**



ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ సందర్శిత ప్రాంతాలు శనివారం పర్యాటకులతో సందడి చేశాయి. వీకెండ్ కావడంతో పర్యాటకులు అరకులోయ అందాలను తిలకించడానికి క్యూ కట్టారు. దీంతో ప్రముఖ సందర్శిత ప్రాంతాలైన గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యాన వన కేంద్రం, చాపరాయి జలపాతం, డాక్టాట్ కాఫీ హౌస్ సందర్శిత ప్రాంతాలు రద్దీగా మారాయి. అలాగే రెస్టారెంట్లు, అతిథి గృహాలు వలహారసాలలు, బార్ అండ్ రెస్టారెంట్లు పర్యాటకుల రద్దీతో దర్శనమిచ్చాయి. అరకులోయ ప్రధాన రహదారి పర్యాటక వాహనాలతో నిండిపోయింది. దీనికి తోడు అరకులోయలో మంచు విపరీతంగా కురుస్తుండడంతో మంచు,ప్రకృతి అందాలను తిలకించేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. వీకెండ్ రోజుల్లో సందర్శిత వేల సంఖ్యలో పర్యాటకులు తిలకిస్తున్నారు.

## అరకులోయలో భక్తి శ్రద్ధలతో శూలాల మహోత్సవం

**అరకు రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**



అరకులోయ భవాని పీఠం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం శూలాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. దీనిలో భాగంగా అరకు లోయ ప్రధాన రహదారి భవానీ లు తోలాల మహోత్సవములు నిర్వహించారు. అనంతరం అగ్నిగుండం కార్యక్రమం ను భక్తి శ్రద్ధలతో చండు గురుభవాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చండు గురు భవాని మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ విజయవాడ కనకదుర్గమ్మ చండీయాగం సందర్భంగా అరకులోయ భవాని పీఠం ఆధ్వర్యంలో అగ్నిగుండం కార్యక్రమాన్ని, శూలాల మహోత్సవంలో నిర్వహించామని, ఈ కార్యక్రమం ఎస్ కోట కు చెందిన వీరభద్రరావు గురు భవాని, ఆధ్వర్యంలో జరిగినట్లు తెలిపారు.

## వంజంగి మేఘాల కొండపై పోటెత్తి నపర్యాటకులు

### - ఒక్కరోజులో 2 వేల మంది సందర్శన

**పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త**





ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి మేఘాల కొండ తిలకించడానికి వేలాది మంది పర్యాటకులు శనివారం రావడంతో మేఘాల కొండ పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. మేఘాల కొండ సందర్శించడానికి అధిక సంఖ్య లో పర్యాటకులు రావడంతో రహదారి మార్గం రద్దీగా మారింది.పర్యాటకులు అధిక సంఖ్యలో రావడంతో మేఘాల కొండ అంతా జనాలతో నిండిపోయింది.శనివారం తెల్లవారు జామునుంచి మేఘాలు చీల్చుకుంటూ వస్తున్న సూర్యుని ప్రకృతి అందాలను..అలాగే కొండల మధ్య నుంచి దీవులను తలపించే అందాలు..కొండల మధ్య నుంచి పాల సముద్రంలా ప్రవహించే మంచు మేఘాలు పర్యాటకులను తిలకిస్తూ తన్మయం చెందుతూ పర్యాటకులు మేఘాల కొండ ప్రకృతి అందాలను తిలకిస్తూ సెల్ఫీలు తీసుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు. 2 వేల మంది మేఘాల కొండ సందర్శన: వంజంగి మేఘాల కొండ శనివారం తిలకించడానికి 2 వేల మంది సందర్శించినట్లు అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.అలాగే వాహనాల నిమిత్తం శనివారం ఒక్క రోజు ఒక లక్ష 12,490 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలియజేశారు.

## సెల్ టవర్ ఉన్నా.. ఉపయోగం సున్నా...!

### - నల్లగొండలోని బిఎస్ఎన్ఎల్ టవర్ పనిచేయక వినియోగదారుల ఇక్కట్లు

**కొయ్యూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త**



సెల్ టవర్ ఉన్నా, ఉపయోగం మాత్రం సున్నా.. అన్న చందంగా తయారయింది మండలంలోని నల్లగొండ బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ వినియోగదారుల పరిస్థితి. నల్లగొండలో గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ పరిధిలో వందల సంఖ్యలో వినియోగదారులు ఉన్నారు. వీరంతా ప్రతినెల క్రమం తప్పకుండా రూ. వేలల్లో రీఛార్జ్ చేయించుకోవడం పరిపాటే. అయితే నెలలో కొద్ది రోజులు కూడా ఈ టవర్ నుండి సంకేతాలు లేకపోవడంతో వినియోగదారులంతా తమ తమ సమాచార రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. కొంతమంది ఇవే ఫోన్ నెంబర్లను తమ ఆధార్ తో పాటు బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ ఖాతాలకు లింకు చేసుకోవడం వలన, అత్యవసర సమయాల్లో టవర్ పనిచేయక మెసేజ్ లు రాక ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి టవర్ నుండి సంకేతాలు క్రమం తప్పకుండా వచ్చేలా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

గంగమ్మ తల్లి గ్రామ దేవత పండగకు ఐటీడీఏ పీఒ కు ఆహ్వానం. డుంబ్రిగుడ, డిసెంబరు6, ప్రభాత వార్త: మండలంలోని సొవ్వ పంచాయితీ కమల బంద గ్రామంలో ఈ నెల 9న నిర్వహించనున్న శ్రీ గంగమ్మ తల్లి గ్రామ దేవత పండగకు ఐటిడిఎ పిఒ తిరుమణి శ్రీ పూజకు ఆహ్వానించినట్లు స్థానిక గసభ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి సునీత తెలిపారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పండుగ డిసెంబర్ ఒకటి నుంచి 10 వరకు గ్రామంలో ఘనంగా జరుగుతుందన్నారు. ఆ గ్రామం తో పాటు చుట్టుప్రక్కల అన్ని గ్రామాల గిరిజనులు హాజరై ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ పి సత్యనారాయణ పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి గ్రామ దేవత పండగకు ఐటీడీఏ పీఒకు ఆహ్వానం

**డుంబ్రిగుడ, డిసెంబరు6, ప్రభాత వార్త**



మండలంలోని సొవ్వ పంచాయితీ కమల బంద గ్రామంలో ఈ నెల 9న నిర్వహించనున్న శ్రీ గంగమ్మ తల్లి గ్రామ దేవత పండగకు ఐటిడిఎ పిఒ తిరుమణి శ్రీ పూజకు ఆహ్వానించినట్లు స్థానిక గసభ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి సునీత తెలిపారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పండుగ డిసెంబర్ ఒకటి నుంచి 10 వరకు గ్రామంలో ఘనంగా జరుగుతుందన్నారు. ఆ గ్రామం తో పాటు చుట్టుప్రక్కల అన్ని గ్రామాల గిరిజనులు హాజరై ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ పి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో డా. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**కొయ్యూరు నవంబర్ 6 ప్రభాతవార్త**



శనివారం మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఆదివాసి గిరిజన సంఘ నేత ఎస్.సూరిబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నేతలు నర్సి పాపారావు, సిహెచ్ శామ్యూల్ పడాల్, వీఆర్వో సత్యనారాయణ, నర్సి కృష్ణ, పాడి గంగాధర్, మొల్ల బాలరాజు, బూరుగు వెంకటరావు, లకే సురేష్, నర్సి కిరణ్, పోటుకూరి సన్యాసిరావు, కొర్రు పుల్లయ్య పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనగా డా.బి.ఆర్ అంబేద్కర్ దేశానికి, పేద బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. నేటి యువతరం అంబేద్కర్ గురించి తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల పట్ల శ్రద్ధ

### సమగ్ర జిల్లా శిక్ష సమన్వయకర్త భాస్కరరావు

**డుంబ్రిగుడ, డిసెంబరు 6, ప్రభాతవార్త**

ప్రత్యేక అవసరాలను కలిగిన దివ్యాంగ చిన్నారులకు ఇంట్లోనే విద్యాభివృద్ధికి కృషి చేయాలని సమగ్ర శిక్ష జిల్లా ఐఈ సమన్వయకర్త భాస్కరరావు అన్నారు. తూటంగి పంచాయతీ గేదలబందలో ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ చిన్నారుల ఇంటింటికెళ్లీ వారి అభివృద్ధిని పరీక్షించారు. చిన్నారుల యోగక్షేమాలను తల్లిదండ్రులతో అడిగి తెలుసుకున్నారు. ఇళ్లల్లో ఉండే ప్రత్యేక అవసరాలను కలిగిన దివ్యాంగ చిన్నారుల ప్రగతికి ఎప్పటికప్పుడు పరిరక్షిస్తూ వారిలో నూతనోత్సవం తీసుకొచ్చేలా సిబ్బంది చూడాలని ఆయన ఆదేశించారు ఐఈఆర్టీ ప్రత్యేక అధికారి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దస్త్రాలు లేకపోతే చర్యలు

**డుంబ్రిగుడ, డిసెంబరు6, ప్రభాతవార్త**



ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేక వ్యవహారించి దస్త్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పదని ఎస్సై పాపినాయుడు హెచ్చరించారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిలో చాపరాయిలో వాహన తనిఖీలను చేపట్టారు. వాహనదారులకు తప్పనిసరిగా రికార్డులు కలిగి ఉండాలన్నారు మితి మీరి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. శిరస్త్రాణం ధరించని వారికి అపరాధ రుసుములను విధించడం జరిగిందని ఆయన తెలిపారు. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత ఆశయ సాధనకు కృషి చేద్దాం

**అరకులోయ, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం అన్నారు. శనివారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా మహనీయుడి విగ్రహానికి ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం పూల మాలల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ, ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. గిరిజన హక్కులు, చట్టాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంతల పూర్ణ, మాజీ ఎంపీటీసీ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ దాస్, దేవా సద్దు, రాము, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుక

**అరకులోయ, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**



అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతి రావు ఆదేశాల మేరకు పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్" చిత్రపటాన్ని పూలమాలవేసి వర్ధంతి దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాతగా, అణగారిన వర్గాల పోరాట ఆదర్శలను స్మరించుకునే రోజుగా ఈ ఒక వర్ధంతిని జరుపుకుంటు న్నామని, విద్యార్థినీ లకు తెలియజేశారు. అలాగే కార్యక్రమం లో పాల్గొన్న వైస్ ప్రిన్సిపల్ కే శశి కుమార్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదర భావం యొక్క ఆదర్శాలకు కట్టుబడి ఉండడం పై దృష్టి సారించాలని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ విభాగం హెచ్ ఓ డి కే ధర్మారావు మాట్లాడుతూ అంటరానితనాన్ని ఎదుర్కోవడం, రిజర్వేషన్లు ప్రవేశపెట్టడం, మరియు మహిళల హక్కులను సమర్థించారని చెప్పారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ కె బాలరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14 న 1891న భారతదేశంలోని మధ్యప్రదేశ్ లోని ఇండోర్ జిల్లాలోని మోవ్ నగరంలో జన్మించారని తెలియజేశారు. జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మొదటి న్యాయ మంత్రిగా కూడా పనిచేశారని తెలిపారు. అలాగే డాక్టర్ బి సుభాన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లండన్ లో జరిగిన సమావేశాలకు హాజరయ్యారని మరియు ప్రతిసారి అంటరాని వారి ప్రయోజనాల కోసం తన అభిప్రాయాలను దృఢంగా ప్రసంగించారని చేప్పారు. అలాగే డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషివలనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు అద్యపాకేతర సిబ్బంది మరియు విద్యార్థులను పాల్గొన్నారు.

## అంటరానితనం నిర్మూలన కృషి చేసిన మహనీయుడు డా అంబేద్కర్

**రాజవొమ్మంగి, డిసెంబరు 6, ప్రభాతవార్త**



అంటరానితనం, కుల వివక్షత నిర్మూలన కృషి చేసిన మహనీయులు, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ అని ఏ. పి. ఐ. ఐ. సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండలకేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పెద్దిరాజు పూలమాలలను వేసి నివాళులను అర్పించారు. ఈసందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి చేసారన్నారు. ఈకార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు, టిడిపి ఉపాధ్యక్షులు జెట్టి మధుశేఖర్, జడ్పీ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ సి. ఐ. టి. యు ప్రధాన కార్యదర్శి తాటితూరి శ్రీనివాస్, ముప్పన మోహన్ కుమార్, బోదిరెడ్డి రాజు, సుంకర ప్రసాద్, రాజు, చెక్కా లోవరాజు, అర్జున్ పాల్గొన్నారు

## పాఠశాలను సందర్శించిన ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం

**అరకలోయ, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని యండపల్లి వలస ఏపీటి డబ్ల్యూఆర్ బాలికల పాఠశాలను శనివారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం సందర్శించారు. సందర్శన లో భాగంగా ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం విద్యార్థులు, సిబ్బందితో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల తరగతి గదులు, వసతి గృహం గదులు, భోజనశాల, తాగునీటి సదుపాయాలు, మంచినీటి వసతి వంటి అన్ని ప్రాథమిక సౌకర్యాలను అయన ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహార మెనూ సక్రమంగా అమలవుతుందా లేదా అనే అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కాగా పాఠశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది తమ సమస్యలను ఎస్టీ కమిషన్ సభ్యుడు దృష్టికి తీసుకురాగా వాటిపై అయన స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినీలతో మాట్లాడుతూ మీ చదువే మీ భవిష్యత్తని, దీనిని దృష్టిలో పెట్టుకొని ధైర్యంగా ముందుకు సాగండన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతోందని, కష్టపడి చదివితే మీ కుటుంబం, మీ గ్రామం, మన గిరిజన సమాజం ముందుకు సాగుతుందని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వంతల పూర్ణ, మాజీ ఎంపీటీసీ కుమార్ , యువ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ కిల్లో మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్య ఉద్యోగి కుటుంబం నుండి పెన్షన్ సొమ్ము రికవరీ

### - కొయ్యూరు ఎంపీడీవో జీడివి ప్రసాద్‌రావు వెల్లడి

**కొయ్యూరు, నవంబర్ 6 ప్రభాతవార్త**





లబ్ధిదారులకు పెన్షన్ సొమ్ము పంపిణీ చేయకుండా రూ.2 లక్షల 88 వేల సొమ్ముతో అదృశ్యమైన మండలంలోని ఎం. మాకవరం గ్రామ సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ కంకిపాటి చైతన్య వరప్రసాద్ కుటుంబీకుల నుండి శనివారం ఈ సొమ్మును రికవరీ చేసినట్టు ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు తెలిపారు. కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ చొరవ తీసుకొని ఆ ఉద్యోగి కుటుంబం నుండి ఈ సొమ్మును రికవరీ చేయగా, ఈ మొత్తం సొమ్మును సెర్ప్ ఖాతాకు చలానా ద్వారా జమ చేసినట్టు ఎంపీడీవో వివరించారు. కాగా ఈనెల 1న పెన్షన్ దారులకు అందించాల్సిన ఈ సొమ్ముతో ఎం మాకవరం వెటర్నరీ అసిస్టెంట్ కంకిపాటి చైతన్య వరప్రసాద్ అదృశ్యమైన సంగతి విధితమే. ఇదిలా ఉండగా ఈ ఉద్యోగిపై తదుపరి క్రమశిక్షణచర్యలు జిల్లా కలెక్టర్ తీసుకోనున్నట్టు ఎంపీడీవో వివరించారు.

## చికిత్స చేయించుకున్న వారికి సిఎం సహాయ నిధి నగదు అందజేత

**వి.ఆర్.పురం,డిసెంబర్ 6,ప్రభాతవార్త**



మండలంలోని వడ్డిగూడెం కాలనికి చెందిన కోట్ల.యశోద కు రూ 40 వేల రూపాయలు, వడ్డిగూడెం గ్రామానికి చెందిన ముత్యాల.సాయి ఉదయ్ కిరణ్ కు రూ 52 వేల రూపాయలు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరు రయ్యాయి. వీరు ఇటీవల వివిధ అనారోగ్య సమస్యలకు గాను చికిత్స చేయించుకొని, సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాయి. ఈ మేరకు బాధితులకు సిఎం సహాయ నిధి ద్వారా డబ్బులు మంజూరయ్యాయి. శనివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా.నరేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు ములకాల.సాయికృష్ణ లు బాధితులకు అట్టి నగదు సంభందించిన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ముత్యాల.రామారావు, ముత్యాల.సిద్దార్థ (సిద్దు), ఆ పార్టీ నాయకులు ముత్యాల. చంద్రశేఖర్, ముత్యాల.శంకర్ రావు, జనసేన మండల మహిళా అధ్యక్షురాలు బాగుల.ప్రమీలరాణి, మండల కార్యదర్శి బాగుల.అంజనరావు,యూత్ నాయకులు పరాంకుశం.మణికంత తదితరులు పాల్గొన్నారు.

## మన్య పుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ మెగా రక్త దాన శిబిరం..

**గూడెం కొత్తవీధి, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



మండలంలో రింతాడ ప్రభుత్వ ఉన్నత బాలికల ఆశ్రమ పాఠశాల ఆవరణంలో మన్యపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మన్యపుత్ర యువజన సంఘం నాయకులు సోమేశ్, రాజేష్ ప్రత్యేక చొరవ తీసుకొని ఐదవ సారి రక్తదానం నిర్వహించడం విశేషం.సమాజ శ్రేయస్సు కోసం ప్రాణాలను కాపాడేందుకు మన్యపుత్ర యువజన సేవా సంఘం ఎనలేని కృషి చేస్తున్నారని స్థానికులు కొనియాడారు.రింతాడ ప్రాంతం యువకులు ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో 32 యూనిట్లు రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ సొసైటీకి సోమేశ్,రాజేష్ అందజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ బృందం వారిని అభినందించారు. అంతకుముందు రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగరాజు, సభ్యులు ప్రసాద్ నాయుడు, విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. బాల్యవివాహాల జోలికి పోవద్దని విద్యను మధ్యలో వదిలేయవద్దని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. గిరిజన ప్రాంతంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విశేష సేవలు అందిస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ఆదేశాలతో జిల్లా వ్యవస్థ ఇండియన్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ తమకు సహకారం అందించాలని కోరారు. 2025 సంవత్సరంలో నేటికీ 1000 యూనిట్లు రక్తాన్ని సేకరించి గిరిజన రోగులకు అందిస్తున్నామని అన్నారు. ఈ రక్త దాన సేవలు చేసేందుకు జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ ,వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత, సిబ్బంది ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజా సంఘాలు తమకేంతగానో సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ బలోపేతానికి ప్రజలందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమిత్ర, లైఫ్ మెంబర్స్ లోహితస్, మణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలి

### - ఏబీవీపీ జిల్లా ప్రముఖ్ ఎం.ఎం.ఎల్. పాత్రుడు

**పాడేరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పాడేరు శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి (సామజిక సమరసత దివస్) సందర్బంగా ఏబీవీపీ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ వంజెలి కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో పాడేరు అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఏబీవీపీ జిల్లా ప్రముఖ్ ఎం.ఎం.ఎల్.పాత్రుడు మాట్లాడుతూపెద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి అని, అయన కలలు కన్న సమాజం బేదాభిప్రాయం లేని శిక్షణతో శక్తీవంతమైన సమాన హక్కులు ఉన్న భారతం కోసం అయన ఎంతో కృషి చేసారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట్, స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్, కళామంచ్ కన్వీనర్ ఉల్లి వెంకట్, సోషల్ మీడియా కో కన్వీనర్ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల కార్యదర్శి పంతులు పాల్గొన్నారు.

## మత్తులో భవిష్యత్తు చిత్తు కాకూడదు : డీఎస్పీ రాఘవులు



చీపురుపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త

మత్తు పదార్థాలకు బానిసలై నేటి యువత వారి భవిష్యత్తులను చిత్తు చేసుకోకూడదని చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు కోరారు. శనివారం నాడు చీపురుపల్లి శ్రీనివాస జూనియర్ కళాశాలలో జరిగిన అవగాహన సదసకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వంటి వాటికి యువత దూరంగా ఉండాలని చదువు పైన ఏకాగ్రతను పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని స్టూడెంట్స్కు పిలుపునిచ్చారు. కళాశాలలో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఆయన ప్రశంస పత్రాలను అందజేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శంకరావు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్. దామోదరావు, కాలేజీ ప్రిన్సిపాల్ ఏ డి ఎం ఎస్.ప్రసాద్, మానవీయత స్వచ్ఛంద సంస్థ గోవింద రాజులు, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు..



చీపురుపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త

డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం చీపురుపల్లి పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని పలుచోట్ల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేకించి చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి ఉపాధ్యాయ సిబ్బంది పూలమాలలు వేశారు. అదేవిధంగా స్థానిక టీటీడీ కల్యాణ మండపం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు గంట అప్పారావు సారధ్యంలో పలువురు పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. చీపురుపల్లి గ్రామీణ ప్రాంతంలోని గచ్చలవలస అలజంగి మెట్టపల్లి తదితర ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయా ప్రాంతాల నాయకులు నివాళులర్పించారు.

## లోకేష్‌ని కలిసిన ఏఎంసీ చైర్మన్ "తాడ్డి"



మెరకముడిదాం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, మెరకముడిదాం ఏఎంసీ చైర్మన్ తాడ్డి చంద్రశేఖర్ విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ పట్టిష్టకు కృషి చేయాలని నారా లోకేష్ తాడ్డి చంద్రశేఖర్‌కి తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టకు కృషి చేస్తానని ఈ సందర్భంగా మాటిచ్చారు.

## గరివిడిలో భారతరత్న అంబేద్కర్‌కి ఘన నివాళులు



గరివిడి డిసెంబర్,6 ప్రభాతవార్త

గరివిడిలో భారత రత్న బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రముఖులు, దళిత సంఘాలు నేతలు అంబేద్కర్‌కి ఘన నివాళులు అర్పించారు. గరివిడి తహశీల్దార్ కార్యాలయంకి సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గరివిడి మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గరివిడి మాల మహానాడు అధ్యక్షుడు, కాపు శంబాం ప్రాదేశిక సభ్యులు టోంపల సంజీవి, గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీను, మాజీ ఎంపిపి పైల బలరాం, మాజీ డిసిసిబి డైరెక్టర్ శివుకు కాంతారావు, గరివిడి మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, చీపురుపల్లి ఏఎంసి చైర్మన్ రేగాన రామారావు, డైరెక్టర్ గొట్టిముక్కల సత్తిరాజు, సామాజిక ఉద్యమ నాయకులు గంటాన అప్పారావు, టిడిపి దళిత సంఘ నాయకుడు చీడి రామ కృష్ణ, బూర సూర్యనారాయణ, గరివిడి ఎస్ఐ బి.లోకేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దేశానికి అందించిన సేవలను మననం చేసుకున్నారు. జోహార్ అంబేద్కర్ అంటూ వారు నినదించారు.

## ప్రజా దర్బార్‌లో ప్రజల సమస్యలకు పరిష్కారం : ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



కురుపాం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటికి తక్షణ పరిష్కారం చూపడమే ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశ్యమని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని ప్రజలు పెద్దఎత్తున హాజరై తమ సమస్యలను వినతుల రూపంలో ఎమ్మెల్యే అందజేశారు. ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖాధికారులతో వెంటనే మాట్లాడి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జి ఏం వలస ఎంపీపీ బొంగు సురేష్, నాయకులు దత్తి లక్ష్మణరావు డొంకాడ రామకృష్ణ, రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయక్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా పలు పథకాలు అమలు

### సంస్థాగత నిర్మాణంపై వెలుగు అధికారులకు 4 రోజులు శిక్షణ డ్వాక్రా మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు



గరుగుబిల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త:

మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలు అమలు చేయడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో డ్వాక్రా మహిళలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందితే తద్వారా కుటుంబ పరంగానే కాకుండా, గ్రామం అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతో సంస్థాగత నిర్మాణంపై జిల్లా గ్రామీణాభివృద్ధి (డిఆర్‌డిఏ) వెలుగు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈమేరకు మక్కువ, గరుగుబిల్లి, కొమరాడ, వీరఘట్టం మండలాలకు సంబంధించిన వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, వీరఘట్టంకు సంబంధించిన వివోఏలు, డ్వాక్రా మహిళలకు సంస్థాగత నిర్మాణముపై వీరఘట్టంలో నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమమును నిర్వహిస్తున్నారు. సంస్థాగత నిర్మాణముకు సంబంధించి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంకు పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం సంస్థాగత నిర్మాణముపై గరుగుబిల్లి మండల వెలుగు ఏటీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు కొమరాడ ఏపిఎం పి సురేష్ కుమార్‌తో పాటు వీరఘట్ట ఏపిఎం కె రాము క్లస్టర్ కోఆర్డినేటర్లు అదేవిధంగా క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరుపతిరావు అనిల్ వెంకటరమణ శ్రీను హరిత ఎల్‌సి రాజు, ఆనంద్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరంపై మండలాల వెలుగు ఏపిఎంలు సంస్థా గత నిర్మాణం కార్యక్రమంను విజయవంతం అయ్యేలా తగుచర్యలు చేపట్టాల్సి ఉందని ఉన్నతాధికారులు శిక్షణలో తెలియజేశారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి అంబేద్కర్



బొబ్బిలి డిసెంబర్ 6 ప్రభాతవార్త

నవభారత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్థికవేత్త రాజనేతజ్ఞుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు అన్నారు. అంబేద్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సాంబయ్య ఏర్పాటుచేసిన అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా వాలీబాల్ పోటీలు అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బేబీ నాయన మాట్లాడుతూ వాలీబాల్ పోటీలకు వచ్చే క్రీడాకారులంతా క్రీడాశక్తితో పోరాటం చూపి విజేతలు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో విల్సన్ బాబా పాల్గొన్నారు.

## ఆసుపత్రులు ప్రైవేట్ పరం చేయడంపై కోటి సంతకాలతో పోరాటం



బొబ్బిలి డిసెంబరు 6 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం వచ్చిన నుండి కొత్తగా మంజూరైన ఆసుపత్రులు ప్రైవేట్ పరం చేయడంపై వైయస్సార్సీపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జిల్లాలో కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వంపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని వైఎస్ఆర్సిపి జిల్లా కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ వెంకట చిన్న అప్పలనాయుడు అధ్యక్షతన పార్టీ సమన్వయ కమిటీతో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. చిన్న శ్రీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన నుండి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్ వేణుగోపాల్ నాయుడు. నెక్కలి నాయుడు బాబు. చొక్కా లక్ష్మణరావు బొద్దల సత్యనారాయణ పాల్గొన్నారు.

## మంచినీటి బోరు పనులకు ఎమ్మెల్సీ రఘురాజు శంకుస్థాపన



శృంగవరపుకోట,డిసెంబర్6,ప్రభాతవార్త..

ఎస్.కోటలో పుణ్యగిరి వెళ్ళే రహదారిలోని విలేకరులకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో మౌలిక వసతుల కల్పన దిశగా అడుగులు పడ్డాయి. మంచినీటి సౌకర్యం కోసం మండల పరిషత్ నిధులతో మంజూరైన బోరు పనులకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎన్నడూ లేనివిధంగా విలేకరులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. నాడు జర్నలిస్టుల సంక్షేమం కోసం కేటాయించిన ఈస్థలాలను నేడు నివాసయోగ్యంగా మార్చేందుకు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే మండల పరిషత్ నిధుల నుండి బోరు మంజూరు చేయించామని త్వరలోనే నీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరావు, వబ్బిన సతీష్,మొపాడ శ్రీను, గంగరాజు మరియు ఇతర స్థానిక నాయకులు, విలేకరుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి "అబాకస్" పోటీలకు "సాయి గౌతమి" విద్యార్థి మధు



గజపతినగరం, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)

విజయనగరంలోని విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో విజులైజేషన్ విభాగంలో ఇ.మధు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.ఎస్. నాయుడు తెలిపారు అలాగే జిల్లాస్థాయి పోటీల్లో జి.గౌతమ్, బి. వినయ్ తృతీయ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.ఎస్.నాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కూటమి పాలకులను ప్రజాకోర్టులో దోషులుగా నిలబెట్టాలి.. జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



చీపురుపల్లి,డిసెంబర్ 6, ప్రభాతవార్త

మోసపూరితో హామీలతో గద్దెనెక్కిన కూటమి పాలకులను ప్రజాకోర్టులో దోషులుగా నిలబెట్టే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో చీపురుపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం ప్రజలకు ఉచిత విద్య ఉచిత వైద్యం అందజేయాలన్న రాజ్యాంగ నిబంధనలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కింది అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేస్తూ పేద విద్యార్థులకు వైద్య విద్యను అందజేయకుండా కూటమి పాలకులు దోపిడీకీ పాల్పడుతున్నారన్నారు. విద్యను కూడా ప్రైవేటు పరం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న ఘనత కూటమి పాలకులకే దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి సామాన్యుడికి న్యాయం జరిగిందన్నారు. ఈ నెల 10న చీపురుపల్లి ప్రధాన కేంద్రం నుండి నియోజకవర్గంలో సేకరించిన కోటి సంతకాల పత్రాలను భారీ ర్యాలీ మధ్య విజయనగరంకు తరలించి, ఈనెల 15న విజయనగరం జిల్లా కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమంతో గవర్నర్కు కోటి సంతకాల పత్రాలను చేరవేయనున్నామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, సూర్యనారాయణ రాజు, ఇప్పిలి అనంతం వలి రెడ్డి శ్రీను మీసాల వరహాల నాయుడు చీపురుపల్లి గరివిడి మెరకు ముడుదాం గొర్ల మండలాల ముఖ్య నాయకులు ఎంపీపీలు సర్పంచులు హాజరయ్యారు.

## మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఒక డ్రామా : మాజీ గిరిజన శాఖ మంత్రి పుష్ప శ్రీవాణి



పార్వతీపురం, డిసెంబర్6, ప్రభాతవార్త:

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ డే తూతూ మంత్రంగా పబ్లిసిటీ అంశంగా మిగిలిందని మాజీ వైయస్సార్సీపి గిరిజన శాఖ మంత్రి పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. కార్యక్రమం అంతా ఒక సినిమా సెట్టింగ్‌లో నాటకం వేసినట్టు ఉందని అన్నారు. శనివారం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ర రాజు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ ఆఫీసులో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగానికి వరగబెట్టిందేమీ లేదని అన్నారు. మొదటిసారిగా జిల్లాకి వచ్చిన ముఖ్యమంత్రి విద్యారంగానికి ఇప్పటివరకు తాను చేసినదేమిటి ఇకముందు చేయబోయేదేమిటి కూడా చెప్పలేకపోయారు అని అన్నారు. ప్రజలు జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి జిల్లాపై వరాల జల్లు కురిపిస్తారు అనుకుంటే నిరాశే మిగిల్చారు. సంధ్యారాణి పిఏ, కొడుకులపై ఒక మహిళ కంప్లైంట్ ఇచ్చిన తన కుటుంబం అలాంటిది కాదంటూ వారిని వెనకేసుకు వస్తూ, కంప్లైంట్ ఇచ్చిన వారిని బెదిరిస్తున్నారని అన్నారు. గిరిజన శాఖ మంత్రి ఇలాకాలో మహిళలకు అన్యాయం జరగడం చాలా దారుణం అని అన్నారు. మాజీ మంత్రి రాజన్న దొర, కళావతి వైయస్సార్సీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారమే దర్బార్ ధ్యేయం..

### రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు



చీపురుపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే ప్రజా దర్బార్ ప్రత్యేక గేయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు అన్నారు. శనివారం చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాసేవే పరమావధిఖీ అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు పాల్గొని వారి సమస్యలను వినతిపత్రం ద్వారా మల్లిక నాయుడుకు వివరించారు. అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే దిశగా కృషి జరుగుతున్నామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, దన్నాన రామచంద్రుడు, చీపురుపల్లి గరివిడి మేరకుముడుదాం గొర్ల మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అపరాలు పంటలపై రైతులకు అవగాహన



దత్తరాజేరు డిసెంబర్ 6 ప్రభాతవార్త

రబీలో చోడి మినుము పెసర పంటలు పై రైతులకు శనివారం రాజుల రామచంద్రపురం రైతు సేవా కేంద్రంలో ఆత్మ వారి సౌజన్యంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. ఆమె రైతులతో మాట్లాడుతూ విత్తన శుద్ధి చేయడం వల్ల కలుగు ప్రయోజనాలు పోత పిందే కాయ దశలో తప్పనిసరిగా పురుగుమందు తెగులు మందు పిచికారి చేసుకోవాలని ఇలా చేసుకోవడం వల్ల అదనంగా ఒక క్వింటా దిగుబడి పెరుగుతుందని అదేవిధంగా జీవన ఎరువులు జీవన శిలీంద్ర నసీనులు వినియోగం పెరగాలని రసాయకి ఎరువులు వినియోగం రసాయనక పురుగు మందుల వాడకం తగ్గించాలని తెలిపారు కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న ధాన్యం కొనుగోలుగా ప్రేమ శాతం ఇతర నాణ్యత ప్రమాణాలు గూర్చి సిబ్బందికి మరియు రైతులకు అవగాహన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చెల్లూరి అప్పలనాయుడు రైతులు వ్యవసాయ నాయకులు పాల్గొన్నారు.

## నల్లబజార్‌కు ఆటోలో తరలిస్తున్న డిపోరైస్ పట్టివేత



సాలూరు డిశంబర్ 6 ప్రభాతవార్త

సర్కార్ ద్వారా పేదలకు అందవలసిన టన్నులకొలది పిడిఎస్ బియ్యం హద్దులు దాటి సరిహద్దులు దాటి పోతుంది. అందులో భాగంగా నిగాపెంచిన విజిలెన్స్ అధికారులు చిమ్మ చీకటిలో మెరుపుదాడి చేసి ఆటోలో తరలిస్తున్న డిపోరైస్‌ను పట్టుకున్నారు. ఆ వివరాల్లోకి వెళితే సాలూరు మండలం సారిక గ్రామం నుండి తెల్లవారు జాము 4 గంటలకు ఆటోలో నల్లబజార్‌కు తరలిస్తున్న డిపోరైస్ సమాచారం మేరకు విజిలెన్స్ ఆఫీసర్స్ మెరుపుదాడి చేసి పట్టుకున్నారు. శనివారం సారిక గ్రామంలో ఎపి 39 డబ్ల్యు ఎఫ్ 5633 నెంబర్ గల ఆటోలో తరలిస్తున్న పేదలకు అందవలసిన డిపోరైస్ సుమారు 1940 కేజీలు చాకచక్యంగా విజిలెన్స్ సిఐ బి సింహాచలం ఆధ్వర్యంలో సిబ్బంది రైడ్ చేసారు. ఈ మేరకు ఎమ్మార్వో ఆఫీస్‌కు ఆటోలో డిపోరైస్‌ను తరలించారు. దీనిపై రెవెన్యూ అధికారి సి.ఎస్.డి.టి. కిరీటి కేసు నమోదు చేసారు. డిపోరైస్ స్వాధీనం చేసుకుని ఆటోను రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని సమాచారం. విజిలెన్స్ ఎస్సై సతీష్,పీసి పురుషోత్తం ఇంకా రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ పేరు చిరస్థాయిగా ఉంటుంది..ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం, డిసెంబర్6, ప్రభాతవార్త

భూమి ఆకాశం ఉన్నంతకాలం బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరు శాశ్వతంగా నిలిచి ఉంటుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జై భీమ్ అనేది కేవలం నినాదం మాత్రమే కాదని భారతీయులు ముఖ్యంగా ఓబీసీల గుండె చప్పుడు అని స్పష్టం చేశారు. ప్రపంచంలో అంబేద్కర్ లాంటి వ్యక్తి లేరని తెలిపారు. పట్టణ మరియు మండల టిడిపి నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి..



రామభద్రపురం, డిసెంబర్6, ప్రభాతవార్త

విద్యార్థులు వారి విద్యాభ్యాసన ప్రక్రియలో పట్టుదలతో కష్టపడి చదవడంలో భారత్ రత్న, రాజ్యాంగ శిల్పి,విద్యావేత్త డా.బిఆర్ అంబెడ్కర్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యావంతులు కావాలని నాయుడు వలస ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జెసి రాజు కోరారు. శనివారం పాఠశాలలో డా.బి అర్ అంబెడ్కర్ 69 వ వర్ధంతిని విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్వహించారు. అంబెడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు రాజమ్మ, జగదీశ్వరి, కృష్ణం నాయుడు లు పాల్గొన్నారు.

## ముగిసిన "విజన్ బిల్డింగ్" శిక్షణ కార్యక్రమం



గజపతినగరం, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)

గత నాలుగు రోజులుగా స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో జరుగుతున్న విజన్ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. చివరి రోజు కార్యక్రమంలో డిఆర్డిఏ అదనపు పథక సంచాలకురాలు( ఏపీడి) కె.సావిత్రి పాల్గొని మాట్లాడుతూ, నాలుగు రోజులపాటు నేర్చుకున్న అంశాలు గ్రామాలలో అమలు చేయాలని, అలాగే రాబోయే ఐదు సంవత్సరాలకు ప్రణాళికలు వ్యక్తిగతమైన సంఘం, గ్రామ సంఘాలు వారీగా తయారు చేసుకొని వాటిని అమలు చేయాలన్నారు. మండల సమైక్య కార్యాలయంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏపిఎంలు పి. నారాయణరావు, వి.విశ్వేశ్వర రావు,ఎల్.పద్మ, గ్రామ సంఘం అధ్యక్షులు, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్..మాజీ ఎమ్మెల్యే "బొత్స"



గజపతినగరం, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని మాజీ శాసనసభ్యులు వైకాపా నేత బొత్స అప్పల నరసయ్య అన్నారు. స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం లో బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలను పారద్రోలడానికి అంబేద్కర్ ఎంతగానో పాటుపడ్డారన్నారు. ప్రపంచంలోనే ప్రజాస్వామ్య దేశాలలో పెద్దదైన భారతదేశ రాజ్యాంగాన్ని నిర్మించిన మహోన్నత వ్యక్తి బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. జడ్పిటిసి గార తవుడు, మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, సర్పంచులు బెల్లాన త్రినాధరావు, కే. పైడపు నాయుడు, మాజీ ఎంపీటీసీ ఆల్తి రామనాయుడు, వీవర్స్ వింగ్ అధ్యక్షులు ఊజ్జూరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు సన్యాసిరావు, రాజు, ఆదాడ గోపి, బూర్లె కృష్ణ పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## బంగారయ్య మాస్టారికి ఘన సత్కారం



నెల్లిమర్ల, డిసెంబర్ 6, ప్రభాతవార్త

నగర పంచాయతీలోని జరజాపు పేట ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పూసపాటిరేగ ఏఎంసీ డైరెక్టర్, జనసేన నాయకుడు ఎంఎం నాయుడు, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ కాళ్ళ సత్యవతి, టిడిపి నాయకుడు అవనాపు సత్యనారాయణ అన్నారు. ఆ పాఠశాల ప్రధాన గేటు వద్ద మార్గం రాళ్లు తేలి ఉండడంతో పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య 25 వేల రూపాయల తన సొంత సొమ్మును వెచ్చించి సిమెంటు కాంక్రీట్‌తో ర్యాంపు వేయించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సదరు ఉపాధ్యాయుడు బంగారయ్యను యం.యం.నాయుడు, కాళ్ల సత్యవతి, అవునాపు సత్యనారాయణలతో పాటు గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ నాయకుడు అవనాపు మురళీకృష్ణ, బిజెపి నాయకుడు దోమ కామేశ్వరి, దోమ నాగార్జున, రిటైర్డ్ హెచ్ఎం బోలె సత్యనారాయణ, పాఠశాల హెచ్ ఎం సుసర్ల కామేశ్వరి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలి..ఎంఇఓ సూర్యనారాయణ మూర్తి



నెల్లిమర్ల, డిసెంబర్ 6, ప్రభాతవార్త

పదోతగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఇఓ ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి కోరారు. మండలంలోని కొండగుంపాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు శనివారం మోడల్ పేపర్స్ అందజేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాథ్ సొంత నిధులతో సమకూర్చిన మోడల్ పేపర్లను ఆయన కుమార్తె ఎంబీబీఎస్ విద్యార్థి పతివాడ సమీరా చేతులు మీదుగా అందజేశారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా పదో తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు ఉచితంగా అందిస్తున్నట్లు త్రినాథ్ చెప్పారు. తల్లిదండ్రుల కమిటీ చైర్మెన్ పతివాడ శంకరరావు, ఇన్చార్జి హెచ్ ఎం సత్యప్రకాష్, ఆర్ నాగేశ్వరరావు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు మద్దిల సత్యనారాయణ, ఎపిటిఎఫ్ మండల అధ్యక్షులు ఉండ్రు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసీపీ శ్రేణులు ఆధ్వర్యంలో బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి



సాలూరు డిశంబర్ 6 ప్రభాతవార్త

:రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు ఘనం గా నిర్వహించారు. శనివారం అందులో భాగంగా మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర క్యాంప్ కార్యాలయం వద్ద పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు ఆధ్వ ర్యంలో బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతు బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం సాధనకు మార్గ దర్శిగా అలాగే భారతదేశానికి గొప్ప రాజ్యాంగం అందించే మహనీయుడు బి.ఆర్.అంబేద్కర్‌ని కొని యాడారు.మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గిరి రఘు,పిరిడి రామకృష్ణ, హరి బాలాజీ,గిరి చిన్నిదొర పాల్గొన్నారు.

## ధర్నా జయప్రదం చేయాలి..



కొమరాడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త

అంగన్వాడి కార్యకర్తల సమస్యల పరిష్కారానికై ఈనెల 12న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు సాంబమూర్తి కోరారు. ఈ మేరకు శుక్రవారం కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి సిరికి అనురాధతో కలిసి కొమరాడ ఐసిడిఎస్ పిఓ ప్రతినిధికి వినతి పత్రాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని మిగిలిన 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని సెంటర్ నిర్వాహనకు ఫోన్లు ఇవ్వాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వీటితోపాటు మరికొన్ని సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 12 న ధర్నా నిర్వహిస్తున్నామన్నారు.

## స్క్రబ్ టైఫస్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..జ్వరం వచ్చిన వెంటనే పీహెచ్సీకి రావాలి



రామభద్రపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

వైద్యాధికారులు ఇటీవల కాలంలో వ్యాపిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజలు అప్రమత్తం ఖిఉండాలని స్థానిక పీహెచ్సీ వైద్యాధికారులు లక్ష్మీ ్మ, దిలీప్ కుమార్‌లు సూచించారు. మండల పిహెచ్సీ కార్యాలయంలో శుక్రవారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ నల్లి కరవడం వల్ల ఈ వ్యాధి వస్తుందని, ఇది వచ్చిన వెంటనే జ్వరం అధికంగా ఉంటుందని, తల నొప్పి, కండరాలు, ఒళ్లుపట్టేడం ఈ వ్యాధి లక్షణాల్లో ఉన్నాయన్నారు. గడ్డి పొదలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ వ్యాధి రావడానికి అవకాశం ఉందని, ఈ నల్లి కుట్టిన దగ్గర నల్ల వ చ్చ ఏర్పడుతుందని, ప్రజలు ఈ వ్యాధిపై గాబరా పడకుండా మందులు వాడాలని, అందుకు సంబంధించిన మందులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జ్వరలో రెండు రోజుల్లో తగ్గకపోతే తనిఖీలు నిర్వహించుకోవాలని, అలసత్వం చేయడం ద్వారా ప్రమాదం ముదిరే అవకాశం ఉందని హెచ్చరించారు. దీనిపై ఆశా వర్కర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎంలను అప్రమత్తం చేశామని, మండల స్థాయి అధికారులతో ఒక అవగాహనా సదస్సు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయనున్నామని తెలిపారు. అలాగే వ్యవసాయ పనులు చేసేవారు అన్ని జాగ్రత్తలు తీస ఎకోవాలని, ముఖ్యంగా చేతికి గ్లౌజులు వేసుకోవాలన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం



*బలిజిపేట డిసెంబర్ 6 ప్రభాతవార్త*

బలిజిపేట మండలంలో పలగర గ్రామంలో శనివారం బలిజి పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని ఇంచార్జ్ ప్రిన్సిపల్ సిహెచ్ సీతారాం, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ పిఓ బి మురళీధర్ ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థిని విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంపొందించేలా తోడ్పడుతుందని ముఖ్య ఉద్దేశంతో ప్రారంభించడం జరిగిందని స్థానిక పలగర సర్పంచ్ గౌరమ్మ మాట్లాడుతూ తెలిపారు. ఎంపీటీసీ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరి అంత పురోగతిని సాధించాలని మనస్ఫూర్తిగా కొనియాడారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు భోగ రామారావు అరకు పార్లమెంటరీ గాంధీ రామ కృష్ణ కళాశాల అధ్యాపకులు గోపి రామారావు మరియు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. నిట్ 2 పిఓ తెలియజేశారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు భోగ రామారావు అరకు పార్లమెంటరీ గాంధీ రామకృష్ణ కళాశాల అధ్యాపకులు గోపి రామారావు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ ..ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

### ఎల్ కోట ప్రజాదర్బార్‌కీ విశేష స్పందన



లక్కవరపుకోట డిసెంబర్ 6 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారం కొరకే ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే కోళ్ల అన్నారు శనివారం లక్కవరపుకోట మండల కేంద్రంలో గల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కీ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాలతో వచ్చి ఎమ్మెల్యే కి తమ సమస్యలు విన్నవించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించడమే ఈ దర్బార్ లక్ష ్యమని ఆమె పేర్కొన్నారుఈ సందర్భంగా లక్కవరపుకోట మండలానికి చెందిన ప్రజల నుండి మొత్తం 60 కి పైగా అర్జీలు అందాయి. ప్రతి ఒక్కరి అర్జీని స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు అధికంగా రావడంతో, వెంటనే రెవెన్యూ అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు.!!ఇతర విభాగాలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు ఇవ్వగా, ఎక్కువశాతం సమస్యలు అక్కడి కక్కడే పరిష్కార దిశగా కదిలాయి. ప్రజా సమస్యలను సాంకేతిక, ఆర్థికపరంగా పరిశీలించి వేగంగా పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే లలిత కుమారి గారు భరోసా ఇచ్చారు.!!గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇళ్ల పట్టాలకు స్థలాలు ఇవ్వలేదని మరియు హౌస్ మ్యాపింగ్ వల్ల పడుతున్న ఇబ్బందులను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ మారోతు రామారావు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు,ఏఎంసీ డైరెక్టర్ పుట్టా శ్రీను,ఉపాధ్యక్షులు తూర్పాటి రామారావు, సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, మాజీ ఎంపీటీసీ కొట్యాడ రాముడు,ఎంపీడీఓ అప్పారావు,ఏపీఎం విజయలక్ష్మి ్మ,అగ్రికల్చర్ ఏఓ హరి కృష్ణ,ఎంఈఓ కూర్మారావు, ఎలక్ట్రికల్ ఏఈ వెంకట సత్యారావు,కూటమి నాయకులు మరియు పలువురు



## అంబేద్కర్ అశయ సాధనకు కృషి చేయాలి

కోటబొమ్మాళి, నవంబర్ 6 ప్రభాతవార్త:
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి దువ్వారపు సింహాచలం అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన దళిత నాయకులు ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, దళితుల అభివృద్ధికి డాక్టర్ అంబేద్కర్ కృషి గొప్పదని ఆయన ఉన్నత చదువులు అభ్యసించి భారత రాజ్యాంగం రచించారని, ఆయన రాజ్యాంగం రచించిన కృషితోనే భారతదేశ పరిపాలన విధానం కొనసాగుతుందన్నారు. ఆయన అశయ సాధన కోసం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దళిత నాయకులు కూన మల్లేశ్వరావు, కాళ్ల సంజీవరావు, అక్కురాడ సురేష్, బమ్మిడి వేణు, చల్ల చిరంజీవి, సామ సంజీవరావు, దువ్వారపు సింహాచలం, చింతల సింహాచలం, కరజాన భాస్కరరావు, బోకర సిమ్మయ్య, చల్ల రామారావు పూలమాలలు నివాళులర్పించారు.

## యుటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

కోటబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

మెళియాపుట్టిలో ఆదివారం 41వ యుటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి గొండు నారాయణరావు అన్నారు. శనివారం కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో యుటీఎఫ్ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటీఎఫ్ సభ్యులు గణపతిరావు, ఆనందరావు, పాపారావులతో పాటు కోటబొమ్మాళి, సంతబొమ్మాళి యుటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్


రణస్థలం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:
రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉండి ఆదిశగా పాలన సాగిస్తోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని బంటుపల్లి రైతులకు ఆయన సబ్సిడీపై యూరియా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ప్రతీ రైతుకు రాయితీపై యూరియాను పంపిణీ చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిపాలెం, వేల్పురాయి సర్పంచులు ఆకుల రవికుమార్, బాలి శ్రీనివాసరావు, పీఏసీఎస్ డైరెక్టర్ పుణ్యపు శంకరరావు, హాస్పిటల్ డైరెక్టర్ దన్నాన చిరంజీవి, ఎంపీటీసీ సంజీవరావు, కాయితి రమణ పాల్గొన్నారు.

## రైస్ మిల్లు తనిఖీ చేసిన ఎమ్మార్వో

సంతకవిటి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

శ్రీహరి నాయుడుపేటలో రైస్ మిల్లును ఎమ్మార్వో సుదర్శన రావు తనిఖీ చేశారు. ఆర్.ఎస్.కె నుంచి వస్తున్న ధాన్యాన్ని రికార్డులు ఎప్పటికప్పుడు పొందుపరచాలని చెప్పారు. మిల్లులో ఉన్న ధాన్యం నెలవారి పరిశీలించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని చెప్పారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా మాకు తెలియాలని చెప్పారు. ట్రాక్టర్లను ఎక్కువగా నిలుపుదల చేయకుండా దింపే వారిని ఎక్కువ మంది పెట్టుకొని త్వరగా పంపించాలని సూచించారు.

## భారత రాజ్యాంగ నిర్మాణ రూపకర్త డాక్టర్ అంబేద్కర్


**అంబేద్కర్ వర్ధంతిలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన**

ఆమదాలవలస, డిసెంబర్ 6 ప్రభాతవార్త:
భారత రాజ్యాంగ నిర్మాణ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని రాష్ట్ర పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆమదాలవలస పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ జీవితం అంకితం చేశారని గుర్తు చేశారు. అంటరానితనం, కులతత్వం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారని తెలియజేశారు. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, లౌకికవాదానికి ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, మాజీ వైస్ చైర్‌పర్సన్ కూన వెంకట రాజ్యలక్ష్మి, పట్టణ టిడిపి అధ్యక్షులు సంపదరావు మురళి, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు, జిల్లా విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు తోట రాము, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు, పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, ఎన్ని శ్రీదేవి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులకు గురి చెయ్యొద్దు : ఎమ్మెల్సీ నర్తు రామారావు

కంచిలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

కష్టాలతో వరి పండించిన రైతులకు అధికారులు ఇబ్బందులకు గురి చేయొద్దని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో వి.తిరుమలరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ గత సంవత్సరంలో రైతుల ధాన్యం అమ్మకాల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఈ సంవత్సరం మాత్రం రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలని అన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కోసం హౌసింగ్ అధికారులు గ్రామాల్లో తిరుగుతూ 20, 30 సంవత్సరాల కిందట ఇల్లు కూడా ఫోటోలు తీయడం వల్ల గందరగోళం ఏర్పడుతుందని నిజమైన అర్హులకు ఫోటోలు తీయకుండా కాలం దగ్గర పడిన ఇళ్లకు ఫోటోలు తీయడంతో అయోమయం గురవుతున్నారని అధికారులు ఎందుకు ఇలాగా అర్థం కావడం లేదని ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి హౌసింగ్ అధికారులను ప్రశ్నించారు. గ్రామాల్లో సర్పంచులకు ఎంపీటీసీలకు తెలియకుండా సర్వే చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బైరిపురం రేషన్ డిపోలో డీలరు ఐదు కేజీలకు కేజీ తక్కువగా ఇస్తున్నారని దీనివల్ల రేషన్ లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే రేషన్ బియ్యం అక్రమంగా పాల్పడుతున్నారని బైరిపురం సర్పంచ్ జయనారా సీతారాం తహసీల్దార్‌ను ప్రశ్నించారు. అవకతవకలు జరిపితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ చెప్పారు. మండపల్లి పంచాయతీ పెద్ద అమ్మవారుపుట్టుగలో రేషన్ డీలర్ లబ్దిదారులకు ఇబ్బందులు గురి చేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.రమేష్, ఈ ఓ ఆర్ డి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి


రణస్థలం, డిసెంబర్ 6 ప్రభాతవార్త
రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, బాలి శ్రీనివాస రావు, బాలి రాములునాయుడు, బాడ ఆనందరావు, పల్లికొల్లి సూర్యనారాయణ, దన్నాన స్వామి నాయుడు, వెలిచేటి రామకృష్ణ, గొపిన కృష్ణారావు, లోచర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తుకు బాటలు మెగా జాబ్ మేళా.. ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

కవిటి, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)

మండలం ఎస్‌విజె కాలేజ్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు సృష్టించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా గ్రామీణ యువత సామర్థ్యాలను పెంచి, వారికి మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది' అని పేర్కొన్నారు. యువత ప్రతిభను వెలికి తీయడంలో, వారిని కార్పొరేట్ రంగానికి చేరువ చేయడంలో ఇలాంటి జాబ్ మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను మరింత బలపరిచి, ప్రతి యువకుడికి ఉపాధి దిశగా స్పష్టమైన మార్గం చూపే ప్రయత్నం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ అధికారులు, ఎస్‌విజె కాలేజ్ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాల విద్యార్థిని అదృశ్యం

**పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యమే అంటున్న స్థానికులు**


కంచిలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త
మండలం మకర సరియాపల్లి గ్రామ వద్గగల మోడల్ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని అదృశ్యమైనట్లు కుటుంబీకులు తెలిపారు. మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని శుక్రవారం సాయంత్రం 4:30 గంటల సమయంలో పాఠశాల నుండి బయటకు వెళ్లిపోయినట్లు అధ్యాపక సిబ్బంది గుర్తించారు. వెంటనే వెతుకులాట ప్రారంభించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. శనివారం ఉదయం వరకు ఎటువంటి జాడ లేకపోవడంతో విద్యార్థిని తల్లి, హాస్టల్ వార్డెన్ కలిసి కంచిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై పి.పారినాయుడు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## జనసేన పార్టీలోకి భారీగా చేరికలు

సీతంపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త
పాలకొండ నియోజకవర్గం పరిధిలోని దుగ్గి గ్రామం వైస్సార్సీపీ పార్టీకి చెందిన 50 కుటుంబాలు ఇద్దరు వార్డ్ మెంబర్లు జనసేన పార్టీలో శనివారం చేరారు. వీరందరికీ పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని జనసేన పార్టీలో చేరడం జరిగిందని పార్టీలో చేరిన వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గర్భాన సత్తిబాబు, గంట సంతోష్, జానీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీలమణి దుర్గా అమ్మవారిని దర్శించుకున్న పడాల భూదేవి

పాతపట్నం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ పడాల భూదేవి, మాజీ ఎంపీపీ వారాడ సుమంత నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మజ్జి జయశంకర్ శనివారం పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ ఛైర్మన్ అక్కంధ్ర సన్యాసిరావు, ఆలయ సిబ్బంది అమ్మవారి చిత్రపటంతో వారిని సత్కరించారు.

## శ్రీకాళహస్తి దేవాలయంలో శివున్ని దర్శించుకున్న స్వాములు


ఆమదాలవలస, డిసెంబర్ 6 ప్రభాతవార్త
ఆమదాలవలస నుంచి ఈ నెల 1వ తేదీ తమ్మినేని విద్యాసాగం (తంబి) గురుస్వామి ఆధ్వర్యంలో శబరిమల బయలుదేరిన అయ్యప్ప స్వాములు శిష్య బృందం శనివారం శ్రీకాళహస్తిలో శ్రీకాళహస్తీశ్వర శివలింగాన్ని దర్శించుకున్నారు. శబరిమలలో వెలసిన అయ్యప్ప స్వామిని దర్శించుకుని ఇరుముడులను సమర్పించుకొని, నెయ్యాభిషేకం చేసుకుని అనంతరం శబరిమలతో పాటు పలు పుణ్యక్షేత్రాలను అయ్యప్ప స్వాములు దర్శించుకుంటున్నారు. అందులో భాగంగా తిరుపతి, అమ్మవారు దేవాలయం, శ్రీకాళహస్తిలో స్వామివారిని దర్శించుకొని రాహు, కేతువులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శిల్లా మల్లికార్జునరావు, జె.నాగరాజు, ముద్దాడ గోవిందరావు, గొండు రమణమూర్తి, వెంకన్న, కెవి రమణమూర్తి, అన్నెపు సురేష్, రేగన సత్యనారాయణ, రమణ స్వామి, కన్నె స్వాములు ఆమదలవలస తిరిగి ప్రయాణమయ్యారు.

## ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

కవిటి, డిసెంబర్ 06 (ప్రభాతవార్త):

భారతరత్న, రాజ్యాంగ రూపకర్త, సమానత్వ-సామాజిక న్యాయ పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని కవిటి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల సమతా సైనిక్ దళ్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు అర్పిస్తూ ఆయన చేసిన మహోన్నత సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి తహసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో త్రినాథ్, ఎస్.ఐ రవివర్మ, శ్రీనివాసరావు, పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు. మొగలిపురి నాగేశ్వరరావు, గువ్వాడ వెంకటరావు, పందిరి లోకేష్, పందిరి హిమావతి, వంకిలి కేశవరావు, పి.కుమార్, డి.ధర్మారావు, పి.మన్మధరావు, పి.కేశవరావు, పి.గోపాలరావు, జె.రాజారావణ్, కె.రవికుమార్, బి.తులసిరావు, బి.నందేశ్, ఎస్.జీవన్, ఎస్.నారాయణ, బి.రామకృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంతబొమ్మాళి పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన డైట్ అధ్యాపకులు


సంతబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త
మండల కేంద్రం సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాలను వమరవెల్లి డైట్ సెంటర్‌కు చెందిన అధ్యాపకులు రమణ మూర్తి శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అకడమిక్ రికార్డులను పరిశీలించారు. ఎస్సెస్మెంట్ బుక్స్ ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్స్ పరిశీలించారు. ఇప్పటివరకు బోధించిన పాఠ్యాంశాలపై విద్యార్థులకు ప్రశ్నించి సామర్థ్యాలను తెలుసుకున్నారు. పాఠశాలలో కొనసాగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంపై అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## సమసమాజ స్థాపనే అంబేద్కర్ ధ్యేయం


పాతపట్నం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:
సమానత్వం, న్యాయం కోసం పోరాడిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాతపట్నం వైస్సార్సీపీ పార్టీ క్యాంపు కార్యాలయంలో శనివారం వైకాపా నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్వేచ్ఛ, సమానత్వం, సమసమాజ స్థాపనే అంబేద్కర్ ధ్యేయమని వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు, వైస్ ఎంపిపి సవిరిగాన ప్రదీప్ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బి.నారాయణ మూర్తి, ఏనుగుతల సూర్యం, రేగేటి ఆనందరావు, జానకమ్మ, టంకాల సుధాకర్, వరదరాజు, గేదెల రామారావు, మద్దు తాతయ్య మాష్టారు, శేఖర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాక బహుమతులు


సంతబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో మొదటి మూడు స్థానాల్లో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు నగదు ప్రోత్సహక బహుమతులు శనివారం అందించారు. కోత మహాలక్ష్మి అప్పన్న మోరియల్ సర్వీసు ఆర్గనైజషన్ ప్రతినిధులు ప్రతి ఏటా ఈ పాఠశాలలో పదో తరగతి టాపర్స్‌కు ఈ బహుమతులు అందజేస్తుంటారు. గత ఏడాది టెన్త్ టాపర్‌లు నిలిచిన చక్క సమగ్నకు రూ.6000, వంజరాపు మనోజకుమార్‌కు రూ.5000, నక్కల నవదీప్‌కు రూ.4000 నగదు, బాలికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గౌడు షణ్ముఖప్రియకు రూ.5000, గాలి నవ్యశ్రీకి రూ.4000, వాడరేవు తరణికుమారికు రూ.3000లకు అందజేశారు.

లమ్మత నారాయణమ్మ చిన్నయ్య స్మారక అవార్డు, ప్రశంసాపత్రాలు, గ్రూపు సబ్జెక్టులలో ఎక్కువ మార్కులు పొందిన పంగ మనోజకుమార్‌కు రూ.5000, బెండి కామేశ్వరరావుకు రూ.4000, కర్రి యోగానందనకు రూ.3000 నగదుతో పాటు కోత అబ్బాయి సావిత్రమ్మ స్మారక అవార్డు ప్రశంసాపత్రాలు అందజేశారు. రూ.40వేలు సంస్థ అధ్యక్షులు కోత చిన్నబాబు, కార్యదర్శి కోత మధుసూదనరావు, ధర్మారావు, వడ్డితాండ్ర, కోటపాడు, దండుగోపాలపురము సర్పంచులు మార్పు అశోక్, ఏ.తిరుపతిరావు, కోత ఇందిర, కోత సతీష్,అప్పలస్వామి, అప్పలరాజు, అందవరపు నాగేశ్వరరావు, వాడరేవు ప్రసాద్, పాఠశాల ప్రదానోపాధ్యాయులు పిట్ట గంగన్న చేతుల మీదుగా విద్యార్థులకు అంద చేసారు. ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శాం౦దాంబ, అన్నాజీరావు, జె.శ్రీనివాసరావు, మురళీధరరాజు, రాము, సూర్యప్రకాష్, ఉమ, శ్రీధర్, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## ఘనంగా నిర్వహించిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమావేశం


జలుమూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త:
మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో తల్లి దండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం ఘనంగా జరిగినది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఆత్మీయ సమావేశం విద్యార్థులలో, ఉపాధ్యాయులలో మార్పు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం. ఎంపీపీ వాన గోపి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభ్యున్నతి కోసం ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చల్లవానిపేటకు ఆ సర్పంచ్ పంచరెడ్డి రామచంద్రావు భోజనాల కోసం 5000 విరాళంగా ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అదేవిధంగా అదే పాఠశా లకు పాఠశాల అభివృద్ధి కొరకు కీర్తిశేషులు డి.విజయ గౌరీ జ్ఞాపకార్థం ఆయన కుమారులు భాను ప్రకాష్ మాస్టారు 5000 విరాళం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శనలను ఆకట్టుకున్నాయని ఎంఈఓ బమ్మిడి మాధవరావు పేర్కొన్నారు. పాఠశాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని వాటిని మనం సద్వినియోగం చేసుకోవాలని మరోసారి తెలిపారు. ఏ.యశోద, ఏపీ మోడల్ స్కూల్‌లో శివకుమార్, ఎంపీపీ ఎస్.పాగోడులో మామిడి అప్పన్న, పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్ సమావేశము ఘనంగా జరిగింది. ఎంఈఓ 2 ఎంవిఆర్ఎస్ ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అల్లాడ జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశంలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మంచి విద్యాబాధన అందిస్తుందని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రంగనాథ మాస్టారు పేర్కొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు 100రోజుల ప్రణాళిక విధానం

జలుమూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజులు ప్రణాళిక విధానంను జడ్పీహెచ్ఎస్ అచ్యుతాపురం విద్యార్థులను పరిశీలిస్తున్న మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఆర్.ఎస్. ప్రసాదరావు. ఈ ప్లాన్‌ను విద్యార్థులకు సక్రమంగా వినియోగించేటట్లు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

శ్రీకాకుళం వార్త


## హిందూ సంప్రదాయ పరిరక్షణ భాధ్యత మనందరిదీ..ఘనంగా హిందూ సమ్మేళనం


రణస్థలం, డిసెంబర్ 6 ప్రభాతవార్త
హిందూ సంప్రదాయాల పరిరక్షణ మనందరి బాధ్యత అని భవిష్యత్ తరాలకు ఈ సంప్రదాయాలు ఆచారాలను తెలియజేయాల్సిన ఆవశ్యకత కూడా మనందరిపై ఉందని దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ (ఆర్ఎస్ఎస్) భారత్ కుమార్, ఆనందాశ్రమం (గారపేట) శ్రీనివాసానంద సరస్వతి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పిలుపు నిచ్చారు. ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ ఎన్.తేజ ఆధ్వర్యంలో శనివారం స్కూల్ ఆవరణలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచ పరివర్తన అనే అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. కుటుంబంలో అందరూ కలిసి మెలిసి జీవించాలని సూచించారు. వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించాలని, ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని, పూర్తిగా స్వదేశీ వస్తువులను వినియోగించాలని, విదేశీ వస్తువుల బహిష్కరణ చేపట్టాలన్నారు. హిందువుల్లో కుల మతాల తారతమ్యం లేకుండా అందరూ కలిసి మెలిసి జీవించాలని, కుల మత బేధాలు పాటించకూడదని తెలిపారు. హిందూ సంప్రదాయలు, ఆచారాలు భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన ఆవశ్యకత మనందరిపై ఎంతైనా ఉందన్నారు. హిందూ సంప్రదాయాలు ఆచారాలు హిందువులు తప్పకుండా పాటించాలని నొక్కి వక్కాణించారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలో లక్ష ప్రాంతాల్లో హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, హిందువులను చైతన్య పరుస్తూ మేల్కొల్పడమే ఈ సమ్మేళన ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ప్రముఖ హిందూ బంధువులు పిషిణి జగన్నాథం నాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, డీజీఎం ఆనందరావు, రౌతు శ్రీనివాసరావు, జీరు గురునాయుడు, ఆకుల రవికుమార్, బాదా ఆనందరావు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్

ఇచ్ఛాపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త
మండలంలోని ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేసినట్లు ఎంపీడీఓ ప్రభాకరరావు చెప్పారు. బూర్జపాడు పంచాయతీ కార్యదర్శి సవర కృష్ణ, లొద్దపుట్టి పంచాయతీ కార్యదర్శి డి.గురుమూర్తిలను జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య సస్పెండ్ చేసినట్లు ఎంపీడీఓ చెప్పారు. గతంలో మండపల్లి పంచాయతీ కార్యదర్శులుగా పని చేసిన సమయంలో రికార్డుల తారుమారు, ఆర్థిక వ్యవహారాల్లో తేడాలు రావడంతో సస్పెండ్ చేసినట్లు చెప్పారు.

## రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం


ఇచ్ఛాపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:
రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండ శంకర్‌రెడ్డిని తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొండ శంకర్‌రెడ్డి, భారతి దంపతులను సన్మానించారు. పట్టణ అధ్యక్షులు పత్రి తవిటయ్య, కార్యదర్శి నందిగాం కోటి, కౌన్సిలర్ ఆశి లీలారాణి, సుభాష్ రౌళో, కాళ్ల జయదేవ్ యాదవ్, దక్కత విశ్వనాథరెడ్డి, తిప్పన భాస్కర్, బాసి పార్వతీశంరెడ్డి, లోపింటి తారకేష్, దుక్క రామారావు, గిలాయి కృష్ణ, కొర్రాయి ధర్మరాజు, దట్టి శ్రీను, బచ్చు దొరబాబు, శాశన శేఖర్, దద్ద గిరి, గేదెల శేఖర్, నారాయణ బెహరా, వెంకటరెడ్డి, ఎస్ఎన్.పండా, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నియంత్రణ సామాజిక బాధ్యత

ఇచ్ఛాపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

బాల్య వివాహాల నియంత్రణ సామాజిక బాధ్యతగా గుర్తించాలని మహిళా పోలీసు సూర్యకుమారి అన్నారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు)లో శనివారం 'ఈగల్ క్లబ్' ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. క్లబ్ సమన్వయకర్త నట్ట బాపూజీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ నవ్యశ్రీ మహంతి, మహిళా పోలీసు సుర్యకుమారి మాట్లాడుతూ ఇప్పటికే చాలా మందికి బాల్య వివాహాలపై అవగాహన లేకపోవడం దురదృష్టకరమన్నారు. బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో ఎజిఎంఓ ప్రియా సుధాకర్, ఎఎన్ఎం ఎస్.ధనలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పీఓ ఎస్ రజనీకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ


రణస్థలం, డిసెంబర్ 6 ప్రభాతవార్త
మండల కేంద్రం జే ఆర్ పురం, కోష్ట ఎరువుల షాపులను శనివారం టెక్కలి డివిజన్ సహాయ సంచాలకులు కె.జగన్మోహరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలు నిర్వహించిన షాపుల్లో ఎరువులు అమ్మకాలు, స్టాక్ వివరాల నమోదులో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. రబీ సీజన్ మొదలైనందున ఎరువులు డిమాండ్ ఎక్కువగా ఉందని రిజిస్టర్లు, ఈపాస్ మెషిన్‌లో స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని మండల వ్యవసాయాధికారి డి.విజయ్ భాస్కర్ షాప్ యజమానులకు ఆదేశించారు.

## మహనీయుడు అంబేద్కర్

పాతపట్నం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి దినోత్సవాన్ని శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ టి.హేమ సుందర్రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయులని, న్యాయ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన నవ సమాజ నిర్మాణానికి తన జీవితాన్నే అర్పించిన మహనీయుడని కొనియాడారు. సీనియర్ ఆధ్యాపకులు బి.రవికుమార్, కె.సుజాత, మంగపతి, ఎస్.కేశవరావు, విజయలక్ష్మి, కే.తిరుపతిరావు, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, ఎస్.కృష్ణారావు, ధర్మారావు, సుబ్రహ్మణ్యం, రాజకుమారి మరియు అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

## ట్రైన్ ఢీకొని వ్యక్తికి గాయాలు


పాతపట్నం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:
పాతపట్నంలోని కాకి తోట సమీపంలో శనివారం వేకువజామున ట్రైన్ ఢీకొన్న ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడు పాతపట్నంకి చెందిన బొమ్మాళి సోమేశ్వరరావుగా స్థానికులు గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కె ఆఫీస్ మరియు పైలట్ గోపాలకృష్ణలు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని వైద్యం కోసం స్థానిక సిహెచ్‌సికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్‌కి తరలించారు.

## అనారోగ్య బాధితులను పరామర్శించిన వైయస్సార్ సీపీ నాయకులు

సంతబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ ఎం.మరువాడ గ్రామానికి చెందిన చోడిపిల్లి యర్రమ్మ, నకిలి యర్రయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, సంతబొమ్మాళి మండలం మాజీ పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు (గోవింద్) సంతబొమ్మాళి మండలం ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు శనివారం ఆ గ్రామం వెళ్లి వారిని పరామర్శించారు. వారి యొక్క క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు ఎంపిటిసి సరాడ రాజారావు, టెక్కలి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు నక్కిట్ల నరేష్, మరువాడ పంచాయతీ వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్‌చార్జ్ గంట ఈశ్వరరావు, వైయస్సార్సీపి కార్యకర్తలు చొక్కరి కృష్ణారావు, మేరుగు పాపారావు, గంట కుమార్, కొవిరి వీరభక్తులు, దానేసు, విశ్వనాధం ఉన్నారు.

## బోరుభద్రలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు


సంతబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :
సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక దళిత సంఘం నాయకులు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో విగ్రహానికి శుద్ధిచేసి, పాలాభిషేకం చేశారు. స్థానిక ఎంపీటీసీ ప్రతినిధి, బీజేపీ నాయకులు చింతాడ చిన్నారావు, దళిత సంఘం నాయకులతో కలసి అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. లోదేపల్లి నాగరాజు, బుసకల సీతారాం, అంబేద్కర్ యూత్ నాయకులు చింతాడ రేవంత్, చింతాడ దామోదర్, చింతాడ శ్రీనివాస్, చింతాడ హరి, బుసకల సూర్యం, బుసకల శేఖర్, ఈశ్వరరావు ఆటో యూనియన్ నాయకులు బాబురావు, సురేష్, దళిత సంఘం నాయకులు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.